సంచలన వార్తా పత్రిక

లీడర్

SANCHALANA VAARTHA PATRIKA LEADER

గురువారం • 8 ఫిబ్రవరి 2018 । సంపుటి : 20 సంచిక : 192 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00

Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

Read / Share / Follow

www.leaderepaper.com

www.facebook.com/leaderramanamurthy/

బంద్‌కు పిలుపు




విభజన చట్టంలో చేర్చిన హామీలను నెరవేర్చాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 8వ తేదీన జరిగే రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ప్రదర్శన చేస్తున్న కార్మిక సంఘాల నేతలు. - న్యూస్ లీడర్, విశాఖపట్నం

అడ్డగోలు నిర్మాణాలు

అధికారులకు బెదిరింపులు





నగరంలో యథేచ్ఛగా ఆక్రమణలు

యజమానులకు అండగా అధికార పార్టీ నాయకులు

కార్యకర్తల నుంచి సైతం సిబ్బందికి ఫోన్లు

మామూళ్లకు కక్కుర్తిపడి సహకరిస్తున్న కొందరు ఉద్యోగులు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్:

టౌన్‌ప్లానింగ్ గదిలో ఫోను మోగింది...ఫోన్ లిఫ్ట్ చేసిన వ్యక్తి మొదటి మాటలోనే సార్..సార్..సార్.. అంటూ వణుకు...అవతలి వ్యక్తి " ఏమయ్యా ఫలనా అధికారి ఆఫీసులో ఉన్నాడా ...ఏం వేషాలేస్తున్నాడా...ఇందాక మా వాడు కడుతున్న బిల్డింగ్ దగ్గరకెళ్లి రూల్స్ అదీ ఇదీ అన్నాడట ! హా ..ఏంటి సంగతి ఉంటాడా ఇక్కడ బదిలీ అయిపోతాడా తేల్చుకోమను...ఇంకోసారి అలా వెళ్తే ఊరుకోను...ఆ మాటలకు సమాధానం ఇవ్వలేని స్థితిలో ఇవతలి వ్యక్తి మళ్లీ సార్...సార్..సార్ అనడం తప్ప. టౌన్‌ప్లానింగ్ విభాగంలో ఈ ఫోన్లు సర్వసాధారణం. అయితే ఆ ఫోన్ చేసేది ఎమ్మెల్యే ,ఎంపీ కానవసరం లేదు. వార్డు స్థాయి అధికార పార్టీ నాయకుడు కూడా కావచ్చు. అంత దారుణంగా ఉంది నగరంలో టౌన్ ప్లానింగ్ దుస్థితి. నిరంతరం అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో అక్రమకట్టడాల సంఖ్య కూడా తదనుగుణంగానే పెరిగిపోతోంది. అధికారులు అమ్ముడుపోతే కొనడం,

మిగతా 2లో ▶

పవన్ పర్యటనను అడ్డుకుంటాం

బీసీలకు వ్యతిరేకం కాదు

- గిరిజనలకు అన్యాయం జరిగితే సహించం
- 11న గిరిజన రాష్ట్ర ఐక్యవేదిక సమావేశం
- 15న పవన్ దిష్టిబొమ్మలు దగ్ధం
- 21న మన్యం బంద్, ఛలో శ్రీకాకుళం సమావేశం



డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: మత్స్యకారులను రెచ్చగొట్టె విధంగా మాట్లాడిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు ఈ నెల 10వ తేదీలోపు వెనక్కి తీసుకోకపోతే శ్రీకాకుళం పర్యటనను అడ్డుకుంటామని గిరిజన ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు వివేక్ నాయక్ హెచ్చరించారు. ఎంవీపీకాలనీలో గల గరిజన భవన్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన

మిగతా 7లో ▶

లాస్ట్ బెంచ్‌లో విద్యాశాఖ

మంత్రులకు ర్యాంకింగ్‌లో చిట్టచివరన గంటా పేరు

బాధ్యతలను గాలికొదిలేసి టూర్లు, షికార్లకే ప్రాధాన్యం

ప్రజలంటే లెక్కలేనితనం

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం



విద్యాశాఖను లాస్ట్‌బెంచ్‌లో కూర్చోబెట్టే విషయంలో మంత్రి గంటా శ్రీనివాసరావు ఎల్లప్పుడూ ముందంజలో ఉంటారు. ఎమ్మెల్యేలకు ర్యాంకింగ్ ఇచ్చినా, మంత్రులకు ర్యాంకింగ్ ఇచ్చినా, ఆఖరకు జన్మభూమి నిర్వహణకు ర్యాంకింగ్ ఇచ్చినా ఎవరు లాస్ట్ అని అడిగే సరికి టక్కున చెయ్యెత్తే మంత్రి గంటా ఒక్కడే. ఆయనకు ప్రజలు, వాళ్ల సమస్యలు, సంక్షేమం ఇవేవీ ఓ పట్టాన పట్టవు. ఎంత సేపు మెహర్బానీ కబుర్లు, పొగడ్తలు ఉండే సభలకే ప్రాధాన్యం. ప్రైవేట్ కార్యక్రమాలుకి కొద్దిగా ముందే అక్కడ వాలిపోయే గంటా ప్రభుత్వ కార్యక్రమానికి మాత్రం రెండు గంటల ఆలస్యంగా హాజరవుతుంటారు. ఆయన చిత్తశుద్ధి అలాంటిది మరి. రాష్ట్రంలో విద్యను పరుగులు తీయిస్తానని చంద్రబాబు చెబుతుంటే గంటా తన వైఖరితో ఆ పరుగులకు కళ్లెం వేస్తున్నారు. ఒక

మిగతా 2లో ▶

తైవాన్‌లో భారీ భూకంపం

నలుగురు మృతి.. 145 మంది గల్లంతు



హువాలిన్: తైవాన్‌లో ప్రముఖ పర్యాటక నగరం హువాలిన్‌ను మంగళవారం అర్ధరాత్రి భారీ భూకంపం కుదిపేసింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 6.4గా నమోదైంది. దీని ధాటికి నగరంలోని పలు భవనాలు నేలమట్టమయ్యాయి. రోడ్లు బీటలు వారాయి. ఎత్తైన భవనాలు ఒక్కసారిగా పక్కకు వంగిపోవడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు

మిగతా 2లో ▶

ముద్దుకృష్ణమకు ప్రముఖుల నివాళులు

న్యూస్‌లీడర్ @ హైదరాబాద్

అనారోగ్యంతో బుధవారం అర్ధరాత్రి కన్నుమూసిన మాజీ మంత్రి తెదేపా ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుకి తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ నేతలు నివాళులర్పించారు. ముద్దు కృష్ణమ మృతి సమాచారం తెలుసుకున్న నేతలు బంజారాహిల్స్ లోని కేర్ ఆస్ప త్రికి చేరుకుని కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు, మాజీ ముఖ్యమంత్రి

మిగతా 2లో ▶



నివాళులర్పిస్తున్న స్పీకర్ కోడెల శివప్రసాదరావు తదితరులు

కాంగ్రెస్ వల్లే విభజన సమస్యలు

పార్లమెంటు తలుపులు మూసి రాష్ట్రాన్ని విభజించారు

తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసమే ఎన్టీఆర్ పార్టీ స్థాపించారు

లోక్‌సభలో ప్రధాని ప్రసంగం



ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ వైఖరి వల్లే విభజన సమ స్యలు ఇంకా వెంటాడు తున్నాయని ప్రధాని మోదీ ఆరోపించారు. ఎన్నికల కోసం తొందరపడి తెలం గాణ రాష్ట్రాన్ని ఇచ్చారని ప్రధాని మోదీ అన్నారు. వాజ్‌పేయి హయాంలో మూడు రాష్ట్రాలు విభజిస్తే ఎలాంటి వివాదాలు రాలేదని.. కాంగ్రెస్ పార్టీ ఒక్క రాష్ట్రాన్ని విభజిస్తే నాలుగేళ్ళుగా విభజన సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌ను కాంగ్రెస్ విభజించిన తీరు వల్లే ఇన్నేళ్లయినా సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు మేం మద్దతు పలికాం. వాజ్‌పేయి ప్రభుత్వం దీర్ఘదృష్టి కారణంగా మూడు రాష్ట్రాలు విభజించినా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాలేదు. ఎవరి వాటాలు ఆయా రాష్ట్రాలకు ఇచ్చారు. కానీ ఆంధ్రప్రదేశ్ విషయంలో అలా జరగలేదు. రాజకీయ లబ్ధి కోసం పార్లమెంటు తలుపులు మూసివేసి

మిగతా 2లో ▶

ప్రధాని భార్యకు గాయాలు 7లో

జగమే మాయ!



నేనూ మొన్నటి వరకు మదుపరినేనండీ.. ఇప్పుడు టీ, సమోసా అమ్ముకుంటున్నాను..!

పింఛన్... టెన్షన్

లైఫ్ సర్టిఫికెట్ అందజేతలో కొత్త విధానం

సాంకేతిక లోపాలతో పెన్షనర్లకు ఇక్కట్లు

విజయనగరం, న్యూస్‌లీడర్:

ఏ విషయంలో అయినా సరే...ఎవరైనా నిర్ణయం తీసుకోవడంతో సరిపోదు.. దాన్ని అమలు చేయాలి.. అప్పుడే ఎంతటి గొప్ప నిర్ణయానికైనా సార్థకత.పభుత్వం తీసుకునే నిర్ణయాలు క్షేత్రస్థాయిలో అమలు కాకపోతే ఫలితం ఎలా ఉంటుంది అన్నదానికి ఉద్యోగ విరమణ చేసి ప్రస్తుతం జీవిత చరమాంకంలో ఉన్న పింఛనుదారుల బాధలే నిదర్శనం.ప్రతీయేటా పింఛనుదారులు తాము జీవించే

మిగతా 2లో ▶



రోజా ఇచ్చి..

రోడ్డు భద్రత వివరించి..



విశాఖక్రైం, న్యూస్‌లీడర్: రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా నగర ట్రాఫిక్ పోలీసులు బుధవారం వినూత్న రీతిలో రహదారి భద్రతపై ప్రచారం నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులతో కలిసి జాతీయ రహదారి గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,

మిగతా 7లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | గురువారం 8-2-2018 | Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | 5% GST EXTRA

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Alamirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKM's TRANSMIT SERVICES
Ph: 0891-2755866, 2701716 (BY AN EDUCATED SELF EMPLOYED)

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300

GENERAL

కావలెను
I.T.I చదివిన ఎలక్ట్రీషియన్స్ కావలెను సిటీ లిమిట్స్ వారు మాత్రమే సంప్రదించగలరు
0891 2711900
94947 81212

కావలెను
ఇంటర్ నెట్ / జిరాక్స్ షాపులో పనిచేయుటకు స్టాఫ్(పార్ట్ టైం)కావలెను టైమింగ్స్ 6pm to10pm
SAI SREE INTERNET
Maddilapalem, Visakhapatnam
7036022778, 9247180040

WANTED

కావలెను
INSTANT SAMBAR POWDER డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. వయస్సు : 18 సం॥ - 40సం॥ జీతం : 7000/- to 10,000/-
70361 92719

EDUCATION

WET CLOTHES HANGER
Ph:9849400823

PLOT FOR SALE
షీలానగర్ దగ్గర హైవే ఫేసింగ్ అప్రూవ్ లేఅవుట్ 25 ఎకరాల వెంచర్‌లో గేటెడ్ కమ్యూనిటీ గజం రూ.3900/- డైరెక్ట్ రిజిస్ట్రేషన్‌తో అమ్మబడును.
83328 23999

HOME LOANS
ఆదాయంతో సంబంధం లేకుండా Home/Mortgage/ Business/ Loans
SVL HOME LOANS
8886155155

కావలెను
మెడికల్ షాపులో పనిచేయుటకు సేల్స్ బోయ్స్, సేల్స్ గర్ల్స్ కావలెను. అక్కయ్యపాలెం పరిసర ప్రాంతాలవారికి ప్రాధాన్యత.
94419 92345

కావలెను
ఎమ్.వి.పి కోలనీ లో గల ప్రముఖ లేడీస్ హాస్టల్ లో ఉండి పనిచేయుటకు
లేడీ వంట మాస్టర్ కావలెను.
ఉచిత వసతి+భోజనం +జీతం
96526 28160
95731 00288

కావలెను
ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు లేడీ ఏజెంట్స్, డోర్ టు డోర్ చేయు స్త్రీలు, గృహిణులు, డ్వాక్రా మహిళలు, బ్యూటీషియన్స్ కావలెను. జీతం + అలవెన్స్
91773 88289

WANTED
CAR DRIVER above 35 years, COLECTION ASST
Office Asst with basic Computer Knowledge
Mr.V.N.MURTHY
43-16-12, Uma Nilayam, TSN Colony, VSP
9246621652/42

10th/INTER/DEGREE ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS 9885847768 8121527999

ఫ్లాష్..ఫ్లాష్..ఫ్లాష్..
మధురవాడ, పరదేశీపాలెంలో వుడా అప్రూవ్డ్ PLOTS & FLATS గ్రేటర్ కమ్యూనిటీ 2&3 BHK లగ్జరీ అపార్ట్‌మెంట్స్ కలవు. 80% లోన్ సౌకర్యం కలదు.
కార్తికేయ దత్త శర్మ
75699 99446
85220 60006

బిజినెస్ ఆఫర్
మేము ముద్రించు సొప్పులకు, పెర్ఫ్యూమ్ కంపెనీ సొప్పులకు POWER STRONG OIL & JEL తయారు చేసిన, వాటికి కంపెనీ ప్యాకింగ్ గాను/ మార్కెటింగ్ గాను/ RMP డాక్టర్స్ గాను/ డిస్ట్రిబ్యూటర్స్ గాను సంప్రదించండి.
70954 26820

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
(T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.)
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759

FOR SALE
మారుతి ఆల్టో 2007 మోడల్ 70,000 కి.మీ సింగిల్ హ్యాండ్ పై నడిచిన బ్లాక్ కలర్ కారు, మంచి రన్నింగ్ కండిషన్‌లో అమ్మకమునకు కలదు.
బ్రాండెడ్ సోఫాసెట్ (3 పీసెస్) అమ్మకమునకు కలదు.
98484 56997

బిజినెస్ ఆఫర్
నిత్యజీవితంలో మనం వాడే నిత్యావసర వస్తువులు బ్రాండెడ్ ఉదా. టూత్‌పేస్ట్, కోల్గేట్ పేస్ట్, సంతూర్, రిన్‌సోప్స్ 5 to 30% డిస్కౌంట్ పొందుటకు ప్రతినెలా అధిక ఆదాయాన్ని సంపాదించే అద్భుత బిజినెస్ ప్లాన్. ఆసక్తి గల మిత్రులకు, మహిళలకు మా ఆహ్వానం. వివరాలకు సంప్రదించండి
95819 87456

వెంటనే కావలెను
ప్రముఖ బ్యాంక్ సెక్టార్‌లో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేయుటకు ఆధార్ కిట్ మరియు ఆధార్ సూపర్‌వైజర్ సర్టిఫికేట్ కలిగిన ఆపరేటర్స్ జిల్లాలవారిగా విజయనగరం, శ్రీకాకుళం, వైజాగ్ (విశాఖపట్నం) వారు వెంటనే సంప్రదించగలరు.
Contact No:
93988 40690
08654226690
89193 67021

కావలెను
విక్రాంత్ సెక్యూరిటీ అచ్యుతాపురం బ్రాండిక్స్ సందు సెక్యూరిటీ గార్డుగా పనిచేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. అనుభవం మరియు ఇంగ్లీషులో మాట్లాడగలిగిన సూపర్ వైజర్ కావలెను. 8గం॥ డ్యూటీ, యలమంచిలి, పరవాడ, అనకాపల్లి వారికి ప్రాధాన్యత.
91001 03012
86391 77096

కావలెను
పరవాడలో ప్రముఖ ఫార్మా కంపెనీ సందు పనిచేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డ్స్ (M) వయస్సు : 35 సం॥లోపు వారు కావలెను.
జీతం : 9000/-
PF+ESI+WEEKLY OFF
80966 50333
94941 35502

లెక్చరర్ల - శిక్షణ సంస్థ
డిగ్రీ/ఇంటర్ క్లాసులకు లెక్చరర్లకు శిక్షణ... 75 రోజులు... 700 రూపాయల ఫీజు
94402 79283
98855 26890

K. MANI KIRAN
MS-OFFICE+DTP RS.1500/-
MS-OFFICE RS. 750/-
C LANGUAGE RS.1250/-
CORE JAVA RS. 999/-
J2EE+CORE RS. 2500/-
WEB DESIGNING RS. 1200/-
WEB DEV+ DESIGN RS. 2000/-
HARDWARE RS. 999/-
IEEE PROJECTS STARTS FROM RS. 1500/-
90000 66689
94919 83555

Harika కారం పొడులు
కరివేపాకు కారం, ఇడ్లీ కారం, కాకరకాయ కారం అవిశల కారం నల్లకారం, కూరకారం, వెల్లుల్లి కారం, మునగాకు కారం etc
Kasyap, Vijetha Super Markets లో లభించును.
INTERESTED BUSINESS PEOPLE PLEASE CONTACT
92465 35111

ఎన్నాళ్లీ సమస్యలు
ఎన్నాళ్లీ సమస్యలు డబ్బు, మనశ్శాంతి, సౌఖ్యం, ఆరోగ్యం అన్నీ చిక్కులే.. అని విసుగుపోయారా! సత్వర పరిష్కారం కోసం సంప్రదించండి..
శ్రీ రుద్రా జ్యోతిష్యాలయం అక్కయ్యపాలెం, విశాఖ-16
98481 84660

BUILDING FOR SALE
250 Sq.Yds. 4 Portions
BUILDING FOR SALE at D.No. 57-7-16/2 Gokul Nagar, Opp. Parameswari Theatre, Kancharapalem, Visakhapatnam-08.
Cont : G. Srinivasarao House Owner
98482 12904

PLOTS FOR SALE
4999/- లకే వుడా అప్రూవ్డ్ ప్లాట్స్ రామనారాయణం అనుకొని కొత్తగా నిర్మించిన రింగ్ రోడ్డు దగ్గరలో,విజయనగరం.
93131 88888
92666 88888

శివరాత్రి యాత్రలు
10-2-18 : 15రోజులు 9 జ్యోతిర్లింగాలు టిక్కెట్టు : రూ.18,500
10-2-18 : 9రోజులు 9 రోజుల కాశీ గయ టిక్కెట్టు : రూ.12,500
10-2-18 : 9రోజులు కాశీ, గయ, ప్రయాగ టిక్కెట్టు : రూ.9,500
28-3-18 : 10రోజులు నేపాల్, ముక్తినాథ్, టిక్కెట్టు : రూ.23,500
5-5-18 : 18రోజులు టిక్కెట్టు : రూ.22,500 బదరీ, కేదార్, గంగోత్రి, యమునోత్రి.
11-5-18 : 12రోజులు బదరీ, కేదార్, నైనితాల్
త్వరలో అమర్‌నాథ్, సింగపూర్, మలేషియా యాత్ర
ఏ యాత్రకైనా మమ్ములను సంప్రదించండి
కొణతాల నూకేశ్వరరావు
అయ్యప్ప టూర్స్ & ట్రావెల్స్
93931 29281
98480 11028

మద్యపానం మానేయడం ఎలా?
బరువు పెరగడానికి / తగ్గడానికి
షుగర్, ఆస్తమా, గ్యాస్, జాయింట్ పెయిన్స్‌కు మందులు
ప్రతినెల 5,19 తేదీల్లో
బస్టాండ్ ఎదురుగా ప్రతినెల 3,17 తేదీల్లో
• కాకినాడ : శ్రీ రామప్ప లాడ్జి, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రతినెల 4,18 తేదీల్లో
ఆదివారం / పండగ సెలవుల్లో కూడా మందులు అమ్మబడును

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ హోమియో చికిత్స కొరకై సంప్రదించండి.
హోమియో క్లినిక్
డా॥ మోటూరి శ్రీరామకృష్ణ MD
వారణాసి మెజిస్టిక్, 2వ లైను, ద్వారకానగర్, పిజ్జాహాట్ ఎదురుగా, విశాఖపట్నం - 16
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్షణమే సంప్రదించండి

అడ్డగోలు నిర్మాణాలు

(మొదటి పేజీ తరువాయి)

లేకుంటే అధికారిక ఒత్తిళ్లతో బెదిరించడం, మొత్తానికి ఏదో ఒకటి చేసి అక్రమంగా నిర్మాణం చేపట్టడం మామూలు విషయంగా మారిపోయింది. దానిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చేతులు కట్టుకుని నిలబడి పోవడంతో అక్రమ కట్టడాలకు ఎవరూ అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. 'ఉదాహరణకు అధర్వనగర్ దరి ఇందిరానగర్ రామాలయం ఎదురుగా చిన్న సందులో రెండు పెద్దపెద్ద అపార్టుమెంటుల నిర్మాణాలు చకచకా జరిగిపోతున్నాయి. ఇంత పెద్ద అపార్టుమెంట్‌లు నిర్మించాలంటే టౌన్‌ప్లానింగ్ నిబంధనల ప్రకారం పార్కింగ్ కు స్థలం కేటాయించాలి. స్థలం కేటాయించినా సరే అక్కడికి కార్లు వంటి వాహనాలు పోవాలంటే మార్గం లేదు. అధికారుల అవినీతికి ఈ కట్టడం పరాకాష్ట. అలాగే హైవే నుంచి కైలాసగిరి వెళుతున్నప్పుడు కొంతదూరం వెళ్ళాక కుడిప్రక్క పోలీస్ రిజర్వుకు చెందిన మైదానానికి ఎదురుగా వున్న సందులో కొండవాలు ప్రాంతంలో అపార్టుమెంటు నిర్మాణం జరుగుతున్నా కనీసం అటు వైపు అధికారులు కన్నెత్తి చూడటం లేదు.

కేవలం అరుసెంట్ల భూమికి మాత్రమే పట్టాలు ఉన్నప్పటికీ సుమారు 1200 గజాలు ప్రభుత్వస్థలం ఆక్రమించి నిర్మాణం చేస్తుంటే రెవెన్యూ,జీవిఎంసీ, టౌన్‌ప్లానింగ్ తదితర శాఖల్లో లక్షల్లో జీతాలు తీసుకుంటూ ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిందిపోయి ఆక్రమణదారులకు, భూ కబ్జాదారులకు కొమ్ము కాస్తుండటంతో ప్రజల్లో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నిర్మాణం చేపడుతున్న బిల్డర్‌కు స్థానిక టీడీపీ నాయకుడి అండదండలున్నాయని, అందుకే అధికారులు ఏం చేయలేకపోతున్నారని తెలుస్తోంది. మార్కెట్ విలువ ప్రకారం లక్షలు ఖరీదుచేసే స్థలాన్ని అధికారులు ఇలా పట్టించుకోకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. వీటిపై పత్రికల్లో కవర్‌పేజీ కథనాలు ప్రచురిస్తున్నా, స్థానికులు గగ్గోలు పెడుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. ఒక బిల్డర్ ప్లాన్‌ప్రకారం కాకుండా అధికారుల్ని మేనేజ్ చేసి మరోరెండు ఫ్లాట్లు అధనంగా నిర్మించుకోగలిగితే నగరంలో అయితే కోటిరూపాయిలు, శివారు ప్రాంతాలైతే సుమారు రూ.70లక్షలు వరకూ అక్రమార్జనచేసే అవకాశముంటుంది. పోనీ నిజంగానే అధికారుల కంటపడకుండా నిర్మాణం జరిగిపోతే ముందు 452 నోటీసు ఇచ్చి సమాధానం ఇవ్వమని కొంతసమయం ఇస్తారు. అనిర్ధిత సమయం తర్వాత 636 నోటీసు ఇచ్చి ఒక్కరోజు గడువులోనే అక్రమనిర్మాణాన్ని కూల్చివేసే అధికారం అధికారులకు వుంది. కాని ఇలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ కట్టడాలపై అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

ఇవీ అక్రమ నిర్మాణాలే...

పిఎంపాలెం లాస్టుబస్‌స్టాప్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ గా అపార్టుమెంటు నిర్మాణం జరుగుతోంది. ఈఫ్లాట్లు అమ్ముకుని బిల్డర్ బాగానే సొమ్ముచేసుకుంటాడు. ఆ తరువాత లోన్లు పెట్టి, అప్పులు చేసి, నానాబాధలు పడి ఫ్లాటు కొనుక్కున్న మధ్యతరగతివాడి బాధలు వర్ణనాతీతం. ఈప్రాంతంలో టౌన్‌ప్లానింగ్ నియమాలకు విరుద్ధంగా అనేక నిర్మాణాలు జరుగుతున్నాయి.

ఇందిరానగర్ ప్రధాన ద్వారం వద్ద 10 అడుగుల జీవీఎంసీ కాలువను కట్టేసి నిర్మాణం చేసేశారు. పత్రికల్లో వార్తలు వచ్చినా, అధికారులు మొదట్లో వ్యతిరేకత వ్యక్తంచేసినా తరువాత కాలంలో చూసిచూడనట్లు వదిలేశారు. భారీగా ముడుపులు ముట్టాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొమ్మాది జంక్షన్ వద్ద శివశక్తినగర్ కువెళ్ళే మార్గంలో అయ్యప్పనగర్ వద్ద రోడ్డుకు కుడిప్రక్కన దర్జాగా అక్రమనిర్మాణం చేస్తున్నట్లు పత్రికల్లో కవర్ పేజీలో వార్తలు వచ్చినప్పటికీ నిర్మాణం ఆగడంలేదు. అధికారుల నిర్లక్ష్యం, మామూళ్ళ వసూళ్ళు ఈ విషయంలో ఖచ్చితంగా కనబడుతోంది.

లాస్ట్‌బెంచ్‌లో విద్యాశాఖ

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా ప్రతినిధిగా ఆయన రాజకీయ జీవితం ఆరంభించిన నాటి నుంచి నేటి వరకు ఏ ఒక్క రోజు ఆయన ప్రజల కోసం పరితపించిన దాఖలాలు లేవు. ఎప్పుడు చూసినా ఫారిన్ ట్రిప్‌లు, సినిమాల ఆడియో ఫంక్షన్లకు తిరుగుతుంటారంతే. ఇటీవల దస్త్రాల పరిష్కారానికి సంబంధించి మంత్రులకు చంద్రబాబు ప్రభుత్వం ర్యాంకింగ్ ఇచ్చింది. దానిలో మంత్రులు నారా లోకేశ్ మొదటి స్థానంలోను, పి.నారాయణ రెండో స్థానంలోను, సుజయకృష్ణ రంగారావు మూడో స్థానంలోను నిలిచారు. ఫైలుపై సంతకం పెట్టడానికి కూడా తీరిక లేనన్ని ప్రైవేట్ కార్యక్రమాల్లో తనమునకలై ఉన్న గంటాకు చివరి స్థానం దక్కింది. నిజంగా చెప్పుకుంటే గంటా విద్యాశాఖను అంత వెనక్కి నెట్టేశారు. ఈయన తీరు ఎలా ఉంటుందంటే 2016-17సంవత్సరానికి సంబంధించి డీఈడీ తొలి ఏడాది పరీక్షను ఇంత వరకు నిర్వహించలేదు. ఇక టెట్ విషయానికొస్తే ఎప్పటికప్పుడే వాయిదా. 2014-15సంవత్సరం డీఎస్సీ నిర్వహణ ఎన్ని వివాదాలకు కేంద్ర బిందువుగా మారిందో అందరికీ తెలిసిందే. ఇలా తాను నిర్వహిస్తున్న మంత్రి పదవికి కనీస న్యాయం చేయలేని గంటా తన ర్యాంకింగ్ పట్ల ఎంత మాత్రం సిగ్గుపడరు. ఆయనకు సిగ్గు రావాలని ముఖ్యమంత్రి ఎన్నో పర్యాయాలు ముఖం మీదే చీవాట్లు పెట్టినా ఇతగాడు మారడు. అంతెందుకు మంత్రి వర్గ సమావేశాలకే ఆయన హాజరు కాదు. గత కొద్ది కాలం క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి వర్గ సమావేశంలో గంటా గురించి మాట్లాడుతూ "ఆయనేంటో ఎవరికీ తెలీదు...మంత్రి వర్గ సమావేశాలకు రారు...వీడియో కాన్ఫరెన్స్‌లోను కనిపించరు...నా కన్నా బిజీగా ఏం చేస్తున్నారో తెలియడం లేదు...అసలు ఫైల్స్ చూసేందుకే తీరిక ఉండనంత బిజీ ఆయన" అంటూ గంటాను ఉద్దేశించి వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అయినా ఇతని తీరులో పీసమెత్తు మార్పు లేదు. ఆయన విద్యాశాఖ మంత్రిగా ఎందుకు ఉన్నారో, ఆ పదవికి న్యాయంచేసేలా ఏం చేస్తున్నారో కనీసం ఆయనకు కూడా తెలియని పరిస్థితి. ఆ శాఖ మంత్రిగా విద్యార్థుల ఉన్నతి కోసం, వ్యవస్థలో మార్పు కోసం ఆయన తనకు తానుగా ఆలోచించి ఒక కొత్త పథకం కూడా అమలులోనికి తీసుకురాలేదు. ఏదో విద్యాశాఖ ఉన్నతాధికారులు కాస్త బాధ్యతగా వ్యవహరిస్తున్నారు గనుక ఈయన చక్కగా ఏసీ కార్లో తిరుగుతూ, పిచ్చాపాటీ కోసం విదేశాలకు వెళ్లొస్తూ కాలం గడిపేస్తున్నారు. ఆయనకు అవసరం అయినప్పుడు మంత్రి హోదాను వినియోగించుకుంటున్నారు. ఏదేమైనప్పటికీ బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తూ విద్యాశాఖను పూర్తిగా వెనక్కి నెట్టేస్తున్న గంటా శ్రీనివాసరావుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పింఛన్... టెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నామని ధ్రువీకరించే లైఫ్ సర్టిఫికేట్‌ను ఖజానా శాఖకు అందజేయాలి. అయితే ఈ విషయంలో ప్రభుత్వ కొత్త విధానం వారికి ఇబ్బందులుతెచ్చిపెట్టింది. ప్రభుత్వ నిర్ణయం అమలుకు శ్రమించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా కారణంగా ఆ పండుటాకులు పడుతున్న బాధలు ఇన్నీఅన్నీ కావు. కొత్తపద్ధతి ప్రకారం పింఛనుదారులు తమ వేలిముద్రలతో లైఫ్ సర్టిఫికేట్‌ను సమర్పించాలి. పింఛనుదారులు వేలిముద్రతో ఆ వ్యక్తి ఆధార్‌కార్డు అనుసంధానమవుతుంది. తద్వారా ధ్రువీకరణ జరుగుతుంది. ఇందుకోసం ప్రభుత్వం ఖజానా శాఖకు ఆదేశాలు జారీ చేసింది. అప్పటికప్పుడు యంత్రాలను ఏర్పాటుచేశారు. ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి గడువును కూడా ప్రభుత్వం పెంచింది. ఈ ఏడాది ఏప్రిల్ 15వ తేదీలోగా ఈ పద్ధతిలో లైవ్ సర్టిఫికేట్‌ను పింఛనుదారులు సమర్పించవచ్చు. అసలు సమస్యంతా ఇక్కడే ప్రారంభమైంది.

ఎదురవుతున్న సమస్యల ఇవీ..

పింఛనుదారులు రెండు రకాలుగా ఉంటారు. సాధారణంగా ఉద్యోగవిరమణ పొందిన వ్యక్తి పింఛనుదారుడైతే, ఆ వ్యక్తి మృతిచెందిన సందర్భంలో అతని భార్యకు కుటుంబ పింఛను అందజేస్తారు. వీరందరూ కూడా ప్రస్తుతం ప్రభుత్వం సూచించిన విధంగా వేలిముద్రలతో లైవ్‌సర్టిఫికేట్‌ను అందజేయాలి. ఇందుకోసం ఉపఖజానా కార్యాలయాల్లో యంత్రాలను అమర్చినప్పటికీ అవి సక్రమంగా పనిచేయడం లేదు. అవి పనిచేస్తే ఆధార్ వివరాలు అందుబాటులో ఉండటం లేదు. అన్ని అందుబాటులో ఉన్నా, సిబ్బందికి సమయం ఉండటం లేదు. ఎందుకంటే చాలా మంది సిబ్బంది పనిచేసే చోట ఉండటం లేదు. వేరే ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో సాయంత్రం 4 నుంచే ఒకొక్కరూ జారుకుంటున్నారు. ఉదయం వారంతా కార్యాలయానికి చేరుకునే సరికి పుణ్యకాలం గడిచిపోతోంది. ఈ నేపథ్యంలో పింఛనుదారుల పరిస్థితి అయోమయంగా, గందరగోళంగా తయారైంది. ఉన్న పింఛనుదారుల్లో ఎక్కువ మంది 70 సంవత్సరాలు పైబడినవారే. ఇంకా 80 సంవత్సరాలు నిండిన వారు కూడా ఉన్నారు. వీరు తమకు తాముగా కార్యాలయానికి రాలేరు. వారివెంట తోడు ఎవరో ఒకరు ఉండాలి. ఎక్కడో దూరం నుంచి ఎవరినో ఒకరిని బతిమాలుకొని, ఛార్జీలు పెట్టుకుని వారు వస్తూంటారు. తీరా, వచ్చిన తరువాత ఇక్కడ పని అవ్వదు. సిబ్బంది చావు కబురు చల్లగా చెబుతారు. సర్వర్లు పనిచేయడం లేదనో, వేలిముద్రలు పడటం లేదనో ఏదోఒకటి చెప్పుకొస్తారు. నిజమో, కాదో తెలియదు. ఆ పండుటాకులు ప్రశ్నించలేరు. గాజు కళ్లల్లో పోయే ప్రాణాన్ని పట్టివుంచుకొని దీనంగా నిలబడివున్న ఆ వయోవృద్ధులను చూసి సిబ్బంది కనీసం కనికరించరు. లేదు వెళ్లిపొమ్మని నిర్దాక్షిణ్యంగా చెప్పేస్తారు. కనీసం మళ్ళీ ఎప్పుడు రావాలో కూడా చెప్పరు. మళ్ళీ అడిగితే ఓ నాలుగు రోజులు ఆగి రండని చెప్పి వదిలించుకుంటారు. విశేషమేమిటంటే 80సంవత్సరాలు దాటిన పింఛనుదారులకు ఎప్పటి మాదిరిగానే సాధారణ సర్టిఫికేట్ తీసుకోవాలని, వారిని ఇబ్బంది పెట్టొద్దని ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. కానీ, ఈ విషయాన్ని సిబ్బంది బయట పెట్టరు. ఒకవేళ ఎవరైనా ప్రశ్నిస్తే సర్టిఫికేట్ ఇచ్చి వెళ్లండి.. కానీ, తరువాత వేలిముద్రలు వేయాల్సిందే అంటూ భయపెట్టడం సర్వసాధారణమైంది. 80 సంవత్సరాలు దాటిన వ్యక్తి వేలిముద్రలు సరిగ్గా పడవు. ఈ కారణంగానే ప్రభుత్వం ఈ వెసులుబాటు ఇచ్చింది. కానీ, క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులు, సిబ్బందికి ఇవేమీ పట్టవు. వచ్చీరాగానే ఎప్పుడు వెళ్లిపోదామా అంటూ గడియారం వైపు చూడటమే వారి పని. పాపం... ఇవేమీ తెలియని ఆ పండుటాకులు ప్రభుత్వం ఇచ్చే ఆ డబ్బుతోనే రోజు గడపాలన్న ఒకేఒక్క కారణంతో ఖజానా కార్యాలయాలు చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. అయినప్పటికీ కనికరం కలగడం లేదు. అప్పుడే ఫిబ్రవరి నెలవచ్చింది. చివరిదశలో ఒత్తిడి తెస్తే అది తట్టుకునే శక్తి ఆ వృద్ధులకు సహజంగానే ఉండదు. ఇంతచేసిన ప్రభుత్వం ఈ విషయంలో అధికారులను, సిబ్బందిని ఎందుకు అప్రమత్తం చేయడం లేదన్నది అర్థంకాని ప్రశ్న. అవసరమైతే రెండు, మూడు కౌంటర్లను పెట్టి సర్వర్లు మొరాయించకుండా జాగ్రత్తలు తీసుకొని, రాత్రి ఆలస్యమైనా సిబ్బంది ఉండాలని ప్రత్యేక ఆదేశాలు జారీ చేసి, యుద్ధప్రాతిపదికన ఈ తంతు పూర్తిచేస్తేనే ఫలితం ఉంటుంది. జీవితంలో ఎన్నో కష్టాలు, ఇబ్బందులు ఎదుర్కొని శారీరక మానసిక విశ్రాంతి కోసం తపిస్తున్న ఆ పండుటాకులకు కాస్తా ఉపశమనం లభిస్తుంది. అధికారులూ! కాస్తంత మానవత్వం చూపించండి.

కాంగ్రెస్ వల్లే విభజన సమస్యలు

(మొదటి పేజీ తరువాయి)

విభజన బిల్లు ఆమోదింపజేసుకున్నారు. నామమాత్రం ప్రతిపక్షం, ప్రసార మాధ్యమాలపై నియంత్రణతో కాంగ్రెస్ ఇష్టారాజ్యంగా వ్యవహరించింది.తమ నిర్వాకాలు బయటకు రాకుండా కాంగ్రెస్ పార్టీ ఇష్టారీతిగా వ్యవహరించింది. అప్పుడు వారు చేసిన తప్పుల వల్లనే ఈనాడు ప్రతిపక్షంలో కూర్చున్నారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదు. కాంగ్రెస్ పార్టీ, నెహ్రూ ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించలేదు. తమిళనాడు, పంజాబ్, కేరళ రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యాన్ని అణచివేసింది. హైదరాబాద్‌లో ఏపీ దళిత ముఖ్యమంత్రిని రాజీవ్‌గాంధీ అవమానించారు. నీలం సంజీవరెడ్డి, అంజయ్యను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా అవమానించింది. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ చేసిన రాజకీయ అరాచకాలు అనేకం. అలాంటివారా ఆ రాష్ట్రం గురించి మాట్లాడేది. కర్ణాటక ఎన్నికలు లేకుంటే ఆంధ్రప్రదేశ్ విభజన గురించి మల్లికార్జున ఖర్గే మాట్లాడేవారా?' అని మోదీ అన్నారు.

ఎన్టీఆర్ పేరు ప్రస్తావించిన మోదీ : ఈ ప్రసంగం మధ్యలో మోదీ.. ఎన్టీఆర్ పేరు ప్రస్తావించారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కాపాడేందుకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందన్నారు. దీనికోసమే తెలుగు ప్రజల ఆరాధ్యదైవం ఎన్టీఆర్ సినిమాలు వదిలి రాజకీయ ప్రవేశం చేశారని గుర్తుచేశారు.

నేను చెప్పేది వినేందుకు ధైర్యం ఉండాలి : తాను చెప్పేది వినేందుకు ధైర్యం లేకనే కాంగ్రెస్ పార్టీ తన ప్రసంగాన్ని అడ్డుకుంటోందని మోదీ అన్నారు. పార్టీలు శాశ్వతం కాదు.. దేశమే శాశ్వతమన్న విషయాన్ని కాంగ్రెస్ గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలో రోజుకు 11 కిలోమీటర్ల మేర రోడ్లు వేస్తే.. తమ హయాంలో రోజుకు 22కి.మీల మేర రహదారులు వేసినట్లు తెలిపారు.

ముద్దుకృష్ణమకు ప్రముఖుల నివాళులు

(మొదటి పేజీ తరువాయి)

కిరణ్‌కుమార్‌రెడ్డి, తెదేపా ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, తెలంగాణ తెదేపా నేతలు ఎల్.రమణ, మోత్కుపల్లి నర్సింహులు, తెలంగాణ కాంగ్రెస్ సభాపక్ష నేత జానారెడ్డి, ఎన్టీఆర్ కుమారులు హరికృష్ణ, రామకృష్ణ, సినీనటుడు చలపతిరావు, లక్ష్మీపార్వతి తదితరులు ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. ముద్దుకృష్ణమనాయుడు మృతిపట్ల సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సంతాపం ప్రకటించారు.

సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి : గాలి కృష్ణమనాయుడు హఠాన్మరణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే మంత్రులు గంటా శ్రీనివాసరావు, యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప, వైఎస్ఆర్ సీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రస్థానంలో గాలి ముద్దుకృష్ణమనాయుడు ముఖ్య భూమిక పోషించారని, క్రియాశీల రాజకీయాల్లో చురుగ్గా ఉంటూ పార్టీకి, ప్రజలకు చేసిన సేవలు మరవలేనివని ముఖ్యమంత్రి అన్నారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

తైవాన్‌లో భారీ భూకంపం

(మొదటి పేజీ తరువాయి)

గురయ్యారు. భయంతో బయటకు పరుగులు తీశారు. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురు మృతిచెందగా.. 225 మంది గాయపడ్డారు. మరో 145 మంది గల్లంతయ్యారు. స్థానిక కాలమానం ప్రకారం.. మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఈ భూంకంపం సంభవించింది. రంగంలోకి దిగిన రెస్క్యూ సిబ్బంది, పోలీసులు సహాయకచర్యలు చేపట్టారు. భవనాల శిథిలాల కింద ఇంకా చాలా మంది చిక్కుకుని ఉంటారని భావిస్తున్నారు. శిథిలాలను తొలగించేందుకు యత్నిస్తున్నారు.

TODAY CLASSIFIEDS

EDUCATION
డిగ్రీ రెగ్యులర్ లేదా డిస్టెన్స్‌లో చదివి డిస్కంటిన్యూ అయిన వారికి ఒకే సంవత్సరంలో డిగ్రీ పూర్తి
AU డిస్టెన్స్ (పాస్ గ్యారంటీ కోచింగ్/గైడెన్స్)
BA/B.Com/B.Sc/MA/M.Com/M.Sc, Diploma/B.Tech/10th/Inter
98487 21118
99850 61118

కావలెను
విశాఖపట్నం రైల్వే న్యూ కాలనీలో త్వరలో ప్రారంభం కానున్న మల్టీ క్యూజన్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవం గల ఇండియన్, చైనీస్, తందూరి మాస్టర్లు కావలెను
92466 69992

సంచలన వార్తాపత్రిక
లీడర్ విశాఖపట్నం సిటీ
విశాఖపట్నం
గురువారం 8-2-2018

9నుంచి జాతీయ పరిశ్రమల పరికరాల ప్రదర్శన

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఈ నెల 9నుంచి మూడురోజుల పాటు ఉడా పార్కు దరిలో గల విశాఖ పంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు యునైటెడ్ క్రియేషన్స్ ప్రతినిధులు కొండవీటి కిరణ్‌కుమార్, సీహెచ్‌వీ.శాస్త్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఔత్సాహిక పరిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహాన్ని అందించ డానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ సహకారంతో ఈ ప్రదర్శన ఏర్పాటు చేసి నట్టు వారు తెలిపారు. ఈ అవకాశాన్ని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకా కుళం జిల్లాలకు చెందిన యువ పారిశ్రామిక వేత్తలు వినియోగించుకోవాలని కోరారు మరిన్ని వివరాలకు 8977714789, 9393714797 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా కోరారు.

అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లను కేటాయించాలి



మౌన ప్రదర్శన చేస్తున్న జర్నలిస్టులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: అర్హులైన జర్నలిస్టులందరికీ ట్రిబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏపీ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మౌనప్రదర్శన చేశారు. అనంతరం జిల్లా అధికారి రమణికి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ట్రిబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. అయితే ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ఇంతవరకు కార్యరూపం దాల్చకపోవడం విచారకరమన్నారు. జర్నలిస్టులంతా చాలీచాలని జీతాలతో జీవనం గడుపుతున్నారని, చాలామందికి సొంత గూడు లేదని తెలిపారు. జర్నలిస్టులకు గృహవసతి కోసం ఏపీడబ్ల్యూజేఎఫ్ రాజీలేని పోరాటం చేస్తోందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అర్హులైన జర్నలిస్టులందరికీ ట్రిబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించాలని కోరారు. అదేవిధంగా అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ సదుపాయం కల్పించాలని, రైల్వే పాసుల రెన్యువల్‌లో తలెత్తిన ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు. జర్నలిస్టులపై పెరుగుతున్న దాడులను అరికట్టాలని, జర్నలిస్టుల సంక్షేమార్థం ప్రభుత్వ పథకాలను విస్తరింప జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షుడు పి.నారాయణ, ఏపీబీజేఏ జిల్లా అధ్యక్షుడు ఇరోతి ఈశ్వరరావు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల శాంతిని పరీక్షించ వద్దు

- మత్స్యకార ఎస్టీ సాధన సమితి కొ ఆర్డినేటర్ మూగి సూర్యనారాయణ


దీక్షలో పాల్గొన్న మత్స్యకారులు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: తమని తక్కువ అంచనా వేసి మత్స్యకారులు చేస్తున్న శాంతియుత నిరసనలకు విఘాతం కలిగిస్తే చూస్తు ఊరుకోమని మత్స్యకార ఎస్టీ సాధన సమితి కొ ఆర్డినేటర్ మూగి సూర్యనారాయణ హెచ్చరించారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం దరి చేపడుతున్న రిలేనిరహార దీక్షలు బుధవారం 43 రోజుకు చేరుకుంది. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ పభుత్వాలు ప్రొటెక్ట్ చేయకపోగ తమకి అనేక ఇబ్బందులుకు గురిచేయడం సరికాదన్నారు. శాంతియుతంగా తమకు రావాల్సిన హక్కులు సాధించుకోవడానికి ఎవరికి విఘాతం కల్గించకుండా శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్నామన్నారు. ఇటీవల శ్రీకాకుళం సంఘటనలో మత్స్యకారుల చేస్తున్న దీక్షశిభిరాన్ని కాల్చడం చాలా భాదకరమన్నారు. మత్స్యకారుల మనోభావాలును దెబ్బతీసేవిధంగా దుండగులు చేస్తున్న దాడిని వ్యతిరేస్తున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఎస్టీల్లో చేర్చేందుకు సిఫార్సు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార ఎస్టీ సాధన సమితి కన్వీనర్ మూగి శ్రీరామమూర్తి, బుద్దా నీలకంఠం, చోడిపల్లి సుధాకర్, పేర్ల విజయచంద్ర, చింతపల్లి పోతురాజు, కంటుముచ్చు తాతారావు, లండా ప్రకాష్, బడే గౌరీ, గరికిన గౌరీ, చొక్కాచిన్నప్పారావు, కొమర అప్పలరాజు, అంగ రామ్‌ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత ప్రభుత్వం మెడలు వంచుతాం

ఏపీ మత్స్యకార యువజన సమాఖ్య అధ్యక్షుడు జానకిరాం


మాట్లాడుతున్న జానకిరాం

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: మత్స్యకారులను ఎస్టీలలో చేర్చుతామని మోసపూరిత హామీలిచ్చి గద్దెనెక్కిన ప్రభుత్వ మెడలు వంచి ఎస్టీ రిజర్వేషన్ సాదించి తీరుతామని ఆంధ్రప్రదేశ్ మత్స్యకార యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వాసుపల్లి.జానకిరాం తెలిపారు. బుధవారం వీజెఎఫ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళంలో శాంతి యుతంగా దర్నాచేస్తున్న మత్స్యకారు సోదరులపై ఆదివాసి ముసుగులో కొన్ని అరాచకశక్తులు దాడిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అసాంఘిక శక్తులను ప్రభుత్వమే తమపైకి ఉసుగొల్పుతోందని ఆరోపించారు. గతంలో మత్స్యకారులకు డీజిల్ పెంపుదల విషయంలోనూ, గంగవరంపోర్టు, శ్రీకాకుళం థర్మల్ ప్రాజెక్టు విషయంలోనూ మాసోదరుల కోపాన్ని ప్రభుత్వాలు చూశా యని, అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన భాద్యత ప్రభుత్వానిదేనన్నారు. ప్రభుత్వం దిగివచ్చి తక్ష ణమే మా డిమాండ్‌ను తీర్చకపోతే రాష్ట్రంలోవున్న పోర్టులన్నింటినీ ముట్టడిచేసి ప్రపంచానికి తెలిసేలా ఉద్యమించడానికి కార్యాచరణ సిద్దం చేశామన్నారు. మత్స్యకార యువత అంతా శాంతంగా వున్నంతసేపే ప్రభుత్వం ఆటలు సాగుతాయని, వారి కోపాగ్నికి గురైతే తీవ్రనష్టం వాటిల్లుతోందన్నారు. 40లక్షల జనాభా వున్న తమకులానికి అన్యాయం చేస్తే 2019లో ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతా రన్నారు. తక్షణమే అసెంబ్లీలో తీర్మానంచేసి పార్లమెంటుకు పంపాలని డిమాండ్ చేశారు. గిరిజన సోదరులకు అన్యాయం జరగకుండా రిజర్వేషన్ శాతాన్ని పెంచి తమని ఎస్టీలలో చేర్చాలన్నారు. గతంలో బోయులు, వాల్మీ కులను ఎస్టీల్లో చేర్చినపుడు మత్స్యకారులపై ఇంత వివక్ష దేనికని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సిహెచ్. రమేష్, సభ్యులు ఓలిశెట్టి.గురునాథ్, మోహీరాజా, బడే ఎల్లాజీ, వాసుపల్లి దాసు, ఆర్.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉబర్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

యూనియన్ కార్యదర్శి జగన్


ధార్నా చేస్తున్న డ్రైవర్లు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: జిల్లా ప్రభుత్వ యంత్రాంగం, మంత్రులు జోక్యం చేసుకుని ఉబర్ డ్రైవర్ల సమస్యలు పరిష్కారం చేయాలని విశాఖ మోటర్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి బి. జగన్ డిమాండ్ చేశారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం దరి బుధవారం రిలేనిరహార దీక్ష చేపట్టారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉబర్ కంపెనీలో సుమారు 4వేల మంది డ్రైవర్లు పనిచేస్తున్నారన్నారు. వీరితో గతంలో కరపత్రం ద్వారా 60 వేల రూపాయాలు ఆదాయం వచ్చే విధంగా ఒప్పొందాన్ని ఉల్లంఘిస్తున్నారని చెప్పారు. ప్రతి రోజు పెరుగుతున్న డీజిల్ ధరలతో ఆపరేటర్ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. అప్పులు చేసి కొన్న కారులు ఫైనాన్స్‌లు కట్టలేక అప్పులఊబిలో ఇరుక్కుపోయారని ఆవేద వ్యక్తం చేశారు. తొలగించిన ఆపరేటర్లకు అవకాశం కల్పించాలని, మార్కెట్ ధరలకు అనుగుణంగా ధరలు చిన్న కారుకు రూ.12, పెద్ద కారుకు రూ.15 పెంచాలని డిమాండ్ చేశారు. సంస్థ తీసుకుంటున్న కమీషన్ 15 శాతానికి తగ్గించాలని అన్నారు. తక్షణమే యాజమాన్యం చేస్తున్న వేదింపులు ఆపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉబర్ డ్రైవర్లు పి. గంగాధర్, ఎం. పాత్రుడు, వెంకటేష్‌రెడ్డి, గణపతి, కోటేశ్వరరావు, వెంకటేష్, మణిప్రసాద్, చిన్న, మురళీ, రవి, కిరణ్, సురేష్ తదితరులు

ప్రేమికుల రోజున భరతమాతను ప్రేమించండి

ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా ఆర్గనైజర్ విద్యాసాగర్



విశాఖసిటీ,న్యూస్‌లీడర్: ప్రేమికులరోజైన ఫిబ్రవరి 14తేదీన యువత ఆకర్షితులై ఒకరివెంటొకరు ప్రేమపేరుతో తిరగకుండా భరతమాతను, భారతదేశాన్ని ప్రేమించాలని ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా ఆర్గనైజర్ విద్యాసాగర్ తెలిపారు. బుదవారం వీజెఎఫ్‌లో మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులంతా భరతమాతను ప్రేమించేందుకు ప్రేరణగా ఒక వినూత్నపోటీలను నిరవహిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి భరతమాతపై తనకు వున్న అభిమానాన్ని పోస్టర్ రూపంలో తెలియజేయడమే పోటీలో ప్రధాన అంశం అన్నారు. పోస్టర్ పై భరతమాత చిత్రలేఖనం. భరతమాతగొప్పతనం తెలపడం వంటివి ఎవరైతే ఉత్తమప్రతిభ కనబరుస్తారో వారికి బహుమతి ప్రధానోత్సవం వీజెఎఫ్ లో ఫిబ్రవరి 14తేదీ సాయింత్రం జరుగుతోందన్నారు. ఆసక్తి కలిగినవారు తయారుచేసిన పోస్టర్ ను ఈనెల 13తేదీలోపు ఈ అడ్రస్‌కు అందజేయాలన్నారు. డాక్టర్ సీతల్ మెదాన్, సీతమ్మధార, డోర్‌నెంబర్ 50-19-9/2,రైల్‌విహార్, ఫ్లాట్‌నెంబర్ 402, టీపీటీ కాలనీ. మరిన్ని వివరాలకు 9652458901 ఫోన్ నెంబరులో సంప్రదించాలన్నారు. ఈకార్యక్రమంలో కన్వీనర్ షీతల్‌మాదన్, ట్రెజరర్ గుప్తా పాల్గొన్నారు.

8న బంద్‌కు ఆటోడ్రైవర్లు తరలి రావాలి

ఏఐటీయూసీ, సీఐటీయూ పిలుపు


నిరసన తెలుపుతున్న సీఐటీయూ, ఏఐటీయూసీ నేతలు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై వామపక్షాలు ఈ నెల 8న చేపట్టనున్న రాష్ట్ర బంద్‌కు ఆటోడ్రైవర్లు అందరూ తరలిరావాలని ఏఐటీయూసీ, సిఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. ఈమేరకు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రానికి రావాలిసినవి ఏ ఒక్కటి కూడా కల్పించకుండా తీవ్ర కేంద్రం తీవ్ర అన్యాయం చేశారన్నారు. పునర్విభజన చట్టంలో అంశాలైనా విశాఖ ప్రత్యేక రైల్వేజోన్, పోలవరం ప్రాజెక్టుకు నిధులు, ప్రత్యేక ప్యాకేజీలు గానీ ఏపీకూడా ఇవ్వకుండా రాష్ట్రానికి సవితితల్లి ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. అలాగే కేంద్రం ప్రవేశపెట్టిన నూతన మోటర్ వాహన బిల్లులన ప్రతి మోటర్‌వాహన దారుడికి ఉరితాడులా వుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటోడ్రైవర్లపై థర్డ్‌పార్టీ ఇన్సూరెన్స్ పెట్టి బారంమోపడం ఆపాలన్నారు. ఆన్‌లైన్ సిస్టమ్‌లో ప్రతి డ్రైవర్ వివరాలను పెట్టి, ఆటో కార్మికులు నుండి వేలాది రూపాయాలు చలానాలు వసూలు చేయడం దుర్మార్గమన్నారు. అలాగే మోదీ ఒకే పన్ను విధానం అంటూ జిఎస్‌టీను పెట్టారని, కాని డీజిల్, పెట్రోల్‌ను జిఎస్‌టీలో ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. విదేశాల్లో క్రూడ్ ఆయిల్ ధరలు 175 నుండి 75కు తగ్గినప్పటికీ రూ. 35 వుండాల్సిన పెట్రోల్ 78 రూపాయాలు, డీజిల్ 71 వుండటం చాలా దారుణమన్నారు. కేంద్రంపై ఒత్తిడి తేచ్చేవిధంగా ఆటోకార్మికులందరూ పెద్దఎత్తున్న పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటీయూసీ నాయకులు ఎస్‌కే. రెహ్మాన్, సీఐటీయూ నగర అధ్యక్షుడు ఆర్కేఎస్వీ.కుమార్, డి. అప్పలరాజు, పడాల గోవింద్, అద్దూరి శంకర్‌రావు, వామన మూర్తి, జేడీ. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేజోన్, విభజన హామీలు సాధించి తీరుతాం

అఖిల పక్షనేతలు



విశాఖసిటీ,న్యూస్‌లీడర్: విశాఖకు రైల్వేజోన్, విభజన హామీలు సాదిం చేవరకూ కేంద్రంపై పోరాటాలు చేస్తామని వివిదరాజకీయపార్టీల, ప్ర జా సంఘాల నేతలు తెలిపారు. ఏపీ జర్నలిస్టుల ఫోరం అద్వర్యంలో బుద వారం స్థానిక హోటల్లో విశాఖ రైల్వేజోన్ మనహక్కు అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిం చారు. ఈసం దర్బంగా వైసీపీ నగర అధ్యక్షుడు మళ్ళ. విజయప్రసాద్ మాట్లాడుతూ రైల్వేజోన్ సాదన కోసం ఎలాంటి ఉద్యమాలు పోరాటాలు చేసినా తమపార్టీ పూర్తిమద్దతు వుంటుందన్నారు. సీపీఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జేవీ సత్యనా రాయణ మాట్లాడుతూ గతంలో అయిదు సార్లు రైల్వేచైర్మన్‌లను, నాలుగుసార్లు రైల్వే మంత్రులును విశాఖ రైల్వేజోన్ కోసం కలిసినా ఫలితం దక్కలేదన్నారు. మార్చి 6వతేదీన రైల్వేమంత్రి ఇల్లు ముట్టడి, నగరంలో ఈనెల 24తేదీనుంచి జరగబోయే సిఐఐ సదస్సు వద్ద నిరసనలు తెలపాలని నేతలంతా ఏకగ్రీవం గా నిర్ణయిం చారు. ఏపీజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు శివశంకర్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు కొయ్య ప్రసాద్ రెడ్డి, ఫక్కి దివాకర్,తోట రాజీవ్, సీపీఎం నగర కార్యధర్శి గంగారాం, సీపీఐ నగర కార్యధర్శి పైడిరాజు, బీజేపీ జిల్లాకార్యధర్శి ఎల్లపు.ఈశ్వరరావు, జాప్ కేంద్రకమిటీ సభ్యుడు ఎస్.నాగేశ్వరరావు, సీనియర్ నేత ప్రకాష్‌రెడ్డి, ఏపీజెఎఫ్ నాయకులు రవికాంత్, శ్రీరాంరెడ్డి, జార్జ్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్లల్లో భోజనం అధ్వానం



ఏయూ,న్యూస్ లీడర్ హాస్టళ్లల్లో భోజనం అధ్వానంగా ఉందని సైన్స్ కళాశాల విద్యార్థులు ఏ.యూ ప్రధాన ముఖద్వారం వద్ద ధర్నా నర్వహిం చారు. వర్సిటీలో ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో హాస్టల్ నిర్వాహకుల ఇష్టారాజ్యంగా మారిందని హర్షవర్దన్ హాస్టల్ విద్యార్థులు పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యత గల భోజనం పెట్టకుండా వేలకు వేలు మెస్ చార్జీలు వసూలు చేస్తూన్నారన్నారు. కనీసం వార్డెన్‌లు కూడా సమయా నికి ఎందుకు రావడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. మద్యాహ్న భోజన సమయంలో బల్లి పడిందని విద్యార్థులు నిలదీయడంతో హాస్టల్ సిబ్బంది నుంచి స్పందన కరువైందన్నారు.హాస్టల్లో సమస్యలు ఎక్కువగా ఉంటున్నా యని వార్డెన్ అందుబాటులో ఉండడం లేదని విద్యార్థులందరు మెస్ నిర్వాకులపై చర్యలు చేపట్టాలని ధర్నా నిర్వహించారు.

బంద్ విజయవంతంపై వామపక్షాలు బైక్‌ర్యాలీ

ఎంపీలు, మంత్రులు రాజీనామాలు చేయాలి వామపక్షనాయకులు డిమాండ్


బైక్ ర్యాలీచేస్తున్న వామపక్షాలు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో విశాఖ రైల్వేజోన్, రాష్ట్రానికి కేటాయించ కపోవ దాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 8న చేపట్టనున్న రాష్ట్ర బంద్‌కు ప్రజలు సహకరించాలని వామపక్ష నాయకులు గంగారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు జీవీఎంసీ గాంధీ విగ్రహం నుండి వామపక్షాలు సిపీఎం, సీపీఐ నాయకులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అగ్నిజ్వాలలు చవిచూస్తారని హెచ్చరించారు. రైల్వేజోన్ ఇస్తాం.. ఇస్తాం మంటూ దాదాపు నాలుగు సంవత్సరాలు కాలంవెల్లబుచ్చారని మండిపడ్డారు. ఎంపీలు, మంత్రులు పార్లమెంట్‌లో డ్రామాలు ఆడకుండా వున్న 6నెలలు కైనా పదువులకు రాజీనామాలు చేసి కేంద్రం మెడలు వంచడానికి ప్రయత్నంచాలన్నారు. బంద్ సంపూర్ణంగా జరగాలని దానికోసం ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి మరుపల్లి పైడిరాజు, సహాయ కార్యదర్శి జేడీ నాయుడు, ప్రశాంత్ కుమార్, నగేష్, రాము, సూకరాజు, సీపీఎం నాయకులు ఆర్కేఎస్వీ కుమార్, ఎం. రమణాచలం , బి.బి. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయండి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: వామపక్షాల ఆధ్వర్యంలో ఈ నెల 8న చేపదుతున్న రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని విశాఖ జిల్లా ముఠా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.మన్మథరావు ప్రజలను కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో ఏపీకి నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం పూర్ణామార్కెట్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో విభజన చట్టంలో పొందుపరిచిన హామీల ప్రసావనే లేదని, విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ఊసే లేదని, ప్రత్యేక నిధులు కేటాయించలేదని అన్నారు. కర్ణాటక, మహారాష్ట్రకు ఇచ్చిన మేరకు కూడా ఏపీకి నిధులు కేటాయించలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో చేపదుతున్న రాష్ట్ర బంద్‌కు టీడీపీ కూడా మద్దతు తెలపాలని కోరారు. అదేవిధంగా విద్యార్థి, యువజన, మహిళా, కార్మిక, రైతు, విద్యా సంస్థలు, వర్తక, వాణిజ్య సంఘాలు, హోటల్ యజమానులు, ప్రజాతంత్రవాదులు, అంతా పాల్గొని బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఠా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.సుబ్బారావు, వి.నూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏక్ భారత్- శ్రేష్ఠ భారత్ ముగింపు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: యువతను అన్ని విధాల అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఢిల్లీ ఎన్‌వైకేఎస్ గౌరవ వైస్ ఛాన్సలర్ పి.చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో గత నెల 24వ తేదీ నుంచి జరుగు తున్న ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్ కార్యక్రమం ముగింపోత్సవాన్ని బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పంజాబ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఇంటర్ యూత్ ఎక్స్చేంజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రశేఖర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం విభిన్న సంస్కృతులకు నిలయమన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందని యువత వేరు వేరు ప్రాంతాలకు చెందిన సంస్కృతి, సంప్రదా యాలు, విశిష్టతలు తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రోగ్రాం ఇన్‌చార్జ్ ఎ.రామ్ ప్రసాద్ మాట్లాడుతూ పరస్పర సహకారాన్ని అందించుకునేందుకు, దీనిలో భాగంగా పంజాబ్ నుంచి విచ్చేసిన సుమారు 50 మంది యువతీ, యువకులకు హెచ్‌పీసీఎల్, పోర్ట్, తదితర ప్రభుత్వ సంస్థలను, గిరిజన ప్రాంతాలను చూపించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ ప్రాంత నృత్య కళారూపాల గురించి వివరించడం, ప్రదర్శించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా యూత్ కో-ఆర్డినేటర్ జి.చందన, శ్రీకాకుళం ఎన్‌వైకే యూత్ కో-ఆర్డినేటర్ కె.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గాలమ్మ వార్షిక జాతర మహోత్సవాలు


పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: పూర్ణామా ర్కెట్ దరి శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి దేవ స్థానంలో వార్షిక జాతర మహో త్సవాలను ఈ నెల 14వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిం చనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి పి.వి.ఎ.ఎస్.భాసురాజ తెలిపారు. ఆలయ ప్రాంగణంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీనిలో భాగంగా ఈ నెల 6 నుంచి 14వ తేదీ వరకు అమ్మవారికి విశిష్ట అలంకారాలు, పూజా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. 8వ తేదీన అమ్మవారిని శాకాంబరి గాను, 9న పుష్పాలంకరణ, 10న సౌభాగ్యలక్ష్మిగా అలంకరించనున్నట్లు చెప్పారు. 11వ తేదీన సాయంత్రం 4 గంటలకు దీపాలంకరణ చేయనున్నట్లు తెలిపారు. అదే 12న తోలేళ్ల ఉత్సవాన్ని, 13వ తేదీన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం 5 గంటల నుంచి కుంకుమార్చనలు, దర్శనాలు, శూలాల పండుగ, భక్తులు అగ్నిగుం దం త్రొక్కుట వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. రాత్రి 12 గంటలకు అమ్మవారి నేత్రోత్సవం, తొలిపూజ అత్యంత వైభవంగా జరుపబడుతుందని తెలిపారు. అదే విధంగా ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో ఆయల ధర్మకర్తలు మున్నం బాలాజీ, గంగాద గోవిందరావు, అప్పలనాయుడు, తోటకూర గౌరి, తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

ఎడిటోరియల్

పంచాంగం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు, మాఘమాసం, శుక్లపక్షం

బ.అష్టమి ప.10:14 వరకు
విశాఖ మ.02:08 వరకు
వర్జ్యం సా.6:36 వరకు
దు.ము: మ.02-45 నుండి 03-40 వరకు
రా.కా: మ.01-32 నుండి 3-05 వరకు

విశాఖపట్నం

గురువారం 8-2-2018

అది చైనా వ్యూహమే

మాల్దీవుల్లో చెలరేగుతున్న రాజ్యాంగ సంక్షోభం హిందూ మహాసముద్ర ప్రాంతంలో చైనా అమలు జరుపుతున్న విస్తరణ వ్యూహంలో భాగం.. మాల్దీవుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు, మత వ్యా నియంత ృత్వానికి మధ్య కొన్నేళ్లుగా జరుగుతున్న సంఘర్షణ మరోసారి పరాకాష్ఠ'కు చేరుకుంది. మాల్దీవుల్లో చైనా ప్రభావం పెరుగుతుండడం ఈ సంఘర్షణకు సమాంతరంగా కొనసాగుతున్న విపరిణామ క్రమం! ప్రస్తుత సంక్షోభ ఘట్టంలో ఆ దేశంలోని ప్రజాస్వామ్య సమర్థకులు మన దేశం మద్దతును అభ్యర్థిస్తున్నారు. చైనా ప్రభుత్వం యథావిధిగా జిహాదీ శక్తులకు, నియంతృత్వ మూకలకు కొమ్ము కాస్తోంది. ప్రజాస్వామ్యబద్ధంగా మాల్దీవుల చట్టసభకు ఎన్నికలు జరగడానికి వీలుగా అక్రమ నిర్బంధంలో ఉన్న రాజకీయ వేత్తలను, ఇతర ఉద్యమకారులను విడుదల చేయాలని సర్వోన్నత న్యాయస్థానం- సుప్రీం కోర్టు- ఆదేశించడం హర్షణీయ పరిణామం. కానీ సర్వోన్నత న్యాయాదేశాన్ని మాల్దీవుల ప్రభుత్వం ధిక్కరించడం ప్రస్తుత సంక్షోభానికి కారణం. ప్రభుత్వం దేశంలో అత్యవసర పరిస్థితిని విధించి, రాజకీయ ప్రత్యర్థులపై దమనకాండకు పూనుకొంది. సుప్రీం కోర్టు ఆదేశం ప్రకారం నిర్బంధ విముక్తి పొందనున్న వారిలో మాజీ అధ్యక్షుడు మహమ్మద్ నషీద్ కూడ ఉండడం ప్రభుత్వపు 'తిరుగుబాటు'కు కారణం. నషీద్ ఎన్నికల్లో పోటీచేసినట్టయితే తనకు, తన మద్దతుదారులకు పరాజయం తప్పదన్నది ప్రస్తుతం పెత్తనం చెలాయిస్తున్న అధ్యక్షుడు అబ్దుల్లా యమీన్ భయం. అందువల్ల సర్వోన్నత న్యాయాదేశం వెలువడిన తరువాత మూడు రోజులు గడిచినప్పటికీ ఆదేశాన్ని అమలు జరుపడానికి యమీన్ ప్రభుత్వం నిరాకరిస్తోంది. ఇలా ప్రభుత్వమే న్యాయస్థానాన్ని ధిక్కరించడం విస్మయకరం. కానీ మాల్దీవుల 'ప్రమాణాల' ప్రకారం ఇలాంటివి ఆశ్చర్యజనకం కావు. అతి చిన్న దేశమైన మాల్దీవుల్లో పోలీసుల మద్దతుపై రాజ్యాంగ వ్యవస్థ ఆధారపడి ఉంది. ఈ పోలీసు విభాగం, సైనిక విభాగమైన 'జాతీయ రక్షక దళం'- నేషనల్ డిఫెన్స్ ఫోర్స్- ఉమ్మడి వ్యవస్థగా ఏర్పడి ఉన్నాయి. అందువల్ల పోలీసులు తిరగబడితే సైనికుల సహాయంతో కాని, సైనికులు తిరగబడితే పోలీసుల సహాయంతో కాని అణచివేసే పరిస్థితి లేదు. గతంలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన మహమ్మద్ పదవీచ్యుతికి కారణం ఈ 'సైనిక- రక్షకుల' తిరుగుబాటు కారణం. ప్రస్తుతం పోలీసులు 'ప్రభుత్వాన్ని' బలపరుస్తున్నారు. అందువల్ల సుప్రీం కోర్టు ఉత్తర్వులు అమలు అయ్యేందుకు ఆటంకం ఏర్పడింది. తాము సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాన్ని శిరసావహించబోమని ప్రభుత్వ న్యాయవాది- అటార్నీ జనరల్ మాటను మాత్రమే పాటిస్తామని పోలీసు అధిపతి బాహాటంగానే ప్రకటించడం అరాజకం పతాకస్థాయికి చేరిందనడానికి నిదర్శనం. పోలీసులలో జిహాదీలు అధికసంఖ్యలో చేరిపోయి ఉండడం దీనికి కారణం. మాల్దీవుల్లోని యువకులను పాకిస్తాన్ తరలించుకుపోయి అక్కడ 'జిహాద్' శిక్షణ ఇవ్వడం 'లష్కర్ ఏ తయ్యబా', 'జమాత్ ఉద్ దువా' వంటి బీభత్స సంస్థలు ఏళ్ల తరబడి కొనసాగిస్తున్న కార్యక్రమం. గత కొన్నేళ్లుగా మన దేశం పట్ల వ్యతిరేకత, చైనా పట్ల అనుకూలత పెరగడానికి ఇది ప్రధాన కారణం. ఈ సంక్షోభాన్ని నివారించడానికి, ప్రజాస్వామ్య హనన ప్రక్రియను నిరోధించడానికి వీలుగా జోక్యం చేసుకోవాలని మన ప్రభుత్వాన్ని మాల్దీవుల సర్వోన్నత న్యాయస్థానం వారు కోరడం కూడా ఆశ్చర్యకరం కాదు. చిన్నదైన తమ దేశపు రాజ్యాంగ వ్యవస్థకు అరాజక శక్తుల నుంచి ప్రమాదం ఏర్పడినప్పుడల్లా మాల్దీవుల్లోని 'నిర్వాహకులు' మన దేశం సహాయాన్ని కోరడం 1988 నుంచి కొనసాగుతున్న సంప్రదాయం. 1988 నవంబర్‌లో అప్పటి అధ్యక్షుడు మమ్మూన్ అబ్దుల్ గయూమ్ ప్రభుత్వాన్ని తొలగించడానికి కిరాయి మూకలు యత్నించడం చరిత్ర. ఈ దౌర్జన్యకారులను మాల్దీవుల 'పోలీసులు- సైనికులు' నిరోధించలేకపోయారు. మాల్దీవుల ప్రభుత్వం అభ్యర్థన మేరకు మన నౌకాదళం రంగప్రవేశం చేసింది. మన యుద్ధనౌకలు మాల్దీవులకు వెళ్లి కిరాయి మూకల ముట్టడిలో ఉండిన రాజధాని మాలే నగరాన్ని, నిర్బంధంలో ఉండిన అధ్యక్షుడిని, ఇతర రాజకీయ వేత్తలను విముక్తి చేయగలిగాయి. 1965లో బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యం పొందిన మాల్దీవులు అలా రెండవసారి విముక్తిని సాధించడానికి మన ప్రభుత్వం సహాయపడింది. 2012లో 'పోలీసులు-సైనికులు' అప్పటి ప్రజాస్వామ్య ప్రభుత్వ అధినేత మహమ్మద్ నషీద్‌పై తిరుగుబాటు చేశారు. నషీద్ ప్రభుత్వం అప్పుడు కూడా మన ప్రభుత్వ సహాయాన్ని అభ్యర్థించింది. కానీ మన ప్రభుత్వం పట్టించుకోలేదు. ఫలితంగా పోలీసులు నషీద్‌ను బలవంతంగా గద్దె దింపి అప్పటి ఉపాధ్యక్షుడు వహీద్ మహమ్మద్ హుస్సయిన్‌ను గద్దెనెక్కించారు. తొలిసారిగా జరిగిన ప్రజాస్వామ్య బద్ధమైన ఎన్నికల్లో గెలిచిన నషీద్ పదవీచ్యుతికి గురికావడం మన దేశానికి లభించిన వ్యూహాత్మక వైఫల్యం, చైనాకు దక్కిన వ్యూహాత్మక విజయం. మాల్దీవులు తరతరాలుగా మన దేశంలో భాగం. వైదిక మతాలు, బౌద్ధ మతం నెలకొని ఉండేవి. సంస్కృత భాషలో ఉన్న క్రీస్తునకు పూర్వం నాటి శాసనాలు మాల్దీవుల్లో జరిగిన తవ్వకాల్లో బయటపడినాయి. నూట పదిహేడు చదరపు మైళ్ల- దాదాపు మూడు వందల చదరపు కిలోమీటర్ల వైశాల్యం కలిగిన 'మాల్దీవులు' నిజానికి మన లక్షద్వీపాలలో భాగం. లక్షద్వీపాలకు దక్షిణంగా, శ్రీలంకకు తూర్పుగా దక్షిణం నుంచి ఉత్తరంగా దాదాపు ఎనిమిది వందల కిలోమీటర్ల మేర సముద్రంలో విస్తరించి ఉన్న చిన్న దీవుల సమూహం మాల్దీవులు. ఇలా సుదీర్ఘమైన 'మాల' ఆకృతిలో నెలకొని ఉన్నందున ఈ ద్వీపాలను మన పూర్వులు 'మాలాద్వీపులు' అని పిలిచారు!

సముద్రంలో భద్రత కరవు




ఆఫ్రికా ఖండపు పశ్చిమతీరంలో అపహరణకు గురైన ఇరవై ఇద్దరు భారతీయులకు ఐదురోజుల తరువాత విముక్తి లభించడం ఆనందకరం, ఆశ్చర్యకరం! ఎందుకంటే సముద్ర జలాలలో అపహరణకు గురవుతున్న భారతీయులు, ఇతర దేశాల వారు వారాల తరబడి, నెలల తరబడి బందీలుగా ఉండడం దశాబ్దాలుగా నడుస్తున్న చరిత్ర! ఆధునిక సాంకేతిక సమాచారం విస్తరిస్తున్న కొద్దీ, ఈ సమాచార విజ్ఞాన వ్యవస్థ నాగరిక వ్యవస్థలకు మాత్రమేకాక నేరస్థులకు కూడా వినియోగపడుతోంది. సముద్ర జలాలలోని ఓడలతోను గగనతలంలోని విమానాలతోను భూ ఉపరితలంలోని 'నిఘా' కార్యాలయాలకు నిరంతరం అనుసంధానం ఏర్పడి ఉంటోంది. కానీ నౌకలను, విమానాలను అపహరించుకొని పోగలుగుతున్న నేరస్థుల ముఠాలు ఈ సమాచార అనుసంధాన వ్యవస్థను భగ్నం చేయగలుగుతున్నాయి. గినియా సింధుశాఖ నుండి 'గాయబ్' అయిన నౌకలోని మనవారు సురక్షితంగా బయటపడడం దైవఘటన. గగనతలంలోను, తీరజలాలలోను అంతర్జాతీయ సముద్ర భద్రత క్షీణించిపోతోందనడానికి ఇది మరో నిదర్శనం మాత్రమే! వాణిజ్య నౌకల అపహరణ, సిబ్బందిని నిర్బంధించడం, నౌకలు ఢీకొనడం, నౌకలలో నుండి మరో నౌక మీదికి, పడవల మీదికి కాల్పులు జరపడం వంటి ఘటనలు తీర ప్రాంత సముద్ర జలాలలోను, అంతర్జాతీయ జలాలలోను నిరంతరం జరుగుతున్నాయి. మన దేశానికి చెందిన ఇరవై రెండుమంది వాణిజ్య నౌకాసిబ్బంది ఫిబ్రవరి ఒకటవ తేదీన కనిపించకుండా పోవటం సరికొత్త వైపరీత్యం. 'ఎమ్‌టి మెరైన్ ఎక్స్‌ప్రెస్' అన్న పనామా దేశానికి చెందిన వాణిజ్య నౌక ఆఫ్రికా పశ్చిమ తీరం సమీపంలోని సముద్ర జలాలలో పయనిస్తుండిన సమయంలో గల్లంతయిపోయింది. ఈ ఓ డను నడుపుతుండిన ఇరవై రెండుమంది భారతీయుల ఆ చూకీ మంగళవారం వ రకూ తెలియక పోవడం ఆందోళన కలిగించిన విపరిణామం! పశ్చిమ ఆఫ్రికాలోని బెనిన్ దేశపు 'కోటోనోయూ' ఓడ రేవులో ఫిబ్రవరి ఒకటవ తేదీ వరకూ ఈ వాణిజ్య నౌక ఆగి ఉంది. దాదాపు పదునాలుగువేల టన్నుల ఇంధనం చమురును రవాణా చేస్తుండగా ఈ నౌక ఒకటోవ తేదీ ఉదయం 'కోటోనోయూ' నుంచి ఎల్లబారిందట.. మధ్యాహ్నం మూడున్నర ప్రాంతంలో ఓడకు సంస్థ కార్యాలయంతో సమాచార సంబంధాలు తెగిపోయాయిట! ముంబయిలోని మన అధికారులకు మూడవ తేదీన ఈ సమాచారం అందింది. అట్లాంటిక్ సముద్రంలో 'గినియా' సింధుశాఖలో పయనిస్తుండిన సమయంలో ఈ పనామా నౌక అదృశ్యమైంది. ఈ నౌక జాడ కోసం బెనిన్, నైజీరియా దేశాల ప్రభుత్వాలతో సంప్రదింపులు జరుపుతున్నట్టు మన విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మా స్వరాజ్ ప్రకటించారు!

ఓడదొంగలు ఈ అపహరణకు పాల్పడవచ్చునన్నది మొదట వ్యక్తమైన అనుమానం! నైజీరియా, బెనిన్ దేశాలు ఆఫ్రికా పశ్చిమ సముద్ర తీరంలో నెలకొని ఉన్న ఇరుగు పొరుగు దేశాలు! నైజీరియా తీరం మాదకద్రవ్యాలను దొంగరవాణా చేస్తున్న అంతర్జాతీయ ముఠాలకు ఆలవాలమై ఉంది! అందువల్ల భారతీయ నౌక అపహరణకు ఈ ముఠాలు పాల్పడి ఉండవచ్చు! నైజీరియాకు చెందిన వందలాది నేరస్థులు మన దేశంలోకి చొరబడి తిష'వేసి ఉన్నారు! గోవాలో అక్రమంగా తిష'వేసి ఉన్న నైజీరియా పౌరులు మాదకద్రవ్యాల 'పంపిణీ' వ్యవస్థను నిర్వహిస్తుండినట్టు 2013 నవంబర్‌లో పెద్ద ఎత్తున ప్రచారమైంది. గోవాలోని స్థానిక ప్రజలకు, నైజీరియా అక్రమ ప్రవేశకులకు మధ్య అంతకు పూర్వం తరచూ ఘర్షణలు సంభవించేవి. 2013లో జరిగిన ఘర్షణల తరువాత గోవా ప్రభుత్వం నైజీరియా జనాలను బయటికి తరలించే చర్యలను చేపట్టింది. ఈ చర్యలకు వ్యతిరేకంగా ఆఫ్రికా దేశాలలో గగ్గోలు చెలరేగడం, ఆఫ్రికాలోని ప్రవాస భారతీయులపై దాడులు జరగడం ఆ తరువాతి కథ! ప్రస్తుతం నైజీరియా 'మాదక' విక్రేతలు మన దేశమంతటా పట్టుబడుతున్నారు, హైదరాబాద్‌లో కూడా పట్టుబడ్డారు! గినియా సింధుశాఖ నుండి నౌక గల్లంతు కా వడం వెనుక నైజీరియా 'మాదకం' ముఠాలు ఉండవచ్చునన్న అనుమానం అతార్కికం కాజాలదు.. ఓడదొంగల ముఠాలు ప్రధానంగా సోమాలియా సముద్రతీరంలో స్థావరాలను ఏర్పరచుకొని ఉ న్నాయి. మన వాణిజ్య నౌకల అపహరణకు పాల్పడుతున్న ఓడదొంగలు ప్రధానంగా ఈ 'సోమాలియా' ముఠాల వారు. 'సోమాలియా' ఆఫ్రికా తూర్పుతీరంలో ఉంది. సోమాలియాకూ మన దేశానికీ మధ్య అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రం విస్తరించి ఉన్నాయి. ఈ సోమాలియా ఓడదొంగల 'కాటు' సముద్రజలాలలో ఎక్కువగా ఉంది. మన వాణిజ్య నౌకలను 'సోమాలియా' దొంగలు అనేక సార్లు అపహరించుకొని పోవడం, నెలల తరబడి నిర్బంధించడం చరిత్ర.. గత ఏప్రిల్‌లో సోమాలియా సముద్రతీరం సమీపంలోని అంతర్జాతీయ జలాలలో పయనిస్తుండిన మన వాణిజ్య నౌకను ఓడదొంగలు అపహరించుకొనిపోయారు. ఈ నౌకలోని తొమ్మిది మంది భారతీయులను మూడు రోజులపాటు తిండిపెట్టకుండా నిర్బంధించి ఉంచారు. సముద్రజలాల నుంచి ఈ 'సిబ్బంది'ని సోమాలియా భూభాగంలోని మారుమూల ప్రాంతానికి తరలించుకొని వెళ్లి నిర్బంధించారు! అం దువల్ల మన నౌకాదళం సిబ్బంది కాని, గస్తీ నౌకలు కాని ఈ ఓడదొంగలపై దాడిచేసే అవకాశం లేకుండా పోయింది. సోమాలియా ప్రభు త్వ దళాల సహకారంతో మాత్రమే అప్పుడు మన ప్రభుత్వం మన సిబ్బందికి విముక్తి కలిగించింది! ఇప్పుడు కూడా ఒకటవ తేదీన గినియా సింధుశాఖ నుండి అదృశ్యమైన పనామా ఓడకు, నౌకలోని

మన వారికి విడుదల లభించడానికి నైజీరియా, బెనిన్ ప్రభు త్వ దళాల కృషి కారణం! బందీలకు అపహరణ కర్తలు ఎలాంటి హాని కలిగించని రీతిలో గత ఏప్రిల్‌లో సోమాలియా ప్రభుత్వ దళాలు, ఇప్పుడు నైజీరియా, బెనిన్ ప్రభుత్వాల ఉమ్మడి దళాలు భారతీయులను విడిపించగలిగాయి! అయితే మన నౌకా చోదకులను అపహరించింది ఎవరన్నది ఇప్పటికీ స్పష్టం కాలేదు. పనామా దక్షిణ అమెరికా ఖండం ఉత్తర అమెరికాలో కలిసే చోట నెలకొని ఉన్న చిన్న దేశం. అయితే అంతర్జాతీయ నౌకాయాన వ్యవస్థలో పనామాకు అత్యంత ప్రాధాన్యం ఉంది. ప్రశాంత మహాసాగరం-పసిఫిక్ ఓషన్- అట్లాంటిక్ మహా సముద్రంతో కలుపుతున్న 'పనామా జలమార్గం' ఇందుకు కారణం! ఎనబయి రెండు కిలోమీటర్ల పొడైన ఈ 'పనామా కాలువ' మానవ నిర్మితం! ఈ అంతర్జాతీయ జలమార్గాన్ని 1904 నుంచి పదేళ్లపాటు నిర్మించారు. 1914 ఆగస్టు 15వ తేదీన ఈ అంతర్జాతీయ జలమార్గం ప్రారంభం కాక పూర్వం ఐరోపా, ఆఫ్రికా నౌకలు అట్లాంటిక్ సముద్రం నుంచి పసిఫిక్ సముద్రంలోని వెళ్ళడానికి దక్షిణ అమెరికా ఖండాన్ని చుట్టి వెళ్లవలసి ఉండేది. దీనివల్ల అనేక వేల కిలోమీటర్లు వారాల తరబడి పయనించవలసి వచ్చేది. 2000 సంవత్సరం నుంచి ఈ 'జలమార్గం' పనామా నియంత్రణలో ఉంది! అందువల్ల పనామా దేశపునౌకను అపహరించడం ద్వారా 'అపహరణకర్తలు' సంచలనం సృష్టించాలని భావించ ఉండవచ్చు! సోమాలియా, నైజీరియా వంటి దేశాల ప్రభుత్వాలు 'తోడేళ్లతో కలసి తరమడం, కుందేళ్ళతోపాటు పారిపోవడం' వంటి విధానాలను అవలంబిస్తున్నాయి. సౌదీ అరేబియా, ఇరాక్, సిరియా, లిబియా, ఇరాన్ దేశాల ప్రభుత్వాలది ఇదే పద్ధతి! మన వారి 'అపహరణ'కు, 'విడుదల'కు నిజమైన కారణాలు ఏమిటన్నది నిగ్గుతేలవలసి ఉంది! ఇరాక్‌లో 'ఐఎస్ఐఎస్' రెండేళ్ళ క్రితం అపహరించుకుపోయిన ముప్ఫైయి తొమ్మిది మం ది భారతీయుల జాడ ఇంతవరకు తెలియలేదు.

బుద్ధుడు సందేశాలు



రాజగృహంలో ఉపదేశం

ద్వేషం ఉంది. అజ్ఞానం ఉంది. మండే వస్తువులు ఉన్నంత కాలం అగ్ని మండుతుంటుంది. అలాగే పుట్టుక, చావు, క్షీణించడం, సంతాపం, ఏడ్పులు, బాధలు, నిరాశా నిస్పృహలు, దుఃఖాలు కొనసాగుతుంటాయి. వీటిని దృష్టిలో పెట్టుకొనే ఆర్య చతుస్సత్యాలను మానవాళికి అందించాను. వాటిని గ్రహించి అష్టాంగ మార్గాన్ని అనుసరించిన వారు తమ కళ్ళను, ఇంద్రియాలను, ఆలోచనలను శాంతపరచుకొనగలరు. ఉద్రేకాలను అణచివేయ గలరు. స్వేచ్ఛను పొందగలరు. స్వార్థాన్ని, అహంకారాన్ని విడనాడి నిర్వాణానందాన్ని అనుభవించగలరు. బుద్ధుని ప్రవచనం విని అక్కడికి వచ్చిన వారంతా బౌద్ధాన్ని స్వీకరించారు. బుద్ధుని, ధర్మాన్ని, సంఘాన్ని శరణు కోరుతూ ప్రమాణాలు చేసారు.

రాజగృహంలో ఉపదేశం

కొంతకాలం ఉరువిల్వలో ఉన్న తర్వాత, బుద్ధ భగవానుడు రాజగృహానికి వెళ్ళాడు. అధిక సంఖ్యలో భిక్షువులు ఆయనను అనుసరించారు. అగ్నిని ఆరాధించిన జటా ధారులు, కశ్యపుడు కూడా అందులో ఉన్నారు. మగధ రాజధానికి చేరి వారంతా ఒక తోటలో విడిది చేశారు. "పావనుడు, బుద్ధుడు అయిన గౌతమ సిద్ధార్థుడు మన ఊరికి వచ్చాడు. చిన్నవారికి, పెద్దవారికి కూడా ఉపదేశించే ఆచార్య శ్రేష్ఠుడు. ప్రజానీకానికి మార్గదర్శి", అని ప్రజలు చెప్పుకోసాగారు. చక్రవర్తి అయిన బింబిసారునికి శాక్యముని రాక తెలిసింది. సేనాధిపతులను, సచివులను తీసుకొని చక్రవర్తి బుద్ధుడు ఉన్న తోట లోకి వచ్చాడు. జటాధారుల ఆచార్యుడైన కశ్యపుడు బుద్ధునితో ఉండగా చూసి వారందరూ ఆశ్చర్యపోయారు. కశ్యపుడు శాక్యమునికి శిష్యుడయ్యాడా? లేక గౌతముడే కశ్యపునికి శిష్యరికం చేస్తున్నాడా? అనే మీమాంసలో పడ్డారు.

ప్రజల మనస్సుల్లో మెదులుతున్న సందేహాలను అర్థం చేసుకొన్న తథాగతుడు కశ్యపునితో ఇలా అన్నాడు. "కాశ్యపా! నువ్వు గ్రహించిన జ్ఞానం ఎటువంటిది? అగ్నిపూజను, కఠోర తపస్సును వదిలి వేయడానికి కారణమేమిటి?" కశ్యపుడిలా సమాధానమిచ్చాడు. "అగ్నిని ఆరాధించడం వల్ల నాకు కలిగిన ప్రయోజనం, వ్యక్తిత్వ వలయంలో చిక్కుకొని పోవడమే. దానితో వచ్చే కష్టనష్టాలు అనుభవించడమే. దీన్ని నేనిప్పుడు వదిలివేశాను.

దిన ఫలాలు

గురువారం -8-2-2018

మేషం: చిట్స్, ఫైనాన్స్ వ్యాపారులకు ఖాతాదారుల నుంచి ఒత్తిడి అధికమవుతుంది. సతీసమేతంగా ఒక పుణ్యక్షేత్రాన్ని సందర్శిస్తారు. ఉద్యోగరీత్యా ప్రయాణం చేయవలసి వస్తుంది.

వృషభం: అత్యున్నత సాంకేతిక విద్యను అభ్యసించడానికి అవకాశాలు కలిసివస్తాయి. నిరుద్యోగులు నిరుత్సాహం వీడి ఇంటర్వ్యూలకు హాజరుకావాలి.

మిథునం: ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. ధాన్యం, అపరాలు, శత్రువులు మిత్రులుగా మారి సహాయం అందిస్తారు. కంది, మిర్చి, నూనె వ్యాపారస్తులకు, స్టాకిస్టులకు కలిసివచ్చే కాలం.

కర్కాటకం: కొబ్బరి, పండ్లు, పూల వ్యాపారులకు కలిసిరాగలదు. సోదరీ, సోదరులతో ఏకీభవించలేకపోతారు. బంధువులను కలుసుకుంటారు.

సింహం: రాజకీయ నేతలకు దూర ప్రయాణాలు ఇబ్బంది కలిగిస్తాయి. శత్రువులు, మిత్రులుగా మారుతారు. స్త్రీలకు షాపింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం.

కన్య: దంపతులకు కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. చేతి వృత్తుల వారికి ఆదాయం అంతంతమాత్రంగానే ఉంటుంది. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది.

తుల: వ్యాపారులకు పోటీ పెరగడంతో ఆశించినంత ఆర్థిక సంతృప్తి ఉండదు. ఉపాధ్యాయులకు పనిభారం అధికమవుతుంది. వాహనం యోగం కలదు.

వృశ్చికం: ఆర్థిక విషయాల్లో ఒడిదుడుకులు అధికమిస్తాయి. కొన్ని సమస్యలు మీ గౌరవ ప్రతిష్ఠలకు సవాలుగా నిలుస్తాయి. దైవ, సేవ పుణ్య కార్యాల పట్ల ఆసక్తి పెరుగుతుంది.

ధనస్సు: భాగస్వామ్య వ్యాపారాల విషయంలో ఏకాగ్రత, పెద్దల సలహా పాటించడం క్షేమదాయకంగా ఉంటుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి.

మకరం: కఠినమైన నిర్ణయాలు తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఫ్యాన్సీ, స్టేషనరీ, రసాయన, సుగంధ ద్రవ్య వ్యాపారులకు శుభదాయకం.

కుంభం: మీ మీద వచ్చిన ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొడతారు. స్థిరాస్తికి సంబంధించిన చర్చలు సత్ఫలితాలనివ్వవు. వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత అవసరం.

మీనం: సమాజంలో ఉన్నత స్థానాలలో ఉన్న వ్యక్తులతో కలిసి పని చేస్తారు. ప్రముఖుల కలయిక సాధ్యంకాదు. శత్రువులు మిత్రులుగా మారి సహాయం అందిస్తారు.


ఆరోగ్యం

యాలకుల టీతో లాభాలు



యాలకులను మనం తరచూ పలు వంటకాల్లో వేస్తామని అందరికీ తెలిసిందే. వీటిని ఎక్కువగా తీపి వంటకాల్లో వేస్తారు. దీంతో ఆయా వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే యాలకుల వల్ల మనకు ఇవే కాకుండా పలు ఆరోగ్యకర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. ముఖ్యంగా రోజూ టీలో కొన్ని యాలకులను వేసుకుని మరిగించి తాగితే దాంతో ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం. రోజూ యాలకుల టీ తాగితే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం ఉండవు. యాలకుల్లో ఉండే యాంటీ బాక్టీరియల్ గుణాలు నోట్లో ఉండే బాక్టీరియాను నాశనం చేస్తాయి. దీంతో నోటి దుర్వాసన పోతుంది. గొంతు తడి ఆరిపోవడం వంటి సమస్యలు రావు. దంతాలు దృఢంగా మారుతాయి. చిగుళ్ల ఆరోగ్యంగా ఉంటాయి. నోటి పూత తగ్గుతుంది. ముక్కు దిబ్బడ, జలుబు, దగ్గు వంటి శ్వాసకోశ సమస్యలతో సతమతమయ్యే వారు ఒక కప్పు యాలకుల టీ తాగితే ఉపశమనం లభిస్తుంది. శ్వాస నాళాల్లో ఏర్పడే ఇబ్బందులు తొలగిపోతాయి. ముక్కు రంధ్రాల్లో ఉండే మ్యూకస్ కరిగిపోతుంది. యాలకుల టీలో ఉండే సహజసిద్ధమైన యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలు చిన్న చిన్న గాయాలను త్వరగా మానేలా చేస్తాయి. తలనొప్పి, కీళ్ల నొప్పుల సమస్యలతో ఇబ్బందులు పడేవారు యాలకుల టీ తాగితే ఉపశమనం లభిస్తుంది.

చరిత్రలో ఫిబ్రవరి 8



1834 : మొట్టమొదట రసాయనిక మూలకాలతో ఆవర్తన పట్టికను ఆవిష్కరించిన ప్రముఖ రసాయన శాస్త్రవేత్త మెండలీఫ్ జననం.

1880 : ప్రసిద్ధ రంగస్థల నటుడు బళ్ళారి రాఘవ జననం.

1897 : పూర్వ భారత రాష్ట్రపతి డా.జాకీర్ హుస్సేన్ జననం.

1931 : అమెరికాకు చెందిన ఒక నటుడు జేమ్స్ డీన్ జననం.

1941 : ప్రఖ్యాతిగాంచిన భారతీయ గజల్ గాయకుడు జగ్జీత్ సింగ్ జననం.

1963 : భారతీయ క్రికెట్ మాజీ కేప్టెన్ ముహమ్మద్ అజహరుద్దీన్ జననం.

1971 : నిజాము సంస్థానంలో భారత ప్రభుత్వ ప్రతినిధిగా పనిచేసిన కె.ఎమ్.మున్షీ మరణించాడు (జ.1887).

మెండలియెవ్ 1834 ఫిబ్రవరి 8న రష్యాలో "వెర్నీ అరెంజ్యాని" అనే గ్రామంలో జన్మించారు. అధ్యాపక వృత్తిని స్వీకరించి అనేక పరిశోధనలు చేశాడు. ఈ దశలోనే మెండలియెవ్ (1868-1870) అనే రెండు భాగాల పాఠ్య పుస్తకాన్ని వ్రాశారు. అందులో మూలకాలను వాటి రసాయన గుణాల క్రమంలో వర్గీకరించడానికి ప్రయత్నించారు. అలా చేసే సమయంలో అతనికి కొన్ని సంఖ్యల తరువాత అవే రసాయన గుణాలు ఆ మూలకాలలో పునరావృతమవుతున్నాయని గమనించాడు. అతని ఆవర్తన పట్టిక తయారీకి అదే నాంది. శాస్త్రజ్ఞునిగా ప్రసిద్ధి చెంది అనేక సత్కారాలు పొందారు. 1907లో రష్యాలో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో మరణించారు. అతని స్మృత్యర్థం 101 పరమాణు సంఖ్య ఉన్న మూలకానికి మెండెలీవియం అని పేరు పెట్టారు. ఇంత పనిచేసి రసాయన శాస్త్రం మీద తనదైన ముద్ర వేసిన మెండలియెవ్‌కి నోబెల్ బహుమానం ఇవ్వలేదు. కాని మెండలియెవ్ పేరు తెలియని విద్యార్థులు ఉండరేమో! అవి భారతదేశం అంధకార యుగంలో మగ్గుతున్న రోజులు. బ్రిటీష్ వాళ్ల పట్టు పెరగడంతో మొగల్ సామ్రాజ్యం అంతిమ ఘట్టం చేరుకుంటోంది. సిపాయిల తిరుగుబాటు, ప్రప్రథమ భారత స్వాతంత్ర్య సమరానికి ఉద్యాపన, మరొక 23 సంవత్సరాలలో జరగబోతోంది. ఇదే సమయంలో, రష్యాలో ఒక భాగమైన సైబీరియాలో, డిమిట్రీ ఇవనొవిచ్ మెండలియెవ్ అనే పిల్లాడు పుట్టేడు. అతని తండ్రికి కలిగిన కుచేల సంతానంలో ఈ కుర్రాడు కడసారం. తండ్రి గుడ్డితనం వల్ల కొంత, పిన్న వయస్సులోనే మరణించడం వల్ల కొంత కారణంగా సంసారాన్ని పెంచి, పోషించే బాధ్యత ఆ తల్లి మీద పడింది.

తిరుమల చరితామృతం

కర్మఫలం ఆధారంగానే ప్రవర్తనలు

మానవుల సంగతెందుకు? దేవతల విషయంలో కూడా ఒక జన్మలో వారి ప్రవర్తన, ఇంకొక జన్మలో వారి ప్రవర్తనకు పోలిక లేకపోవడం చూస్తాం. దేవతల ఉపమానం ఎందుకు ఇస్తున్నామంటే రామాయణ /భారత భాగవతాల్లో అదే దేవతలు భగవంతుని విషయంలోనూ భక్తి ద్వేషాలు వ్యక్తం చేయడంలోనూ విభిన్నతను చూపిస్తారు. వారే మళ్లీ జన్మలెత్తారని దృఢంగా తెలుస్తుందనడంలో మనం అర్థం చేసుకోవడానికి అవకాశం ఎక్కువ. ఇది దైత్యుల విషయంలో కూడా అలాగే వున్నా, ఇప్పుడు ఆ ప్రసక్తి చేయడం లేదు.

లక్ష్మణుడుగా రామాయణంలో జన్మనెత్తిన శేషుని విషయమే తీసుకుందాం. లక్ష్మణుడుగా, భగవంతుడైన శ్రీరామునికి, మహాలక్ష్మి సీతాదేవికి చేసిన సేవ అనితర సాధ్యంగా వుందని పిస్తుంది. ఆ జన్మలో ఎంత పుణ్యం సంపాదించాడు? మరి భారతంలో ఈయనే భగవంతుని అన్న బలరాముడుగా పుట్టి, క్రితంజన్మలో చేసిన పుణ్యం ఎంత నాశనం చేసుకున్నాడో? భగవంతునికి నమస్కారం చేసి లక్ష్మణుడుగా సంపాదించిన పుణ్యం భగవంతునిచే నమస్కారం చేయించుకొని నాశనం చేసుకొన్నాడు. భగవంతునితో (కృష్ణునితో) ఎన్నో సందర్భాలలో జగడమాడి, ద్వేషం చూపి, సంవత్సరాలకొద్దీ మాట్లాడక, (దుర్యోధనుని పట్ల) శిష్యవాత్సల్యంతో ఎంత పాపం చేశాడో, ఎంత పుణ్యం పోగొట్టుకొన్నాడో! ఇలా ఎందుకు జరిగిందంటే శాస్త్రం చెప్పే సమాధానం ప్రతి జీవికీ ఒక నిర్దిష్టమైన యోగ్యత వుంటుంది. పుణ్యం సంపాదించినా, పాపం సంపాదించినా, ఒక జన్మలో యోగ్యతను సంపాదిస్తే, ఇంకో జన్మలో (జన్మలలో) హెచ్చుతగ్గులు సరిపెట్టుకోవాలి. అదే జరిగింది శేషుని విషయంలో, వాలి సుగ్రీవులుగా తర్వాత కర్ణుడు, అర్జునులుగా వారివారి ప్రవర్తనను పరిశీలిస్తే తెలుస్తుంది.

పరమశివుని విషయం కూడా అంతే. అంతటి విష్ణుభక్తుడైన శివుడు అశ్వత్థామగా భారతంలో అలా ఎందుకు ప్రవర్తించాడు? దుర్యోధనుడిచ్చిన పాలు తాగడం/ పూర్వ జన్మలలో చేసిన అపరాధాల వలన దుర్యోధనునితో స్నేహం, తొడలు విరిగిపడి వున్న నేస్తం దుర్యోధనుని కోరిక మేర



అతని వంశం అభివృద్ధి చేయడానికి బ్రహ్మచారి అయినా నియోగపద్ధతిలో దుర్యోధనుని భార్యతో సాంగత్యానికి ఒప్పుకొంటున్నట్లు మాట ఇచ్చాడు కదా? దుర్యోధనునికి ఇచ్చిన మాట ప్రకారం 'పాపం' అని తలచకుండా అధర్మంగా, అన్యాయంగా, నిద్రలోవున్న ఉపపాండవుల తలలు నరికి చంపాడు కదా! పాండవనిర్వంశం చేయడానికి ఉత్తరగర్భం పై బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగిస్తాడు కదా! ఇటువంటి ప్రవర్తన శివుని నుండి ఊహించలేం కదా!

అలాగే బృహస్పతి అవతారమైన ద్రోణుని విషయంలో... మహావిష్ణు భక్తులైన భీష్ముడు, కృపాచార్యులు అన్యాయమని తెలిసినా దుర్యోధనుని తరఫున యుద్ధం చేయడం ఏమిటి - పుణ్యం పోగొట్టుకోవడానికో, లేక పాపం సంపాదించడానికో తప్పితే. బ్రహ్మ వాయువులు, వారి పత్నులు తప్ప మిగతా జీవులందరికీ క్షణికమైన అసురావేశంతోనో, లేదా అజ్ఞానం వలననో ఇలా ప్రవర్తించే అవకాశం ఉందని శాస్త్రం చెబుతుంది. వీటన్నిటినీ అవకాశం దొరికితే వివరంగా ఇంకో శీర్షికలో చర్చిద్దాం. ఎవరి పాప పుణ్యాలు, వారివి... ఆ కర్మఫలం ఆధారంగానే ప్రవర్తనలు మారుతుంటాయన్నది అర్థం చేసుకుంటే చాలు. అంతటి వారి విషయమే అలావుంటే మనమెంత? మన సాధన ఎంత? సామూహికంగా పూజలు చేసి, భజనలు చేసి, యాత్రలు చేసినా, అందరికీ ఒకేలాగా పుణ్యం, పాపం రావు అన్నది శాస్త్రం. ఎంత భక్తితో చేశావు, ఎంతటి జ్ఞానంతో చేశావు, ఎంత అనుసంధానంతో చేశావన్నదాన్ని బట్టి, పుణ్యం. అలానే పాపకర్మ విషయంలో కూడా. ప్రజాస్వామ్యయుగం వచ్చాక, అందరూ సమానమనీ, జీవులందరూ మోక్షయోగ్యులనీ, అందరూ భగవత్స్వరూపులనీ, భగవంతునికీ జీవునికీ తేడా లేదనీ, ఏకమని చెబుతుంటారు. శాస్త్రం త్రివిధ జీవుల గురించి నిష్కర్షగా చెబుతుంది. సాత్విక, రాజస, తామస జీవులు- స్వభావసిద్ధంగా ఆ జీవులు ఆ కోవకు చెందినవారే.

ఈ విషయంలో సందేహాలు రావడానికి ఇంకొక కారణం ఈ జీవులనందరినీ భగవంతుడే సృష్టించాడని వాదించే వారున్నారు. అలా భగవంతుడే సృష్టిస్తే కొందరిని సాత్వికులుగానూ, కొందరిని రాజసులుగానూ, తామసులుగాను ఎందుకు సృష్టిస్తాడు? అందరినీ సమానంగా సృష్టించాలి కదా? లేకపోతే ఆయనకు పక్షపాత బుద్ధి అన్న నైరుణ్య నైషమ్య దోషాలున్నట్లు అవుతుంది కదా. భగవంతుడు ఈ జీవులను సృష్టించలేదని కృష్ణుడుగా ఆయనే గీతలో అర్జునుడికి చెప్పారు కదా, నీవు నేనూ అనాదిగా వున్నాం' అని. ...అలా భగవంతుడూ జీవుడూ అనాదిగా వున్నారు.

ముద్దు కృష్ణమనాయుడు మృతి పట్ల దాడి సంతాపం

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్:
ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ప్రధాన అనుచరుడు, మాజీ మంత్రి గాలి ముద్దుకృష్ణంనాయుడు మృతి పట్ల మాజీ మంత్రి దాడి వీరభద్రరావు సంతాపం వ్యక్తం చేశారు. ఏ పార్టీలో ఉన్నా రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పట్ల నిష్కళంగా మాట్లాడేవారని చెప్పారు.. అధికార పార్టీలోఉన్నప్పటికీ ప్రభుత్వ వైఫల్యాలను విమర్శించే ధైర్యం ఆయన సొంతమన్నారు.విద్యాశాఖమంత్రిగా, విద్యారంగంలో అనేక సంస్కరణలు ఎన్టీఆర్ హయాంలో ప్రవేశపెట్టారని చెప్పారు.

కేంద్రం విధానాలు రైతుకు అనుగుణంగా మారాలి

మాజీ మంత్రి దాడి



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఉభయ కమ్యూనిస్టుపార్టీలు తలపెట్టిన బంద్‌కు సంఘీభావం తెలియజేస్తూ అనకాపల్లి వ్యవసాయదార్ల సంఘం కార్యవర్గం తీర్మానించింది. బుధవారం వ్యవసాయదార్ల సంఘం భవనంలో జరిగిన సమావేశంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ రైతులకు ప్రత్యేకించి రైతు సంక్షేమం కోసం పంటల మద్దతు ధరను పెంచుతామని అనడమే తప్ప ఆచరణలో ఎటువంటి ప్రతిపాదనలు, నిధులు గాని కేటాయించలేదన్నారు. నాబార్డు నుంచి రుణం తీసుకొని పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం బడ్జెట్‌లో దాని ప్రస్తావన తీసుకురాలేదన్నారు. రైతులు వ్యవసాయ నిమిత్తం ప్రోత్సాహకరంగా కొంత మొత్తంను నగదుగా చెల్లించాలని ఆయా శాఖలు ప్రభుత్వానికి సూచించినప్పటికీ దానిపై ఏ విధమైన నిర్ణయాలను పొందుపరచలదన్నారు. డీఏపీ ధరను అమాంతంగా 50 కేజీల బస్తాకు 134 రూపాయలకు పెంచారని చెప్పారు. కాంప్లెక్స్ ఎరువులు బస్తాకు 120 రూపాయలు ఆర్థికభారం రైతులపై మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చడానికి కేంద్ర ప్రభుత్వం రైతులకు మొండి చెయ్యి చూపడం అన్యాయమన్నారు. ఎరువుల సబ్సిడీని కంపెనీలకు ఇవ్వడం వలన వేలాది కోట్లాది రూపాయలు దుర్వినియోగం జరుగుతోందని ఆరోపించారు. రైతులకు నేరుగా సబ్సిడీని చెల్లిస్తామని గత మూడు సంవత్సరాల నుంచి చెప్పడమే తప్ప ప్రభుత్వం ఈనాటికి అమలు చేయలేదన్నారు. పైగా కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతుంది. కేంద్ర ప్రభుత్వం రైతులకు అనుగుణంగా తమ విధానాలను మార్చుకోవాలని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు కొణతాల శ్రీనివాసరావు, కార్యదర్శి విల్లూరి రాము, సహాయ కార్యదర్శులు భీశెట్టి కృష్ణ అప్పారావు, కర్రి బలరామస్వామి, కొణతాల శ్రీనివాసరావు, కర్రి వెంకట సూర్యనారాయణ, కర్రి వెంకట సత్యనారాయణ, కర్రి గుణ, కాండ్రేగుల విశ్వేశ్వరరావు, సరిసా ధర్మా, కర్రి శివుడు, బొద్దేడ అప్పలనాయుడు, కె. ఈశ్వరరావు, కె.అప్పలనాయుడు, ఆదారి గోవింద, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రబంద్‌కు విద్యార్థి, యువజన సంఘాల మద్దతు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
వామపక్షాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించనున్న రాష్ట్రబంద్‌కు విద్యార్థి యువజన సంఘాలు మద్దతిస్తున్నట్లు అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) మండల కార్యదర్శి దొక్కరి హరీష్ తెలిపారు. కోడుగంటి గోవిందరావు భవనంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏపీకి మొండిచేయి చూపించిందని విమర్శించారు. ఈసారైనా ఎక్కువ నిధులు వస్తాయని రాష్ట్ర ప్రజలు ఎదురుచూశారని అందరి అంచనాలు తలకిందులుగా చేసిందన్నారు. విద్యార్థి రంగం తీవ్ర అన్యాయం జరిగిందని ,బంద్‌కు అన్ని విద్యాసంస్థలు, కాలేజీలు సహకరించాలని ఆయన కోరారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) జిల్లా సహాయ కార్యదర్శి వియ్యపు రాజు మాట్లాడుతూ మోదీ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో యువతకు అన్యాయం జరిగిందన్నారు. వామపక్షాలు చేస్తున్న బంద్‌లో అన్ని వర్గాల ప్రజలు, యువజన విద్యార్థి సంఘాలు అధికసంఖ్యలో పాల్గొని బీజేపీ, టీడీపీకి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ. లక్ష్మణరావు, సంతు, ధనాజీ, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రబంద్‌కు కార్మిక, ప్రజా సంఘాలు మద్దతు..

రాష్ట్ర వ్యాప్తంగా గురువారం జరిగే రాష్ట్రబంద్‌కు ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు మద్దతు తెలిపాయి. స్థానిక కోడుగంటి గోవిందరావు భవనంలో ఏఐటీయూసీ సమితి సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వై.ఎస్.భద్రం, జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం 18వేలు, ఇఎస్ఐ, పీఎఫ్ హామీలను కడప స్టీల్ ఫ్యాక్టరీ అంశాలను కేంద్రం విస్మరించిందన్నారు. ఐదు కోట్ల మంది ఆంధ్రులకు ద్రోహం చేసేలా కేంద్రం బడ్జెట్ ఉందని అది కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగాను,కార్మికసంఘాలకు నష్టం చేకూరే దిశగా ఉందని విమర్శించారు. నిమ్మకాయల నర్సింహమూర్తి అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు చెవ్వేటి అప్పారావు, సూరిబాబు, వాసు, గోవింద్, అప్పారావు, జగదీష్, సింహాచలం, చిన్నంరాజు, నాగరాజు, నాయుడు, సూర్యారావు, శ్రీనివాస్, తలుపులునాయుడు పాల్గొన్నారు.

రాష్ట్రబంద్‌కు బీఎస్పీ మద్దతు....

ఈ రాష్ట్రానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన అన్యాయంపై గురువారం అఖిలపక్షాలు ఇచ్చిన బంద్‌కు బీఎస్పీ నుంచి తమ సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నామని అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి సూదికొండ మాణిక్యాలరావు అన్నారు. ఈ బంద్‌కు పట్టణ ప్రజలంతా సహకరించాలని కోరారు.

అన్నివర్గాల మద్దతు అవసరం



డైట్ కరస్పాండెంట్ దాడి రత్నాకర్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
గురువారం మిత్రపక్షాలు రాష్ట్ర బంద్‌కు ఇచ్చిన పిలుపుమేరకు దాడి విద్యా సంస్థలను మూసివేయడం జరుగుతుందని డైట్ కరస్పాండెంట్ దాడి రత్నాకర్ అన్నారు. తెలుగు ప్రజలంతా పార్టీలకు అతీతంగా ఈ బంద్‌కు మద్దతు ఇచ్చి నిరసన తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికార పార్టీ టీడీపీ నాయకులు కూడా ఈ బంద్‌కు మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని, తద్వారా వారి నిరసనను కేంద్రానికి తెలియజేయాలని రత్నాకర్ కోరారు.

బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు



కడిమిశెట్టి రాంజీ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అఖిలపక్ష పార్టీలు గురువారం జరగనున్న బంద్‌కు కాంగ్రెస్ పార్టీ తమ సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ బంద్‌లో పాల్గొంటున్నామని కాంగ్రెస్ పార్ట సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ చైర్మన్ కడిమిశెట్టి రాంజీ, ఐఆర్ గంగాధర్, కోరిబిల్లి పరి, ఎగ్గాడ భాస్కరరావులు తెలిపారు. రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు అనకాపల్లిలో జరగు బంద్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎన్నికల ముందు విశాఖకు రైల్వేజోన్ ఇస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచి గద్దెనెక్కిన మోదీకి వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని రాంజీ అన్నారు.

షీలానగర్‌లో రోడ్డు ప్రమాదం

గాజువాక : న్యూస్ లీడర్
జీవియంసి పరిధి 65వ వార్డు షీలానగర్ జాతీయరహదారిపై బుధవారం ఉదయం సుమారు 12 గంటల ప్రాంతంలో రోడ్డు ప్రమాధం జరిగింది. ఈ ప్రమాధంలో ద్విచక్రవాహనంపై వెలుతున్న ఇద్దరికి తీవ్రగాయాలు కావడంతో వీరిని వైద్యం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వెనక కూర్చున్న వ్యక్తికి రెండుకాళ్ళూ నుజ్జు నుజ్జు కాబడ్డాయి. వెనకనుండి అతివేగంగా వచ్చిన సిమెంట్ మిక్సింగ్ లారీ ద్విచక్రవాహనంపై వెలుతున్న వీరిని బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాధం సంభవించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలియజేస్తున్నారు. జరిగిన రోడ్డు ప్రమాధంపై ట్రాఫిక్ పోలీసులు ప్రమాధంలో తీవ్రగాయాలు కాబడిన వారి వివరాలు సేకరిస్తున్నారు.



ప్రమాధానికి కారణమైన లారీని స్వాదీనం చేసుకోని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొన్నారు. ప్రమాదానికి గల కారణాలు పూర్తిగా తెలియాల్సి ఉంది.

పరీక్షా కేంద్రం ఎత్తివేతపై ఆందోళన

తహశీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించిన విద్యార్థులు

అనంతగిరి, న్యూస్‌లీడర్:
అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్ పరీక్షా కేంద్రం ఎత్తివేతపై కళాశాల విద్యార్థులు బుధవారం ఎస్ ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.కళాశాల నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేశారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. పరీక్ష కేంద్రాన్ని రద్దు చేసి అరకులోయ లో ఇక్కడ విద్యార్థులు పరీక్ష రాయాలంటే ఎలా అని విద్యార్థులు ప్రశ్నించారు. ఉన్నతాధికారులు స్పందించి స్పష్టమైన హామీ ఇవ్వకుంటే ఆందోళన విరమించమని విద్యార్థులు స్పష్టం చేసారు. అనుమతి లేకుండా ఆందోళన చేయడంపై ఎస్ ఐ వెంకన్న అభ్యంతరం వ్యక్తం చేశారు. ఐతే తమ సమస్యను శాంతియుతంగా వెల్లడిస్తామని ఎస్ ఎఫ్ ఐ ప్రతినిధులు చెప్పారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ గంగరాజు, గిరిజన సంఘము నాయకులు మోసియా,నాగులు,రాజు, టీడీపీ నాయకులు అప్పారావు, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు. డీ టీ మురళి కి వినతిపత్రం సమర్పించారు



ఇళ్ల నిర్మాణం కొరకు స్థల పరిశీలన



ఎన్ఏడి, న్యూస్‌లీడర్:
స్థానిక జీవీఎంసీ 43 వార్డులో ఇళ్ల నిర్మాణం కొరకు స్థల పరిశీలన కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ టిట్‌కో వారి ఆధ్వర్యంలో నిర్మించనటువంటి ఈ నిర్మాణ పనులు టాటా గ్రూప్ సంస్థ వారు ఈ ఇళ్ల నిర్మాణ పనులు చేస్తారని జీవీఎంసీ జోన్ 4 జోనల్ కమిషనర్ రమణమూర్తి తెలిపారు. పైడిమాంబకాలనీలో 96 ఇళ్లు, రాజీవ్‌కాలనీలో 205 ఇళ్లు, ముత్యమాంబ కాలనీ 68 ఇళ్లు ఇది నిర్మాణం చేయనున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించి మరో వారం రోజుల్లోగా నిర్మాణ ప్రక్రియ ప్రారంభం కానున్నదని ఈలోగా కాలనీలో ఇల్లు కాళీ చేస్తే నిర్మాణ పనులు ప్రాంరభమవుతాయని జోనల్ కమిషనర్ తెలిపారు. టౌన్ ప్లానింగ్ ఏసీపీ జోన్ 4 రాజేశ్వరావు, టాటా గ్రూప్ సంస్థ ప్రతినిధులు, వార్డు టిడిపి అధ్యక్షుడు శరగడం రాజశేఖర్, శరగడం రంజిత్ కుమార్, జన్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వామపక్షాల బంద్‌కు వైసీపీ పూర్తి మద్దతు తిప్పల నాగిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న నాగిరెడ్డి

గాజువాక : న్యూస్‌లీడర్
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు చేస్తున్న అన్యాయాలపై వామపక్షాలు ఈనెల 8వ తేదీన నిర్వహించనున్న రాష్ట్ర బంధ్‌కు వైసిపి పూర్తిస్థాయిలో మద్దతు ఉంటుందని వైయస్‌ఆర్‌సిపి గాజువాక సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి తెలిపారు.కార్యక్రమంలో భాగంగా బుధవారం గాజువాక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పలు అంశాలపై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో మీనవేషాలు లెక్కిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి నిధులు రాబట్టడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ పాపం ఎంత ఉందో అంతకన్నా ఎక్కువగా బిజెపి పాపం ఉందని తెలిపారు. అప్పటి ప్రతిపక్షంలో ఉన్న బిజెపి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి 10 ఏళ్ళు ప్రత్యేక హెూదా కావాలని వెంకయ్యనాయుడు పట్టుబట్టిన అంశాన్ని మరిచారని తెలిపారు. ఇప్పుడు అధికారంలోకి రాగానే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా అనేది అంతప్రాముఖ్యమైన అంశంకాదని మాటలగారడితో ప్రజలను మోసం చేసారని తెలిపారు. నాలుగు సంవత్సరాలు కాలయాపన చేసి చివరి బడ్జెట్‌లో కూడా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికిని మొండి చెయ్యి చూపారని తెలిపారు. తమ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి ముందునుండి రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఉండాలని వారిస్తూ వచ్చారని గుర్తు చేసారు. వామపక్షాల మద్దతుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని, వ్యాపార, వాణిజ్య, ఉద్యోగులు, పాఠశాలలు పూర్తి స్థాయిలో మద్దతు తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, పల్లా చినతల్లి, రాజానరామారావు, వివిధ వార్డులకు చెందిన నాయకులు, బూత్ కమిటీల సభ్యులు పాల్గోన్నారు.

వార్డు సమస్యలు ఎమ్మెల్యే బండారుకు ఇప్పుడు గుర్తుకొచ్చాయా..

పూర్ణానందశర్మ సూటి ప్రశ్న

గాజువాక : న్యూస్ లీడర్
గత నాలుగేళ్ళ నుండి 66వ వార్డు సమస్యలు పట్టించుకోని పెందుర్తి శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తికి ఇప్పుడు వార్డులో ఉన్న సమస్యలు గుర్తుకురావడం చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు రావని తెలిసి కొత్త నాటకాలకు తెరతీసారని వార్డు వైసిపి అధ్యక్షులు పూర్ణానందశర్మ(పూర్ణ) తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వార్డు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే బండారుపై విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యేగా బండారు ఎన్నిక కాబడి నాలుగు సంవత్సరాలు పూర్తి కాబడిందని ఏరోజూ వార్డులో పర్యటనలు చేయని బండారు కొత్తగా అదికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులపై రివ్యూ చేయడం ఆచ్చార్యాన్ని కలిగిస్తుందని తెలిపారు. నాలుగేళ్ళుగా జీవియంసి అధికారుల చుట్టూ తిరిగి తామంతా అభివృద్ధి పనులు చేయించుకొంటున్నామని తెలిపారు. ప్రజల పక్షాన వైఎస్ఆర్‌సిపి నిలబడి పోరాటాలు చేసిందని తెలిపారు. లంకెలపాలెం, గోల్లపాలెం, గంగిరెడ్లకాలనీ, శ్రీరామ్‌నగర్ కాలనీ, మర్రిపాలెం కాలనీ, మంత్రి పాలెం, తదితర కాలనీల్లో విధిలైట్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోన్నారని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న పూర్ణానందశర్మ

త్రాగునీటి సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి ఎన్నిమార్లు పెట్టినా నాలుగేళ్ళ పట్టనట్లు వ్యవహరించారని తెలిపారు. అంగన్వాడీ భవనం పూర్తిగా శిధిలావస్థలో ఉందని గుర్తు చేసారు. లంకెలపాలెం ప్రాధమిక వైద్యకేంద్రం పూర్తిగా విధిలావస్థలో ఉందని మాజీఎంపిటిసి సుందరపు అప్పారావు తెలిపారు. ఫ్లైఓవర్ బ్రిడ్జిపై విధ్యుత్ లైట్లు ఏర్పాటు చెయ్యాలని వార్డు పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిపై దృష్టిపెట్టని బండారు జరుగుతున్న అబివృద్ధిపనులపై దృష్టి సారించడం చూస్తుంటే ప్రజలు సాధించుకొన్న వాటిని ఆయనే సాదించి పెట్టినట్లు వార్తలు రాయించుకోవడానికేనని వార్డు ప్రజలకు అర్ధమైందని తెలిపారు. ఎమ్మెల్యేగా బండారు పూర్తి స్థాయిలో విఫలమైయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పలరాజు, సురేష్, గంజి సురేష్, నర్సింగరావు, తదితరులు పాల్గోన్నారు.



నిత్యాన్నదానానికి విరాళం

హైదరాబాద్‌కు చెందిన సీహెచ్‌నాగేస్వరరావు, సింహాద్రి అప్పన్న నిత్య అన్నదానానికి లక్ష రూపాయల విరాళాన్ని అన్నదానం ఏఈఓ రాఘవకుమార్ అందజేశారు. వారి అన్నదానం బాండ్ ని అందజేసి, స్వామివారి, దర్శనం ప్రసాదాన్ని కాల్పించారు అదికారులు.
-సింహాచలం, న్యూస్‌లీడర్

డీకే ఫౌండేషన్ సేవలు అమోఘం

గోపాలపట్నం, న్యూస్‌లీడర్:



డీకే ఫౌండేషన్ సేవలు 66వ వార్డు గోపాలపట్నంలో అమోఘంగా పనిచేస్తుంది. 66వ వార్డు వైకాపా అధ్యక్షుడు దొడ్డి కిరణ్ చైర్మన్‌గా పేద బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచి మంచి పేరు తెచ్చుకున్నారు. పేదలు కష్టాల్లో వెంటనే అక్కడికి చేరుకుని పార్టీకతీతంగా ఆర్థిక సహాయంతోపాటు వారికి కావాలసినవన్నీ సమకూర్చి డీకే ఫౌండేషన్ ప్రతిష్టను పెంచిన దొడ్డి కిరణ్‌కు ఇక్కడ బ్రహ్మరథ పడుతున్నారు.సింహాద్రి అప్పనకు 32 తులాల విలువైన లక్ష్మి హృదయ హారాన్ని అందజేశారు. డీకే ఫౌండేషన్ సేవలు మరింత పెంచి పేదలకు అండగా ఉంటానని చైర్మన్ అన్నారు.

గోడ పత్రిక ఆవిష్కరణ



మల్కపురం: న్యూస్‌లీడర్: జీవీఎంసి 49వార్డు మల్కపురం గ్రామమండలి సిపిఐ కార్యలయంలో బుధవారం గోడ పత్రికలను, సత్యాంజనేయ ఆవిష్కరించారు. బడ్జెట్‌తో ఆంధ్రకు అన్యాయం, విశాఖ రైల్వే జోన్‌పై 8 జరగబోయిన రాష్ట్ర బంద్, కార్మిలకు కనీస వేతనం 18 వేలు చేయలేదు, ఇన్‌కంటేక్స్ పరిమిత పెంచలేదు, పెట్రోల్, డీజిల్‌ను జి.స్.టి పరిధిలోకి తేలేదని, సీపీఐ నగర కార్యదర్శి సత్యాంజనేయ అన్నారు. ఈ కార్యక్రమంలో జి.రాంబాబు, కనకరాజు, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

12 నుంచి స్వచ్ఛ సర్వేక్షణ బృందం పర్యటన

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్:
ఈ నెల 12 నుంచి జీవీఎంసీ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షణ బృందం పర్యటించడం జరుగుతుందని జోనల్ కమిషనర్ షేక్ సుభాని తెలిపారు. బుధవారం ఇందుకు గాను చీఫ్ మెడికల్ ఆఫీసర్ హేమంత్ పట్టణంలో శానిటేషన్ నిర్వహణ, కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్వహణ ఏ విధంగా ఉంది అనే దానిపై పర్యటించారు. స్వచ్ఛ సర్వేక్షణ, పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణపై స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ వెంకటేశ్వరరావు, తిరుపతిరావు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేయాలి

గొలగాం పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బొద్దపు చంద్రరావు



పిల్లలకు రాగిజావ అందజేస్తున్న దృశ్యం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తే ఆరోగ్యవంతంగా ఉంటారని గొలగాం పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బొద్దపు చంద్రరావు అన్నారు. మండలంలో గొలగాం పాఠశాలలో ఎస్ఎంసీ సభ్యులు తల్లిదండ్రుల సహకారంతో పిల్లలకు పౌష్టికాహారం అందించే కార్యక్రమం బుధవారం జరిగింది. రాగి జావ ప్రతిరోజు పిల్లలకు అందజేయాలని ఎస్ఎంసీ సభ్యులు, తల్లిదండ్రులు సమావేశంలో తీర్మానించారు. పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ బొద్దపు చంద్రరావు ఒక బెల్లం దిమ్మ, పదికేజీలు రాగిపిండిని పాఠశాలకు వితరణ చేశారు. అలాగే ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు రాగిజావను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కాండ్రేగుల సత్యనా రాయణ (ఎస్ఎఫ్ఐ), ఆర్.అప్పలరాజు, ఎస్ఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతికి కృషి

- ఎస్సీల సంక్షేమానికి పాటుపడుతున్న చంద్రబాబుకు అండగా నిలవాలి
- శరగడం రాజశేఖర్



ఎన్ఏడి, న్యూస్‌లీడర్:
రాష్ట్రంలో దళితుల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నది ఒక్క తెదేపా మాత్రమేనని స్థానిక జీవీఎంసీ 43 వార్డ్ టీడీపీ అధ్యక్షుడు శరగడం రాజశేఖర్ తెలిపారు. ఈ మేరకు వార్డులో ముత్యమాంబ కాలనీ ప్రాంతంలో చంద్రన్న ముందడుగు దళిత తేజం తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఆయన వార్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. అనంతరం తెలుగు దేశం పార్టీ జెండాను స్థానిక దళితుల కరతాసుల మధ్య ఎగురవేసారు. అనంతరం దళితులను కలిసి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశాన్ని కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్ళు పాలించినా దళితులను ఓటు బ్యాంకుగానే చూసిందన్నారు. తెదేపా ప్రభుత్వం మాత్రం ఎస్సీలను అభివృద్ధి చేయటమే లక్ష్యంగా పని చేస్తుందని చెప్పారు. దళితుల పక్షపాతిగా తెదేపా పని చేస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఎస్సీ ఉప ప్రణాళిక నిధులు రూ.22 వేల కోట్లను దారి మళ్లిస్తే.. తెదేపా ప్రభుత్వం రూ.28 వేల కోట్లను ఖర్చు చేసిందని వెల్లడించారు. దళిత వాడల్లో 5300 సీసీ రోడ్లు, డ్రెయినేజీలను రూ.1380 కోట్లతో నిర్మించామన్నారు. కాంగ్రెస్ హయాంలో నిలిపివేసిన పథకాలను పునరుద్ధరించి 2017-18లో రూ.2034 కోట్ల రుణాలను పంపిణీ చేశామని వివరించారు. ఎస్సీల అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వములో పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యుడు పి.గణబాబు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ అధ్యక్షుడు వై.రాము, శరగడం రంజిత్ కుమార్, ఆర్.జోగినాయుడు పాల్గొన్నారు.

టౌన్‌లెవల్ ఫెడరేషన్ ఎన్నిక



ఎన్ఏడి, న్యూస్‌లీడర్:
డ్వాక్రా గ్రూప్‌లకు సంబంధించి టౌన్‌లెవల్‌పెడరేషన్ ఎన్నికలు జీవీఎంసి 38వ వార్డు పరిధి అల్లూరి సీతా రామరాజు నగర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. ఈమేరకు స్థానిక జీవీఎంసీ 37, 38, 39, 40వ వార్డులకు సంబంధించి టి.ఎల్.ఎఫ్ సభ్యుల ఎంపికకు నిర్వహించిన ఓటింగ్‌లో డ్వాక్రా గ్రూప్‌ల ద్వారా ఎంపిక కాబడిన 47మంది ఎస్.ఎల్.ఎఫ్ సభ్యులు పాల్గొని టి.ఎల్.ఎఫ్ సభ్యులను ఎన్నుకున్నారు. ఈమేరకు టి.ఎల్.ఎఫ్ అధ్యక్షురాలిగా 37వ వార్డుకు సంబంధించి కృష్ణవేణి, ఉపాధ్యక్షురాలిగా 40వ వార్డుకు సంబంధించి పద్మలత, కార్యదర్శిగా 39వ వార్డుకు సంబంధించి పైడి పుణ్యవతి, సహాయక కార్యదర్శిగా 39వ వార్డుకు సంబంధించి ఎం.సుగుణ, కోశాదికారిగా 38వ వార్డుకు సంబంధించి టి.సుజాత ఎంపికయ్యారు. కార్యక్రమాన్ని జివిఎంసి జోన్ -4 ఎ.పి.డి. చిట్టి బాబు, సిడివో రాజశేఖర్, పర్యవేక్షించారు.

గౌరీ పరమేశ్వరుల ఉత్సవ పోస్టర్ విడుదల



గోపాలపట్నం, న్యూస్‌లీడర్:
గౌరీ పరమేశ్వర్ల అనుపు మహోత్సవ పోస్టర్‌ను ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు విడుదల చేశారు. గోపాలపట్నం 66వ వార్డు కొత్తపాలెంలో 10వ తేదీ శనివారం జరుగు ఉత్సవం ఏర్పాట్లకు గౌరీ సేవా సంఘం ఎమ్మెల్యే గణబాబును ఆహ్వానించి గోడపత్రికను విడుదల చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌరీ పరమేశ్వర్ల ఉత్సవం అంగరంగ వైభవంగా ప్రతి ఏటా నిర్వహించడంతో గ్రామ కమిటీని అభినందించారు. ఇలాంటి ఉత్సవాలు జరగడం వలన గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ కమిటీ పాల్గొన్నారు.

సీపీఎం కార్యాలయంలో వామ పక్షాల సమావేశం

మల్కపురం: జీవీఎంసి 48 వార్డు మల్కపురం వెంకన్నపాలెం ఉన్న సిపిఎం కార్యలయంలో కేంద్ర బడ్జెట్‌తో ఆంధ్రకు అన్యాయం మరియు విశాఖ రైల్వే జోన్ పై 8 జరగబోయిన రాష్ట్ర బంద్ వామ పక్షాలు, ప్రజలు, పాల్గొని బంద్‌ను జయప్రదం చేయాలి బుధవారం జోగు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి సత్యంజనేయ, సిపిఎం మల్కపురం జోన్ కార్యదర్శి లక్ష్మణ్‌రావు, పెంటావు, సిపిఐ రాంబాబు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్ ఉత్తరాంధ్ర జోన్
విశాఖపట్నం
గురువారం 8-2-2018

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : కనకమహాలక్ష్మి అమ్మవారికి 108 స్వర్ణ పుష్పాలతో అష్టదళ పద్మారాధన పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉభయ దాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అష్టదళ పద్మారాధనపూజా కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తులు ముందుగా రూ.1.116లు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవలని ఆలయ కార్యనిర్వాహణాధికారి జ్యోతిమాధవి తెలిపారు.

జనసేన నేత వైఖరిపై నిరసన



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న ఆదివాసీ విద్యార్థి సంఘం నేతలు

విశాకపట్నం, న్యూస్‌లీడర్ బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని ఆదివాసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఎంవీపీ కాలనీలో నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆదివాసి సంఘం అధ్యక్షుడు డాక్టర్ మధు మాట్లాడుతు జనసేన నేత పవన్‌కళ్యాణ్ ఈ విషయంలో కావాలనే రాజకీయులు చేస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీల పట్ల తన వైఖరి మార్చుకోపోతే 21న పవన్‌కళ్యాణ్ శ్రీకాకుళం పర్యటనలో తీవ్ర పరినామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌రాజు, విద్యార్థులు వనిత, నీలవేణి, నాగమణి, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : టూటౌన్ సీఐ రమణ



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ రమణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : వాహనచోదకులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని టూటౌన్ సీఐ జీవీ రమణ కోరారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా 29వ వార్డులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్లక్ష్యం కారణంగా అధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం, శిక్షణ లేకుండా వాహనాలు నడపడం, కాలంచెల్లిన వాహనాలు నడపడం వలనే అనేక ప్రమాదాలకు కారణమౌతుందని ఆయన అన్నారు. ప్రమాదాల బారిన పడి మృతిచెందిన వారిలో అధిక శాతం కుటుంబ పెద్దలు, పోషకులు, చేతికి అందివచ్చిన వారు వుంటున్నారని ఆయన అన్నారు, ఈస్ట్ జోన్‌ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ రోడ్డు దాటేటప్పుడు ఇరువైపులా చూసుకుని జీబ్రా గుర్తు వున్నచోట మాత్రమే రోడ్డు దాటాలని సూచించారు, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని అలా ఇస్తే వాహన చట్ట ప్రకారం వాహన యజమానికి జైలుశిక్ష విధించే అవకాసం వుందన్నారు. మద్యం తాగి వాహనం నడిపితే లైసెన్స్ రద్దుతో పాటు జరిమాన, జైలుశిక్ష తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు బొడ్డు అప్పారావు, పాడి కృష్ణ, ఉమ్మిడి నాగరాజు, జి.తాతారావు, వాడమొదల అచ్చిబాబు, వంక ధనరాజు కొబ్బరితోట ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ దామోదరరావు, శాంతిభద్రతల ఎస్ఐలు రామారావు, మహేష్ పాల్గొన్నారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలతో కూడిన ప్లకార్డులతో స్థానిక యువకులు ప్రదర్శన నిర్వహించారు

మినీ కాంపాక్ట్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : జోన్-2 లో 5 మినీ కంపాక్ట్స్, 1 బాబ్‌క్యాట్ లను (88 లక్షలు) వెలగపూడి రామకృష్ణ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ నల్లనయ్య, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్స్, కాళ్ళ శంకర్, మల్ల అప్పలరాజు, బొట్టా వెంకటరమణ, బైరెడ్డి పోతనరెడ్డి, గోలగాని పోలరావు, పీతల అమరేంద్ర, ఉమ్మిడి దాసు పాల్గొన్నారు

అవమానం భరించలేక వ్యక్తి ఆత్మహత్య



నరసన్నపేట,న్యూస్‌లీడర్ మండలం గోపాలపెంట గ్రామానికి చెందిన చిట్టి. పాపారావు (45)పురుగులు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డా డు.పా పారావు సోమవారం ఇంటి నుండి వెళ్లిన రాకపోవ డంతో మృతి భార్య పోలీసులకు ఫిర్యదు చేసింది మధ్యాహనం గం.1.00 సమయంలో గ్రామం సమీపంలో ఉన్న చిట్టి వెం కటప్పదు జీడి తోటలో శవమై కన్పించింది. సంఘటన స్థాలంకు సిఐ పైడపునాయుడు, ఎస్సై జి నారాయణ స్వామి చేరుకొని వివరాలు సేకరించారు. పాపారావు ఇసుక ర్యాంపులో గతంలో వెలుగు ఆఫీస్ ఆధ్వర్యంలో సూపర్‌వైజర్‌గా పని చేసా దని,పోదుపు సభ్యులు కు ఇవ్వవలసిన కమీషన్ ఇవ్వలేదని జన్మభూమి గ్రామసభలో పొదుపు సంఘ సభ్యులు పాపారావును నిలదీయడంతో అవమానం పరిచారని ఉద్దేశ్యంతో పాపారావు అవమానం భరించలేక పురుగులు మందు తీసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టుసూసైడ్ నోటురాసి తన వద్దపెట్టుకున్నాడు ఆసూసైడ్‌నోటు ఆధారంగా పోలీసులు కేసు నామోదు చేసారు.భార్య లక్ష్మీ,ఇద్దరు బాబులు పాపారావుకు ఉన్నారు. ఎస్సై కేసు నామోదు చేసి శవ పంచానామ అనంతరం పోస్టుమార్టంకు పంపించినట్లు ఆయన తెలిపారు.

వామపక్షాల బంద్‌కు వైఎస్ఆర్ సీపీ మద్దతు : మళ్ళ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మళ్ళ విజయప్రసాద్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రాష్ట్ర విభజన చట్టంలోని హామీల అమలు కోసం ఈ నెల 8న వామపక్షాలు చేపట్టనున్న రాష్ట్ర బంద్‌కు వైఎస్‌ఆర్‌సీపీ మద్దతు వుంటుందని ఆపార్టీ నగర అధ్యక్షుడు మళ్ళ విజయప్రసాద్ తెలిపారు. సీతమ్మధారలోని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు బంద్ మద్దతు ఇస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు, అనకాపల్లి పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్, పార్టీ సమన్వయ కర్త వంశీకృష్ణ శ్రీనివాస్, తిప్పల నాగిరెడ్డి, సత్తిరామకృష్ణారెడ్డి, కోలా గురువులు, పసుపులేటి ఉషాకిరణ్, జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు పింఛన్ల పంపిణీ



పింఛను అందజేస్తున్న వార్డు అధ్యక్షుడు గంకల అప్పారావు

కంచరపాలెం,న్యూస్‌లీడర్: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్‌లు అర్హులందరికీ చేరేవిధంగా కృషి చేస్తున్నామని టీడీపీ 37వ వార్డు అధ్యక్షుడు గంకల అప్పారావు అన్నారు. ఇందిరానగర్ 1 గ్రామం కమ్యూనిటీ హాల్‌లో వృద్ధులకు, వికలాంగులకు, వితంతవులకు గంకల అప్పారావు చేతులు మీదుగా పంపణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అందిస్తున్న ఫలాలను అందిపుచ్చుకోవాలన్నారు. అందుకునే విషయంలో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలియజేశారు.

ఘనంగా కృష్ణభగవాన్ ఆలయ వార్షికోత్సవం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విశాఖ దక్షిణ నియోజక వర్గం 27వ వార్డులో గల గొల్లల పాలెం సౌత్‌జైల్ రోడ్డులో వెలసిన శ్రీకృష్ణభగవాన్ ఆలయ 4వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ వార్డు అధ్యక్షుడు బత్తిన నాగరాజు పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ అభివృద్ధికి పాటుపడుతున్న వారికి ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జోగవెంకట్రావు, పల్లా రామకృష్ణ, సారిపల్లి నాగేశ్వరరావు, జోగ ధర్మారావు, సారిపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

గోమాతను జాతి మాతగా ప్రకటించాలి : లోగిశ



గోమాతకు పూజలు చేస్తున్న దృశ్యం

విజయనగరం, న్యూస్‌లీడర్ : స్థానిక కొత్తపేట గొల్లవీధిలో గల పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో జరిగిన గోమాత ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ గో సంరక్షణ సమఖ్య రాష్ట్ర ప్రెసిడెంట్ లోగిశ రామకృష్ణ మాట్లాడుతూ భారత సంస్కృతి, సాంప్రదాయాలకు నిదర్శనమైన గోమాతను జాతిమాతగా ప్రకటించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కేదారి శెట్టి వెంకటరమ సత్యనారాయణ మూర్తి, రమణమ్మ, పార్వతి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు చోరీ

పార్వతీపురం, న్యూస్‌లీడర్ : పట్టణంలోని ఐదో వార్డులో ఓ వృద్ధురాలి మెడలో గుర్తుతెలియని వ్యక్తి బంగారం గొలుసు అపహరించుకుపోయిన సంఘటన చోటుచేసుకుంది. పట్టణంలోని ఐదో వార్డు నెయ్యిల వీధిలో గెంబలి అన్నపూర్ణమ్మ ఇంటి ముందు పువ్వులు కోస్తుండగా గుర్తుతెలియని వ్యక్తి ఆమె మెడలో ఉన్న సుమారు ఐదు తులాల బంగారం గొలుసు తెంపుకొని పరారయ్యాడు. వెంటనే ఆమె చుట్టుపక్కల వారిని పిలిచి రోధించింది. ఈ విషయంపై పట్టణ ఎస్ఐ ఎ.పైడిరాజును వివరాల అడుగ్గా తమ దృష్టికి వచ్చిందని, సిబ్బందిని పంపించి దర్యాప్తు చేపడుతున్నామని తెలిపారు.

చెట్టుపై నుంచి పడిన వ్యక్తికి తీవ్ర గాయాలు

గజపతినగరం, న్యూస్‌లీడర్ : తాటి చెట్టుపై నుంచి జారిపడిన సంఘటనలో గీత కార్మికుడు తీవ్రంగా గాయపడిన సంఘటన చోటు చేసుకుంది. మండలంలోని గంగచోళ్లపెంటకు చెందిన జి.పైడిరాజు తాటిచెట్టు కల్లు సేకరించే నిమిత్తం పట్రువాడలోని తాటిచెట్లు నుంచి కల్లు సేకరించే క్రమంలో ప్రమాదవశాత్తూ చేజారిన సంఘటనలో పైడిరాజు రెండు చేతులు పూర్తిగా విరిగిపోయిన సంఘటన చోటు చేసుకుంది. పైడిరాజు కల్లు సేకరించేందుకు గానూ చెట్టుపైకి వెళ్లే క్రమంలో అదుపు తప్పి ఒక్కసారిగా కిందకు జారిపోయాడు. దీంతో రెండు చేతులు విరిగిపో యాయి. ఈ ప్రమాదంలో గాయపడ్డ పైడిరాజును స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించిన అనంతరం విజయనగరం మహారాజా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం పైడిరాజు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని బంధువులు తెలిపారు. క్షతగాత్రుడ్ని సిఐటియు డివిజన్ నాయకులు పురం అప్పారావు, కల్లుగీత కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు కె.సత్యం, వైస్ ఎంపిపి కె.పోలినాయుడు, సిపిఎం నాయకులు పరామర్శించారు.

గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణమే లక్ష్యం : కలెక్టర్

చీపురుపల్లి, గుర్ల, న్యూస్‌లీడర్ : జిల్లాలో ఈ ఏడాది మార్చిలోగా 400 కిలోమీటర్ల మేరకు గ్రామాల్లో సిమెంటు రోడ్లు నిర్మించాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు కలెక్టర్ వివేక్ యాదవ్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు 340 కిలోమీటర్ల సి.సి రోడ్ల నిర్మాణం చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశించినప్పటికీ జిల్లాలో నాలుగు వందల కిలోమీటర్ల రోడ్లు నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే రెండు వందల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం పూర్తయ్యిందని, మిగిలిన ఏభై రోజుల్లో మిగతా రెండు వందల కిలోమీటర్ల రోడ్ల పనులు పూర్తిచేయాల్సి ఉందని తెలిపారు. చీపురుపల్లి నియోజకవర్గంలో సి.సి.రోడ్ల నిర్మాణం పనులను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. గుర్ల మండలం గుజ్జింగవలస, చీపురుపల్లి మేజర్ పంచాయతీలోని విజయా కాలనీలో సి.సి. రోడ్ల నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్ల నిర్మాణంలో పాటిస్తున్న నాణ్యత ప్రమాణాలు, సిమెంటు సరఫరా తదితర అంశాలపై పంచాయతీరాజ్ ఇంజనీర్లు చంద్రమౌళి, ఇ.ఇ. శాస్త్రి తదితరులతో చర్చించారు. చీపురుపల్లి విజయాకాలనీలో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యటనలో జెడ్పీటీసీ సభ్యుడు మీసాల వరహాల నాయుడు, ఎంపిడిఒ పి.రామక ృష? తదితరులు పాల్గొన్నారు. గుజ్జింగవలసలో నిర్మిస్తున్న 84 మీటర్ల సిసి రోడ్డును పరిశీలించారు. కలెక్టర్ వెంట తహశీల్దారు ముక్తేశ్వరరావు, ఎంపిడిఒ పి.రామకృష్ణ పంచాయతీ ఇఒ శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి మీసాల వరహాలనాయుడు, ఆర్ఐ జి.వసంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

12,16 తేదీల్లో డి-వార్మింగ్

విజయనగరం, న్యూస్‌లీడర్ : ఈనెల 12, 16తేదీల్లో నిర్వహించనున్న నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ 2 కె.నాగేశ్వరరావు అన్నారు. ఆయన తన కార్యాలయంలో దీనిపై వైద్యఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు నులిపురుగుల బారిన పడి అనారోగ్యం, రక్తహీనతకు లోనవుతున్నారని చెప్పారు. ఏడాది నుంచి 18ఏళ్ల లోపు వయసుగల వారికి ఆల్బెండజోల్ మాత్రలు తగిన మోతాదులో వేయాలన్నారు. 4లక్షల 6, 567 మంది విద్యార్థులను గుర్తించారని, వారందరికీ ఈ మాత్రలు వేయాలని చెప్పారు. ఈ మాత్రలను పిహెచ్‌సిలకు సరఫరా చేశామన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 12న అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో విద్యార్థులకు డీ వార్మింగ్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. అనంతరం డి-వార్మింగ్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో డిఎంహెచ్ఒ సి.పద్మజ, డిసిహెచ్ఎస్ ఉషశ్రీ, ఆర్‌బిఎస్‌కె కోఆర్డినేటర్ సుబ్రమణ్యం, ఐసిడిఎస్ పీడీ ఎఇ రాబర్ట్స్, జిల్లాఆసుపత్రి సూపరింటెండెంట్ సీతారామరాజు, బిసి సంక్షేమాధికారి కుప్పు కొఠారి, వికలాంగ సంక్షేమశాఖ ఎడి పద్మావతి, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

విజయనగరం, న్యూస్‌లీడర్ : స్థానిక పివిజి నగర్‌లో నివాసముంటున్న గంట ఆదినారాయణ(40) తన నివాసంలో పురుగు మందు తాగి పెద్ద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. టూటౌన్ ఎఎస్ఐ రామకృష్ణ తెలిపిన వివరాల మేరకు ఈయన భార్య ప్రాణాంతక వ్యాధితో ఈ మధ్యనే మరణించింది. అనంతరం ఈయన కూడా టెస్టు చేసుకోగా ప్రాణాంతక వ్యాధి ఉన్నట్లు బయటపడింది, దీంతో మనస్తాపం చెంది సోమవారం రాత్రి తన నివాసంలో విషం తాగగా ఆయన ఇద్దరు కుమారైలు గమనించి ఆసుపత్రిలో జాయిన్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తిలారు రైల్వేస్టేషన్ సమస్యలు పరిష్కరించాలి



రైల్వే జీఎంకు వినతి పత్రం అందిస్తున్న ఎంపీపీ తదితరులు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : తిలారు రైల్వేస్టేషన్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఈస్టుకోస్టు రైల్వే జనరల్ మేనేజర్‌కు కోటబొమ్మాళి మండలపరిషత్ అధ్యక్షుడు తర్ర రామకృష్ణ వినతిపత్రం అందజేశారు. తిలారు రైల్వేస్టేషన్, దీని పరిధిలో ఉన్న పంతులపేట గేటు, హరిశ్చంద్రపురం రైల్వేస్టేషన్‌ను ఈస్టుకోస్టు రైల్వే జీఎం పరిశీలించారు. ఈ సందర్భంగా జీఎంను కలుసుకున్న ఎంపీపీ తర్ర రామకృష్ణ, హరిశ్చంద్రపురం సర్పంచ్ ప్రతినిధి పూజారి సత్యన్నారాయణ, మండలసర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు గొండు లక్ష్మణరావులు ఆయనతో మాట్లాడుతూ తిలారులో అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలని, అదునాతనంగా తిలారు రైల్వే స్టేషన్ తీర్చిద్దాలని, నిరంతరం మంచినీరు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించి ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

రబీ రుణ లక్ష్యం రూ.555 కోట్లు

జాయింట్ కలెక్టర్-2 నాగేశ్వరరావు

విజయనగరం, న్యూస్‌లీడర్ : అన్నదాతకు రుణాలు అందించి ఆర్థికంగా ఆదుకోవాలని జాయింట్ కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు బ్యాంకు అధికారులకు సూచించారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో రబీ కాలంలో రైతులకు రూ.555కోట్లు లక్ష్యంగా నిర్దేశించామని, రూ.417 కోట్లు రుణాలు అందించామని తెలిపారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ బ్యాంకుల అధికారులతో జిల్లా ప్రత్యేక సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన రైతులకు రబీలో పంట రుణాలు అందించి రైతులను ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. రైతుల పరిస్థితులను అవగాహన చేసుకోవాలని సూచిం చారు. జిల్లాలోని 39 బ్యాంకులు 3587 మంది లబ్ధిదారులకు పథకాలు మంజూరు చేయడానికి అంగీకరిస్తే 3576 మందికి జిల్లా కలెక్టర్ పథకాలు మంజూరు చేసి రూ.3568లక్షలు సబ్సిడీ విడుదల చేశారని తెలిపారు. పూర్తిస్థాయిలో పథకాలు గ్రౌండింగ్ చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో ఎల్‌డిఎం గురవయ్య, నాబార్డు డిడిఎం హర్షవర్ధన్, ఎస్‌విజిబిఆర్‌ఎం ఎల్.సుధీర్‌రెడ్డి, ఎల్‌డిఎం శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ జెడి లీలావతి, పశుసంవర్ధకశాఖ జెడి వై.సింహాచలం, ఉద్యానవనశాఖ డిడి పిఎన్‌వి లక్ష్మీనారాయణ, ఐటిడిఎ ఎపిఒ. విఎస్ ప్రభాకరరావు, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

ఆయుర్వేద మందులతోనే ఆరోగ్యం



ఆయుర్వేద అవగాహన సదస్సులో మాట్లాడుతున్న బోయిన రమేష్

కోటబొమ్మాళి,న్యూస్‌లీడర్ : ఆయుర్వేద మందులు వాడడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చునని ప్రముఖ ఆయుర్వేద నిపుణులు కళ్యాణి అన్నారు. కోట బొమ్మాళి మండల కేంద్రంలో ఉరిటి శివప్రసాద్ అధ్యక్షతన ఆయుర్వేద మందులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయుర్వేద నిపుణులు కళ్యాణి మాట్లాడుతూ సేంద్రియ పద్దతుల ద్వారా తయారు చేసిన ఆయుర్వేద మందులు వాడటం వల్ల ఎటువంటి సమస్యలు ఉండవని, ఆరోగ్యానికి ఎటువంటి నష్టం వాటిల్లదన్నారు. ఈ కార్యక్రమంలోమండల తెలుగుదేశం అధ్యక్షుడు బోయిన రమేష్, మండల కోఆప్షన్ మెంబర్ ఎం. హరిహరరాజు, సర్పంచ్ దేవాది సింహాద్రి, వార్డు మెంబర్లు నౌగాపు సుశీలనాగరాజు, మజ్జి కృష్ణారావు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించలేదని పింఛన్లు ఆపడం అన్యాయం

కోటబొమ్మాళి,న్యూస్‌లీడర్ : ప్రతీ ఇంటికి మరుగుదొడ్లు నిర్మించటం మంచిదే అయినప్పటికీ శతశాతం మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యం పేరుతో పింఛన్లు, రేషన్ పంపిణీ ఆపడం అన్యాయమని వారికి కొంత సమయం ఇవ్వాలని, పీకమీద కత్తిలా వ్యవహరించకుడదని వైఎస్ఆర్ సీపీ మండల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. మండల వైఎస్ఆర్ సీపీ కన్వీనర్ సంపతిరావు, హేమసుందరరాజు నేతృత్వంలో స్థానిక తహసీల్దార్ వాన శివబ్రహ్మానందానికి వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో వైకాపా జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి బోయిన నాగేశ్వర రావు, పార్టీ మండల అధికార ప్రతినిధి కాళ్ళ సంజీవరావు, అన్నెపు రామారావు, దుబ్బ వెంకటరావు, కవిటి రామారాజు, రొక్కం తులసీదాస్, కూన దాలెప్పు, జి. సూర్యప్రకాశ్, గొద్దు చిరంజీవి, మూల అప్పన్న, హనుమంతు గోవింద్, పేడాడ వెంకటరావు తదితరులు ఉన్నారు.

మరుగు దొడ్లు నిర్మాణం చేపట్టండి

సర్పంచ్ చిట్టిబాబు



నరసన్నపేట,న్యూస్‌లీడర్ : మరుగు దొడ్లను ప్రతి కుటుంబం నిర్మించుకోవాలని నరస న్నపేట మేజర్ పంచాయితి సర్పంచ్ గొద్దు చిట్టిబాబు అన్నారు. స్థానిక గ్రామ పంచాయితి గాంధీ కళామండపంపై మరగుదొడ్ల ఆవశ్యకత గూర్చి ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన పాల్గున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గొద్దు చిట్టిబాబు మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం మరుగుదొడ్లు తప్పనిసరిగా ప్రతి ఇంటికి అవసరమని అందుకు గాను ప్రభుత్వం మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి రూ.15 వేలు ఇస్తుందని ఆయన చెప్పారు. మండలంలో మరుగుదొడ్లు లేనివారు ఎంతమంది ఉన్నారో తెలుసుకుంటామని వారికి నిర్మించే ఏర్పాటు చేపడతామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొట్నూరు కృష్ణప్రసాద్ ఎంపీడీవో డా.డి.వి.విధ్యాసాగర్,వంశధార డిఈఈ, ఎంపీటీసీ సభ్యులు ,జామి వెంకట రావు,కింజరాపు రామారావు,చిన్నావాడు,వార్డు సభ్యులు చీపురు మల్లేసు, ఘణగళ్ళ శ్రీనివాసరావు, బెవర రాము,పంచాయితి ఇవో మధుసూదనరావు,తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి స్థల పరిశీలన



టెక్కలి న్యూస్‌లీడర్ : గత ప్రభుత్వం హయాంలో అన్యాయంగా మిగిలిన గూడులేని పేద లకు న్యాయం చేకూర్చే దిశగా మంత్రి అచ్చెనాయుడు. స్థానిక స్వర్గీయ ఎర్రనాయుడు మంచినీటి పథకం అనుకొని వున్న సుమారు 50ఎకరాల రెవెన్యూ స్థలాన్ని మంత్రి ఆదేశం మేరకు హౌసింగ్ పిడి సిబ్బంది పరిశీలించారు. సుమారు రెండు వేల పక్కా గృహాలు నిర్మాణం చేపడతామన్నారు మంత్రి ఆదేశం మేరకు సుమారు రెండు వేల గృహాలు కోసం స్థల పరిశీలన చేపట్టి పూర్తి గృహాలు నిర్మాణం చేసి ఇస్తామని అన్నారు. జిల్లా హౌసింగ్ పీడి, హౌసింగ్ ఇఇ సర్వే చేశారు, పలువురు అధికారులు టీడీపీ నాయ కులు మట్ట పురుషోత్తం, జిరు వెంకట రెడ్డి ,పేర.మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం

గురువారం 8-2-2018

ప్రధాని భార్యకు గాయాలు



జైపూర్ : రాజస్థాన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భార్య యశోదా బెన్‌కు గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో మరో వ్యక్తి మృతి చెందారు. రాజస్థాన్‌లోని కోటా-చిత్తోర్ హైవే పై బుధవారం ఈ ప్రమాదం జరిగింది. రోడ్డు ప్రమాదంలో తలకు గాయాలైన యశోదా బెన్‌ను చిత్తోర్‌ఘర్ లోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. యశోదా బెన్ కుటుంబసభ్యులతో కలిసి కారులో రాజస్థాన్ నుంచి గుజరాత్ తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

పర్వతారోహణకు ప్రత్యేక గుర్తింపు

ఉమెన్ ఐకాన్ ఇండియాగా ఏఎస్పీ ఎంపిక

చెన్నైలో మార్చి 8న సన్మానం



చిత్తూరు అదనపు ఎస్పీ రాధిక

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: ప్రపంచంలో ఎత్తైన ఏడు పర్వతాల్లో ఐదు పర్వతాలను విజయవంతంగా అధిరోహించిన చిత్తూరు అదనపు ఎస్పీ రాధిక 'ఉమెన్ ఐకాన్ ఇండియా 2018'కి ఎంపికయ్యారు. 2012వ సంవత్సరంలో కైలాస సరోవర యాత్రకు వెళ్లిన ఆమె పర్వతారోహణపై మక్కువ పెంచుకున్నారు. పర్వతారోహణపై దిల్లీలో శిక్షణ పొంది పర్వతాలను అధిరోహించడం మొదలెట్టారు. అలా ప్రారంభించిన ఆమె ప్రపంచంలోనే ఎత్తైన ఐదు పర్వతాలను విజయవంతంగా అధిరోహించి సాహస మహిళగా గుర్తింపు పొందారు. పర్వతాలను అధిరోహించిన మొదటి భారత పోలీసు మహిళా అధికారిణిగా ఆమె పేరు పొందారు. మరో రెండు పర్వతాలను కూడా త్వరలోనే అధిరోహిస్తానని దృఢనిశ్చయంతో ఉన్నారు. సాహస విజయాలే ఆమెను ఉమెన్ ఐకాన్ ఇండియా 2018కి ఎంపిక చేశాయి. తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని మ్యూజిక్ అకాడమీలో మార్చి 8వ తేదిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏఎస్పీని ఘనంగా సన్మానించనున్నారు.

పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గే అవకాశం లేనట్టే!


పెట్రో ధరలపై రూ.2 సుంకం తగ్గింపు ఆలోచన నుంచి

- వెనక్కి తగ్గిన ప్రభుత్వం
- ద్రవ్యలోటు ఎక్కువగా ఉండటం వల్లే ఈ నిర్ణయం
- పెట్రో ధరల్లో 50 శాతం పన్నులే



ప్రత్యేక ప్రతినిధి : పెట్రోలు, డీజిల్ ధరలు ఇప్పట్లో తగ్గేలా కనిపించడం లేదు. ఇటీవలి బడ్జెట్‌లో పెట్రోలు, డీజిల్‌పై రూ.2 చొప్పున దిగుమతి సుంకాన్ని ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు అందుకు సహకరించేలా లేకపోవడంతో ఈ విషయాన్ని పక్కనపెట్టినట్టు తెలుస్తోంది. అంచనా వేస్తున్న దానికంటే ద్రవ్యలోటు ఎక్కువగా ఉండే అవకాశాలు ఉండడంతో ఇప్పుడు దిగుమతి సుంకాన్ని తగ్గిస్తే ప్రభుత్వంపై మరింత భారం పడే అవకాశం ఉందని కేంద్రం భావిస్తోంది. అందుకనే ఈ ఆలోచన నుంచి ప్రభుత్వం ప్రస్తుతానికి వెనక్కి తగ్గినట్టు తెలుస్తోంది. ఈ మేరకు ఆర్థికశాఖ వర్గాలు తెలిపాయి. ఇక, దక్షిణాసియాలోని ఇతర దేశాలతో పోలిస్తే పెట్రో ధరలు భారత్‌లోనే అధికం. పెట్రోలు రిటైల్ ధరల్లో 50 శాతం పన్నులే ఉండడంతో ఇరుగు పొరుగు దేశాల కంటే కూడా భారత్‌లో పెట్రో ధరలు అధికంగా ఉంటున్నాయి.

రోజా ఇచ్చి... రోడ్డు భద్రత వివరించి..




(మొదటి పేజీ తరువాయి)

ప్రాణాలను రక్షించుకోవాలని కోరుతూ విద్యార్థులు నినాదాలు చేశారు. అలాగే హెల్మెట్ ప్రాధాన్యతను వివరించారు. దీనిలో భాగంగా హెల్మెట్ ధరించిన వాహన చోదకులకు గులాబి పువ్వు ఇచ్చిన అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ఏసీపీ కృష్ణ వర్మ మాట్లాడుతూ రహదారి భద్రతను ప్రతి ఒక్కరు విధిగా పాటించాలన్నారు. నిబంధనలను విస్మరిస్తే ప్రాణాలకు కూడా ప్రమాదం సంభవించవచ్చన్నారు. హెల్మెట్, సీట్ బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ఎట్టి పరిస్థితుల్లోను మంచిది కాదన్నారు. మద్యం మత్తులో జరిగే రోడ్డు ప్రమాదాలే ఎక్కువగా నమోదవుతున్నాయన్నారు. వాహనంపై బయల్దేరే ముందు ఒక్కసారి ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులను గుర్తు చేసుకోవాలన్నారు. నిర్లక్ష్యానికి మూల్యంగా ప్రాణం చెల్లించాల్సి వస్తే ఆ వ్యక్తి కుటుంబం రోడ్డున పడుతుందన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యాలకు చేరుకోవాలని ఏసీపీ కృష్ణవర్మ కోరారు. ఈకార్యక్రమంలో ట్రాఫిక్ సీఐలు హిమబిందు, శ్రీనివాసరావు, ఎస్ఐ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటులో వెనక్కి తగ్గొద్దు

అవసరమైతే ప్రధాని ప్రసంగాన్ని అడ్డకోండి

ఎంపీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి: రాష్ట్రానికి న్యాయం చేసే అంశంపై కేంద్రం నుంచి స్పష్టత రాకుంటే రాష్ట్రపతి ప్రసంగంపై ప్రధాని ధన్యవాదాలు తెలిపే సమయంలోనూ నిరసనకు వెనక్కి తగ్గొద్దని పార్టీ ఎంపీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సభ నుంచి సస్పెండ్ చేసినా వెనుకంజ వేయకుండా పోరాటం కొనసాగించాలని దిశానిర్దేశం చేశారు. పార్లమెంటులో ఎంపీల ఆందోళనపై ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీలతో పాటు ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ సమస్యలను జాతీయ స్థాయి అజెండాగా మార్చామని, ఏపీకి జరిగిన అన్యాయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం చేశామన్నారు. దీనిని హేతుబద్ధంగా ముందుకు తీసుకెళ్లి రాష్ట్ర ప్రయోజనాలను సాధించాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రయోజనాలే మనకు ముఖ్యమని, రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పోరాటం కొనసాగించాలన్నారు. విభజన సమయంలో ఆరు నెలలు పార్లమెంటులో పోరాటం చేసిన పరిణామాలను గుర్తు చేసిన చంద్రబాబు...., తక్కువమంది ఎంపీలతోనే అప్పుడు సభను స్తంభింపచేసి అన్యాయాన్ని ప్రతిఘటించామన్నారు. పార్లమెంట్ సాక్షిగా ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై చర్చించాలని, విభజన సమస్యలపై సభలో రెండు గంటలు ప్రత్యేక చర్చకు పట్టుబట్టాలని సూచించారు.

ఐదు కోట్ల మందికి అన్యాయం జరిగితే ఆ మాత్రం సమయం ఇవ్వలేరా? అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది రెండు ప్రభుత్వాల మధ్య సమస్యని.. బంద్ చేస్తే జనజీవనానికి ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. పార్లమెంటులో పోరాడాల్సిన సమస్యను వీధి పోరాటాల సమస్య చేయవద్దని హితవు పలికారు. పార్లమెంటులో తెదేపా ఎంపీలపై ఆగ్రహం వ్యక్తం చేసి మల్లికార్జున ఖర్గే.. ఏపీకి జరిగిన అన్యాయంపై ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. మరో రెండురోజులే సభ జరుగుతుంది కాబట్టి కేంద్రంపై ఒత్తిడి పెంచాల్సిందేనని తేల్చిచెప్పారు. లాలూచీ రాజకీయాల్లో వైకాపాది మొదటి స్థానమని విమర్శించారు. కేసుల మాఫీకే కోసమే వారు కేంద్రంతో లాలూచీ పడాలని చూస్తున్నారని దుయ్యబట్టారు.

రేపు ప్రజాసంకల్పయాత్ర నిలుపుదల

ఏపీ బంద్‌కు మద్దతుగా రేపు (గురువారం) ప్రజాసంకల్పయాత్ర నిలుపుదల



అమరావతి : వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్రకు రేపు (గురువారం) నిలుపుదల చేయనున్నట్లు ఆ పార్టీ బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా, ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనకు మద్దతుగా రేపు వామపక్షాల బంద్‌కు వైఎస్‌ఆర్ సీపీ తన విధానంలో భాగంగా సంఘీభావం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏపీ బంద్‌కు మద్దతుగా వైఎస్ జగన్.. రేపు ప్రజాసంకల్పయాత్ర నిలిపివేయనున్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రజలంతా ఒకటిగా నిలబడాలని, రేపటి బంద్‌ను విజయవంతం చేయాలని వైఎస్‌ఆర్ సీపీ విజ్ఞప్తి చేసింది.

తొలి ఆంగ్లేయుడు శ్వేతజాతీయుడు కాదా..?



లండన్ : పురాతన బ్రిటీషర్లు శ్వేతజాతీయులు కాదని డీఎన్ఏ పరీక్షల ద్వారా తేలింది. పదివేల సంవత్సరాల క్రితం మరణించిన వ్యక్తి ఎముకలపై తొలిసారిగా నిర్వహించిన అత్యంతాధునిక జన్యు పరీక్షలు, ఫేషియల్ రీకన్‌స్ట్రక్షన్ టెక్నిక్స్ ద్వారా అసాధారణ విషయాలు వెలుగుచూశాయి. తొలితరం ఆంగ్లేయులు నలుపు వర్ణంతో, ఉంగరాల జుట్టు, నీలి కళ్లు కలిగిఉన్నారని తెలిసింది.

బ్రిటన్‌లోని సోమర్సెట్ చెడ్డార్ లోయలో లభించిన అతిపురాతన మానవ కళేబరంపై పరీక్షలు నిర్వహించిన శాస్త్రవేత్తలు విస్తుగొలిపే అంశాలను వెల్లడించారు. తాము పరిశీలించిన మానవ కళేబరం జీవించి ఉంటే సదరు వ్యక్తి 'బ్లాక్' అని స్పష్టం చేశారు. ఆంగ్లేయులు శ్వేతజాతీయులు కాదని, కాలక్రమేణా వారి చర్మం వర్ణం మారిఉండవచ్చని తమ పరిశోధనలో తేలినట్టు వారు పేర్కొన్నారు.

1903లో సోమర్సెట్‌లోని చెడ్డార్‌లో లభించిన కళేబరం, వాటి ఎముకలు అప్పటి నుంచి సంచలనంగానే మారాయి. వందేళ్లకు పైగా శాస్త్రవేత్తలు 'చెడ్డార్ మెన్' కథను వెలికితీసే పనిలో పడ్డారు. అతని ముఖకవళికలు, పూర్వాపరాలు, తన పూర్వీకుల గురించి ఎలాంటి విషయాలు వెలుగుచూస్తాయనేది ఎప్పటికప్పుడు ఉత్కంఠ కలిగిస్తోంది. నేచురల్ హిస్టరీ మ్యూజియం, యూనివర్సిటీ కాలేజ్ లండన్ నిర్వహించిన జన్యు పరీక్షల్లో సంచలన విషయాలు వెలుగుచూశాయని మ్యూజియం శాస్త్రవేత్త డాక్టర్ టామ్ బూత్ చెప్పారు.

మొదలుకానున్న వింటర్ ఒలింపిక్స్ సందడి



ప్యాంగ్‌చాంగ్ (దక్షిణకొరియా): ఇంకో రెండు రోజుల్లో వింటర్ ఒలింపిక్స్ సందడి మొదలు కాబోతోంది. మంచులో క్రీడలంటే సరదాగా ఉంటాయని అంతా అనుకుంటారు. కానీ ఆ సరదా మాటున ఎంతో సాహసం..అంతకుమించిన ప్రాణహాని ఉందని తెలిసింది అథ్లెట్లకు మాత్రమే. కెనడాలో జరిగిన రేసుల్లో రెండుసార్లు ఒలింపిక్ ఛాంపియన్ డేవిడ్ పియోనస్ (ఫ్రాన్స్), జర్మనీ టీనేజర్ మాక్స్ బుర్క్‌హర్ట్ ప్రాణాలు కోల్పోయారు. ఇక గాయాలపాలై కెరీర్ పోగొట్టుకున్న వాళ్లకైతే లెక్కే లేదు. ఒక ఫార్ములావన్ డ్రైవర్‌కు ఎంత ప్రమాదం పొంచి ఉంటుందో స్కై రేసర్లకు కూడా అంతే స్థాయి ప్రమాదం ఉంటుంది. "ఈ క్రీడలు చాలా ప్రమాదకరం అని తెలుసు. అన్నింటికి సిద్ధపడే ఈ ఆటలు ఆడతాం. గాయాలు ఈ క్రీడల్లో భాగం. ప్రమాదాలు ప్రతిసారీ జరగవు.ఈ ఆటలు ప్రమాదకరం అనే విషయాన్ని మరిచి పోటీపడాలి. సాహసం చేయాలా లేదా అనేది మన ఇష్టం" అని పియోనస్ సహచరుడు బ్లెయిజ్ అన్నాడు.

1200 మంది గార్డుల ఉపసంహరణ: నొరోవైరస్ కారణంగా శీతాకాల ఒలింపిక్స్ నుంచి 1200 మంది భద్రతా సిబ్బందిని ఉపసంహరించారు. ఈ సిబ్బందిలో 41 మందికి అకస్మాత్తుగా వాంతులు, విరేచనాలు మొదలయ్యాయి. ఆస్పత్రికి తరలించగా.. వారికి నోరోవైరస్ ఇన్‌ఫెక్షన్ సోకినట్లు తేలింది. దీంతో సిబ్బందిని మొత్తం ఉపసంహరించి, వారి స్థానంలో 900 మంది సైనికులను నియమించారు. నొరోవైరస్ ఒకరి నుంచి ఒకరికి వేగంగా సంక్రమిస్తుంది. కలుషిత ఆహారం, కలుషిత నీటి ద్వారా కూడా ఇది వ్యాప్తి చెందుతుంది. ఈ వైరస్ ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకునేందుకు అధికారులు విచారణ జరుపుతున్నారు.

కారు లోయలో పడి 8 మంది దుర్మరణం

విచారణకు ఆదేశించిన ఉత్తరాఖండ్ సీఎం



డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌లో విషాదం చోటు చేసుకుంది. కారు లోయలో పడ్డ ప్రమాదంలో అందులో ప్రయాణిస్తున్న 8 మంది దుర్మరణం చెందారు. ఈ ఘటన ఉత్తరాఖండ్‌లోని ఛంపావత్ సవాలాలో బుధవారం ఉదయం జరిగింది. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ సీఎం త్రివేంద్ర సింగ్ రావత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విచారణ చేపట్టాలని ఉన్నతాధికారులను సీఎం రావత్ ఆదేశించారు. ప్రమాదం సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కారులో ప్రయాణిస్తున్న 8మంది మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఛంపావత్ సవాలా ప్రాంతానికి రాగానే కారు అదుపుతప్పి లోయలో పడటంతో ఈ విషాదం చోటుచేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు.

సినీ, రంగస్థల నటుడు సర్వేశ్వర్రావు మృతి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సినీ, రంగస్థల నటులు వై.సర్వేశ్వర్రావు మృతి చెందారు. బుధవారం తెల్లవారుజామున ఐదు గంటల సమయంలో రాంనగర్ సెవెన్ హిల్స్ హాస్పటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. దీంతో అతన్ని కుటుంబ సభ్యులు హాస్పటల్‌లో చేర్పించారు. ఆయన ఆకస్మిక మృతి పట్ల పలువురు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు. స్టార్ మేకర్ ఎల్.సత్యానంద్ సోదరుడిడిగా సుపరిచితులైన సర్వేశ్వర్రావు రంగస్థల నటుడిగా గుర్తింపు పొందారు. బాల్యం నుంచే నటన పట్ల ఆసక్తిని కలిగిన అతను నాటకాల పట్ల ఆకర్షితులయ్యారు. 1985లో కలెక్టరేట్లో ఎన్జీఓ క్లబ్‌లో ప్రదర్శించిన అడవి దివిటీలు నాటిక ఇతనికి మంచి పేరును తీసుకు వచ్చింది. ఈ నాటకం 51 రోజులు ప్రదర్శితమైంది. అలాగే 1990లో అదే వేదిక పై బొమ్మలాట అనే నాటిక 120 రోజులు ప్రదర్శించి రికార్డు సృష్టించింది. ఈ నాటిక టికెట్ పై ప్రదర్శించడం గమనార్హం. ఈ నాటిక లో సర్వేశ్వర్రావు కేటుగాడు అనే కీలకమైన తొలుబొమ్మ పాత్రలో నటించి అందరిని అలరించారు. ఈ నాటికకు అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు లభించాయి. సర్వేశ్వర్రావు కు కూడా నటుడిగా మంచి పేరును తీసుకు వచ్చింది. గారడీ అనే నాటిక ద్వారా దర్శకుడిగా అరంగ్రేటం చేశారు. ఈ క్రమంలో ఆయన పలు సినిమాలలో కూడా నటించారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన తమ్ముడు చిత్రంలో కూడా మంచి పాత్రను చేశారు. ఈ చిత్రంలో పవన్ కల్యాణ్ స్నేహితునిగా నటించారు. అలాగే సముద్రం, సింధూరం, శ్రీ ఆంజనేయం వంటి పలు విజయవంతమైన చిత్రాలలో నటించారు. సుమారు 20కిపైగా చిత్రాలలో ఆయన నటించారు. అటు రంగస్థల నటునిగా, ఇటు సినీ నటునిగా గుర్తింపు పొందిన సర్వేశ్వర్రావు ఆకస్మిక మృతి పట్ల పలువురు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు. స్టార్ మేకర్ ఎల్.సత్యానంద్, వైజాగ్ జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, పార్థు ఫౌండేషన్ అధ్యక్షుడు సత్తివాడ పార్థ సారధి, రంగ సాయి నాటక సంఘం అధ్యక్షుడు బాదం గీర్ సాయి, కవి, లఘు చిత్ర దర్శకుడు సత్తివాడ శ్రీకాంత్, విశాఖ రత్న కళా పరిషత్ అధ్యక్షుడు పి.ఏ. భాస్కర్, జిల్లా సాంస్కృతిక మండలి సభ్యులు కోసనా, బిజెపి నాయకులు సత్తివాడ లక్ష్మీ ప్రసాద్, ప్రజా గాయకుడు వంగ పండు ప్రసాద రావు, స్నేహాంజలి ఆర్ట్స్ వి.ఎస్.మూర్తి, భీశెట్టి వెంకటేశ్వరరావు, పాత్రికేయుడు రామ కృష్ణ మహా పాత్రో, జై భీమ్ సభ్యులు కోన ప్రకాష్, రచయిత ససరా వంశీ, స్వరార్చన అధ్యక్షుడు డి.భూపతిరావు తదితరులు సర్వేశ్వర్రావు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

రాజ్‌నాథ్ సింగ్‌తో వైఎస్‌ఆర్‌సీపీ ఎంపీల భేటీ



న్యూ ఢిల్లీ: కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో బుధవారం వైఎస్‌ఆర్‌సీపీ ఎంపీలు భేటీ అయ్యారు. ప్రత్యేక హోదాతో పాటు విభజన చట్టం హామీలు అమలు చేయాలని కేంద్ర హోం మంత్రిని కోరారు. ఈ భేటీలో ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, వరప్రసాద్, అవినాష్ రెడ్డి, మిథున్ రెడ్డిలు పాల్గొన్నారు. టీడీపీ ఎంపీలు ఆందోళన ఉపసంహరించుకున్నా, పట్టువీడకుండా వైఎస్‌ఆర్‌సీపీ ఎంపీలు నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.ఏపీ ప్రజల కష్టాలను రాజ్‌నాథ్ సింగ్‌కు వివరించామని వైఎస్‌ఆర్‌సీపీ ఎంపీలు తెలిపారు. ప్రత్యేక హోదా, రైల్వే జోన్, పోలవరం, దుగ్గరాజపట్నం, కడప స్టీల్ ప్లాంట్ వంటి అంశాలను రాజ్‌నాథ్ సింగ్ దృష్టికి తీసుకువచ్చామన్నారు. టీడీపీ అధికారంలో ఉండి డ్రామాలాడుతోందని పేర్కొన్నారు. తమ డిమాండ్లపై రాజ్‌నాథ్ సానుకూలంగా స్పందించారని చెప్పారు. హామీల అమలుపై టీడీపీ కేంద్రంపై ఒత్తిడి చేయడం లేదన్నారు. బడ్జెట్ సమావేశాల్లోపు విభజన హామీలపై స్పష్టత ఇవ్వాలని వైఎస్‌ఆర్‌సీపీ ఎంపీలు డిమాండ్ చేశారు.

పవన్ పర్యటనను అడ్డుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ 70 సంవత్సరాల్లో ఆదివాసీల మనగడుకు మళ్ళీ తిరిగి పోరాడాల్సిన పరిస్థితులు ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు తాము వ్యతిరేకం కాదని, రాజకీయాలు చేసి బీసీలు, గిరిజనలు మధ్య చిచ్చుపెట్టోదని అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తానని ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారని గుర్తుచేశారు. చంద్రబాబు గిరిజనులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఇప్పటివరకు ఏ ఒక్కటి అమలు చేయకపోగా ఇప్పుడు తమ వర్గానికి నష్టం కల్గించే విధంగా అగ్రకులాలను ఎస్టీలో చేర్చిద్రోహం చేయడం దుర్మార్గమన్నారు. మరోపక్క పవన్‌కల్యాణ్ అసలు తెలుగుదేశం పార్టీకి మద్దతుగా వున్నారా? లేక ప్రత్యేక పార్టీ నడుపుతున్నారో అర్థంకావడం లేదని ఎద్దేవా చేశారు. మత్స్యకారుల కోసం తెలుగు దేశం మట్లాడంలేదని, మధ్యలో పవన్ కళ్యాణ్ మత్స్యకార విషయంలో మ్యానిపెస్టోలో పెట్టారని ఊతపదంలా పలకుతూ రెచ్చగొట్టడం సరికాదన్నారు. ఈ అంశంలో పవన్‌ను పర్యటనను అడ్డుకుంటూ ఈ నెల 19, 21 మన్యం బంద్‌కు పిలుపు నిచ్చామన్నారు. ఈ నెల 11న రాష్ట్ర గిరిజన ఐక్యవేదిక కార్యవర్గ సమావేశం జరగనున్నదని దానిలో భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకుని పోరాటానికి సిద్ధం కానున్నామని స్పష్టం చేశారు. ఈ నెల 12వ తేదీన గిరిదీక్ష పేరుతో శ్రీకాకుళం సీతంపేట దరి కొండమీద నిరసన చేపట్టానున్నామని చెప్పారు. ఈ నిరసన అన్ని జిల్లాల్లో 20 వరకు కొనసాగుతుందని వెల్లడించారు. 21 వతేదీన మన్యం బంద్‌కు పిలుపునిచ్చామన్నారు. అదే రోజు ఛలో శ్రీకాకుళం పేరుతో ఆదివాసీల గోడు వినిపించే విధంగా మహాసభను నిర్వహిస్తున్నామన్నారు. పవన్ కళ్యాణ్ మద్దతు వెనక్కితీసుకోనేందుకు 10 వరకు గడువు ఇస్తున్నామన్నారు. లేని పక్షంలో ఈ నెల 15న అన్ని హెడ్‌క్వార్టర్స్‌లలో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తామని హెచ్చరించారు. 19వ తేదీన అన్ని జిల్లాలో కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసనలు తెలియజేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఒ. రామలింగం, ప్రధాన కార్యదర్శి ఎ.సింహాచలంనాయుడు, గిరిజన ఐక్యవేదిక ఒ.రామమూర్తి, ఆదివాసీ రిజర్వేషన్ సంరక్షణ సమితి ఆర్ఎస్. దొర, సలహాదారు బాకా సత్యారావు, గిరిజన ఐక్యవేదిక కొక్కుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

పొగమంచు ఎఫెక్ట్ ఢీకొన్న 44 వాహనాలు

అబుదాబి: దట్టమైన పొగ మంచు కారణంగా రహదారిపై 44 వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్న ఘటన అబుదాబిలో జరిగింది. మంగళవారం ఉదయం 8గంటల సమయంలో.. దుబాయి-అబుదాబిని కలిపే షేక్ మహ్మద్ బిన్ రషీద్ రోడ్‌లో దట్టమైన పొగ మంచు కమ్ముకుంది. దీంతో ఈ మార్గంలో వెళ్లే వాహనాలకు దారి కనిపించక వేగంగా వెళ్లి ముందు వెళుతున్న వాహనాలను ఢీకొన్నాయి. ఇలా ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా 44వాహనాలు ఢీకొని రోడ్డుపై విధ్వంసం సృష్టించాయి. ఈ ఘటనలో 22మంది గాయపడ్డారు. వారిని సమీప ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు. ఈ ప్రమాద దృశ్యాలను కొందరు రికార్డు చేసి సోషల్‌మీడియాలో పోస్టు చేశారు. ఇప్పుడీ వీడియోలు వైరల్‌గా మారాయి.

ఘనంగా క్వాంటమ్ పరిశ్రమ వార్షికోత్సవం



జ్యోతి ప్రజ్వలన దృశ్యం



కార్మికులకు సత్కారం

అచ్యుతాపురం, న్యూస్‌లీడర్ : ఇక్కడి ప్రత్యేక ఆర్థిక మండలిలో గల క్వాంటం దుస్తుల పరిశ్రమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. బ్రాండిక్స్ అపెరల్ పరిధిలో గల ఈ పరిశ్రమ ఆర్థిక నష్టాల నష్టాల కారణంగా గత ఏడాది మూతపడింది. దాంతో 1200మంది కార్మికులు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చింది. దాంతో బ్రాండిక్స్ యాజమాన్యం దీనిని స్వాధీనం చేసుకుని నడపడంతో పాటుగా లాభాల బాట పట్టించింది. ఈ సందర్భంగా 800మంది మహిళా కార్మికులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి నృత్యాలు చేశారు. ఏడాది పాటు నిబద్ధతతో పని చేసిన కార్మికులను ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాండిక్స్ ఇండియన్ పార్టనర్ దొరైస్వామి,జీఎం స్టీవ్‌వాట్, భాను ప్రసాద్, ధర్మేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



స్త్రీల వైద్య శిబిరానికి స్పందన :

స్త్రీల సాధారణ వ్యాధులు, క్యాన్సర్ నిర్ధరణ కోసం నెలలో రెండు సార్లు బ్రాండిక్స్ నిర్వహించే స్త్రీ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రశాంతి పాలిటెక్నిక్ కాలేజీలో నిర్వహించిన శిబిరంలో 230మంది విద్యార్థినులకు పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు.

నితిన్‌తో జతకట్టిన నందిత



హీరో నితిన్ మళ్లీ స్పీడు పెంచాడు. అ..ఆ సినిమాతో కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ కొట్టాక ఆచితూచి సినిమాలు చేయడం మొదలెట్టాడు. అ..ఆ తరవాత హను రాఘవపూడి దర్శకత్వంలో చేసిన లై చేశాడు. భారీ బడ్జెట్ తో తీసినా ప్రేక్షకులను ఆకట్టుకోలేక భారీ నష్టాన్నే తెచ్చిపెట్టింది. దీంతో ప్రస్తుతం కొత్త దర్శకుడు కృష్ణ చైతన్య డైరెక్షన్ లో మూవీ చేస్తున్నాడు. ప్రస్తుతం కృష్ణ చైతన్య సినిమా ఇంకా పూర్తి కాకముందే నితిన్ తరవాత చేయబోయే సినిమాకు ఓకే చెప్పేశాడు. శతమానం భవతితో డీసెంట్ హిట్ కొట్టిన సతీష్ వేగేశ్న డైరెక్షన్ లో శ్రీనివాస కళ్యాణం చేయబోతున్నాడు. ఫ్యామిలీ ఎంటర్ టెయినర్ గా తెరకెక్కే సినిమాలో నందిత శ్వేతను హీరోయిన్ గా ఫైనలైజ్ చేసినట్లు తెలుస్తోంది. ముందు ఇద్దరు.. ముగ్గురు పేర్లు వినిపించినా చివరకు నందితవైపే యూనిట్ మొగ్గు చూపింది. ఈ భామ ఇంతకుముందు నిఖిల్ హీరోగా నటించిన ఎక్కడికి పోతావు చిన్నవాడాలో దెయ్యం పిల్లగా నటించి మెప్పించింది. శ్రీనివాస కళ్యాణంలో తన రోల్ నచ్చడంతో నందిత ఇందులో నటించేందుకు పచ్చజెండా ఊపిందని టాలీవుడ్ లోని లేటెస్ట్ న్యూస్. శ్రీనివాస కళ్యాణం లో నందితోపాటు మరో హీరోయన్ కూడా నటించనుంది. కాకుంటే ఈ రోల్ కు ఇంకా ఎవరినీ ఫైనలైజ్ చేయలేదని తెలుస్తోంది. డైరెక్టర్ సతీష్ వేగేశ్నశతమానం భవతి సినిమాలో చాలామంది నటులతో వెండితెరపై పండగ వాతావరణం చూపించాడు. ఇప్పుడు శ్రీనివాస కళ్యాణం సినిమాలో 50 మందికిపైగానే నటులను తీసుకుంటున్నాడట. ఈలెక్కన వెండితెర మరింత కళకళలాడిపోతుందన్న మాట.

ఎమ్మెల్యే నోరువిప్పుతాడా ?



రకరకాల జోనర్లలో సినిమాలు చేయడం అంటే నందమూరి కళ్యాణ్ రామ్ కు మహా ఇష్టమైన విషయం. ఎక్కువగా మాస్ సినిమాలు చేసినా.. డిఫరెంట్ కాన్సెప్ట్ లతో సినిమాలు చేసేందుకు ఏ మాత్రం సందేహించడు. స్క్రిప్ట్ నచ్చిందంటే చాలు.. క్యారెక్టర్ ను కూడా అంతగా పట్టించుకోకుండా మూవీస్ చేస్తానంటాడు ఈ నందమూరి హీరో. ప్రస్తుతం ఎమ్మెల్యే అంటూ ఓ చిత్రంలో నటిస్తున్నాడు కళ్యాణ్ రామ్. మరోవైపు నీ నువ్వే అంటూ ఓ ప్యూర్ లవ్ స్టోరీని కూడా పూర్తి చేసేస్తున్నాడు. ఇప్పుడు ఎమ్మెల్యే నిర్మాతలకే మరో మూవీకి కమిట్ అయ్యాడనే న్యూస్ వినిపిస్తోంది. విజయ్ మద్దాల రాసిన ఓ స్క్రిప్ట్ కు ఫుల్లుగా ఫ్లాట్ అయిపోయాడట ఈ హీరో. రెగ్యులర్ ఫార్మాట్ లో కాకుండా డిఫరెంట్ గా ఉండడంతో.. వెంటనే ఆ స్క్రిప్ట్ కి కనెక్ట్ అయిపోయాడని.. తప్పకుండా సినిమా చేద్దామని అన్నాడట. రైటర్ విజయ్.. తనే దర్శకత్వం వహించి ఈ మూవీని రూపొందించేందుకు రెడీ అవుతున్నాడని తెలుస్తోంది. ప్రేమకథకు.. మిస్టరీని మిక్స్ చేసి కథను రూపొందించిన తీరు కళ్యాణ్ రామ్ కు బాగా నచ్చేసిందట. ఈ మిస్టరీ ఎలిమెంట్ సినిమాకు చాలా కీలకం అని తెలుస్తోంది. విజయ్ రాసిన స్క్రిప్ట్ కి ప్రస్తుతం కోన వెంకట్ ఫైనల్ టచ్ ఇస్తున్నాడు. త్వరలోనే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అనౌన్స్ మెంట్ వచ్చే అవకాశాలున్నాయి. ఎమ్మెల్యేను నిర్మిస్తున్న బ్లూ ప్లానెట్ ఎంటర్టెయిన్మెంట్స్ తో పాటు.. పీపుల్ మీడియా ఈ చిత్రానికి నిర్మాతలు.

సాయిపల్లవికి అంత డిమాండా ?



'ఫిదా'తో ఒక్కసారిగా తెలుగులో స్టార్ ఇమేజ్ సంపాదించేసింది సాయి పల్లవి. ఒక హీరోయిన్ తన తొలి సినిమాతో అంత పేరు సంపాదించడం అరుదు. తెలుగులో అందంతో బలమైన ముద్ర వేసిన వాళ్లున్నారు కానీ.. నటనతో అంత పేరు సంపాదించింది మాత్రం సాయిపల్లవే అయి ఉంటుంది. ఆమె రెండో సినిమా 'ఎంసీఏ' కూడా హిట్టవడంతో ఆమెది గోల్డెన్ లెగ్ అని అంటున్నారు సినీ జనాలు. ఈ ఊపులో సాయిపల్లవికి మంచి అవకాశాలు వస్తున్నాయి. తన పారితోషకం కూడా భారీగానే ఉంటోందని సమాచారం. హను రాఘవపూడి దర్శకత్వంలో శర్వానంద్ హీరోగా తెరకెక్కుతున్న సినిమా కోసం సాయిపల్లవి రూ.1.4 కోట్ల దాకా పారితోషకం అందుకున్నట్లు వార్తలొస్తున్నాయి. ప్రస్తుతం గ్లామర్ ఉన్న స్టార్ హీరోయిన్లు మాత్రమే ఈ స్థాయిలో పారితోషకం తీసుకుంటారు. ఐతే సాయిపల్లవి గ్లామర్ తో ఎప్పుడూ పెద్దగా ఆకర్షించింది లేదు. 'ప్రేమమ్' దగ్గర్నుంచి ఆమె నటనే సినిమాలకు ఆకర్షణ అవుతోంది. ఇలా నటనా కౌశలంతోనే క్రేజ్ సంపాదించుకుని ఇంత పారితోషకం తీసుకోవడమంటే గొప్ప విషయమే. త్వరలోనే సాయిపల్లవి కొత్త సినిమా 'కణం' ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఆ సినిమా కూడా ఆమెకు మంచి పేరే తెస్తుందని భావిస్తున్నారు. మరోవైపు తమిళంలో సూర్య లాంటి పెద్ద హీరో.. సెల్వ రాఘవన్ లాంటి విలక్షణ దర్శకుడి కాంబినేషన్లో తెరకెక్కుతున్న సినిమాలో సాయిపల్లవి కథానాయికగా నటిస్తుండటం విశేషం. మొత్తంగా ఈ మలయాళీ భామ కెరీర్ మాంచి ఊపు మీదే ఉందిప్పుడు.

రాశిఖన్నా ఫిలాసఫీ



సినిమాలను తెరకెక్కించడానికి ఎంత కష్టపడతారో.. దాన్ని జనాల్లోకి తీసుకెళ్లడానికి కూడా అంతే కష్టపడతారు మేకర్స్. ప్రచార వ్యూహాలు కూడా ఆ సినిమా థీమ్ కు తగినట్లుగానే ఉండేలా చూసుకుంటారు. లేకపోతే అంచనాల్లో తేడా వచ్చి.. రిజల్ట్ పై ఆ ప్రభావం ఉంటుందన్నది మేకర్స్ యోచన. మరో మూడ్రోజుల్లో రాశి ఖన్నా లేటెస్ట్ మూవీ తొలిప్రేమ రిలీజ్ కానుంది. వరుణ్ తేజ్ హీరోగా నటించిన ఈ చిత్రానికి.. వెంకీ అట్లూరి దర్శకుడు. టైటిల్ తోనే ఈ చిత్రం ఏ జోనర్ లో ఉండనుందో చెప్పేశారు. ప్రమోషనల్ మెటీరియల్ చూస్తుంటే.. లవ్ స్టోరీస్ లో ఇదో స్పెషల్ మూవీగా నిలిచిపోతుందనే ఆశలు కల్పిస్తోంది. హీరో హీరోయిన్ల పాత్రలను డిజైన్ చేసిన తీరు కూడా ఆకట్టుకుంటోంది. మూడు టైం జోనర్లలో రాశి ఖన్నా కనిపించిన లుక్ కూడా బాగుందనే టాక్ వచ్చింది. అయితే.. తొలిప్రేమలో రాశి ఖన్నా పాత్ర పక్కింటి అమ్మాయి మాదిరిగా చాలా నిలకడగా కనిపిస్తోంది. కానీ ఈ భామ తొలిప్రేమ ప్రమోషన్స్ లో మాత్రం ఇలాంటి లుక్ చూపించడం లేదు. గతంతో పోల్చితే బాగా చిక్కిన ఈ బ్యూటీ.. గ్లామర్ డోస్ ను తెగ కురిపించేస్తోంది. సినిమాలో అంత పద్ధతిగా పక్కింటి పిల్లలా కనిపించి.. ప్రమోషన్లలో మాత్రం ఇలా రెచ్చిపోతే.. ఆడియన్స్ అపార్థం చేసుకోరా.. అనే సందేహాలు వినిపిస్తున్నాయి. అఫ్ కోర్స్.. ఇప్పుడివన్నీ వినిపించినా మూవీ అదరగొడితే మాత్రం.. అప్పుడివన్నీ ఎవరికీ గుర్తుకురావులే!

నాగ్ డాన్.. నాని డాక్టర్



ఓవైపు అక్కినేని నాగార్జునేమో ముంబయిలో రామ్ గోపాల్ వర్మ సినిమా షూటింగులో బిజీగా ఉన్నాడు. మరోవైపు నాని ఏమో చకచకా 'కృష్ణార్జున యుద్ధం' పూర్తి చేసే హడావుడిలో ఉన్నారు. వీళ్లిద్దరూ ఇంకో రెండు వారాల్లో చేతులు కలపబోతున్నారు. యువ దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో ఈ సీనియర్.. ఆ జూనియర్ కలిసి మల్టీస్టారర్ చేయడానికి అంగీకరించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం ఫిబ్రవరి 24న ప్రారంభోత్సవం జరుపుకోబోతోంది. ఈ తంతు అయ్యాక కొంచెం గ్యాప్ ఇచ్చి.. రెగ్యులర్ షూటింగ్ మార్చిలో మొదలుపెట్టనుంది చిత్ర బృందం. నలుగురు యువ కథానాయకులతో 'శమంతకమణి' అనే వెరైటీ మల్టీస్టారర్ ట్రై చేసి విఫలమైన శ్రీరామ్ ఆదిత్య.. నాగ్-నాని కోసం ఒక ఫన్నీ స్టోరీ రెడీ చేశాడట. ఈ చిత్రంలో నాగార్జున మాఫియా డాన్ పాత్ర పోషిస్తుండగా.. నాని డాక్టరుగా కనిపించనున్నాడు. ఇద్దరి పాత్రలు.. వాళ్ల మధ్య వచ్చే సన్నివేశాలు హిలేరియస్ గా ఉంటాయని అంటున్నారు. సీనియర్ ప్రొడ్యూసర్ అశ్వినీదత్ ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేయనున్నారు. ఈ చిత్రంలో కథానాయికలెవరన్నది ఇంకా తేలలేదు. ఈ సినిమా మొదలయ్యేలోపు నాగ్.. నాని ఇప్పుడు చేస్తున్న సినిమాల్ని ముగించేస్తారు. నాని ఈ చిత్రంతో పాటే కిషోర్ తిరుమల దర్శకత్వంలో చేయబోతున్న సినిమాను కూడా మొదలుపెట్టి సమాంతరంగా ఆ చిత్ర షూటింగులోనూ పాల్గొంటాడని సమాచారం.

నా గొంతుతో డబ్బింగ్ కష్టమే

టాలీవుడ్ బ్యూటీ అయినా స్వీటీగా జనాలు పిలుచుకునే సుందరి అనుష్క శెట్టి. 2005లో ఇండస్ట్రీలోకి వచ్చిన ఈ భామ.. ఇప్పటికీ తన పాత్రలకు డబ్బింగ్ చెప్పుకోవడం లేదు. నిన్న కాక మొన్నొచ్చిన హీరోయిన్లు కూడా తెలుగు పలుకులతో ఆకట్టుకుంటున్నా.. అనుష్క మాత్రం ఇప్పటివరకూ ప్రయత్నించిన పాపాన పోలేదు. తనకు తెలుగు మాట్లాడడం వచ్చినా.. ఉద్దేశ్యపూర్వకంగానే డబ్బింగ్ చెప్పడం లేదని అంటోంది స్వీటీ. తను చేస్తున్న పాత్రలకు తన గొంతు అసలు సెట్ కాదన్నది ఈమె వాదన. అప్పట్లో అరుంధతి నుంచి.. గత వారం వచ్చిన భాగమతి వరకూ.. అనేక సినిమాల్లో సీరియస్ తరహాగా సాగే పాత్రలను పోషించానన్న స్వీటీ.. తన గొంతు మాత్రం ఈ పాత్రలకు ఏ మాత్రం అనువుగా ఉండదని అంటోంది. తన స్వరం స్వీట్ గా ఉంటుందని.. అంటే చిన్నపిల్లలు మాదిరి మాడ్యులేషన్ గా అనిపిస్తుందని చెబుతోంది అనుష్క. భాగమతి లాంటి క్యారెక్టర్స్ కు అలాంటి వాయిస్ తో డబ్బింగ్ చెప్పడం సరికాదని కూడా సెలవిచ్చింది. ఏతావాతా ఈమె తేల్చింది ఏంటంటే.. తను డబ్బింగ్ చెప్పే అవకాశాలు తక్కువే అని. ఓ రకంగా చూస్తే ఆమె చెబుతున్నది కూడా వాస్తవమే అని ఒప్పుకోవాలి. చిన్న పిల్ల గొంతేసుకుని.. భాగమతిరా ఇది.. అంటూ డైలాగులు చెబితే అంతగా పండవు కదా.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**

సంచలన వార్తాపత్రిక
లీడర్ విశాఖ రూరల్
విశాఖపట్నం
గురువారం 8-2-2018

ఐఎస్ఎల్‌పై సర్వే

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: మండలంలోని మార్టూరు గ్రామంలో ఐఎస్ఎల్ తనిఖీల్లో భాగంగా సర్పంచ్ కరణం కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో నిర్మాణాలు చేసి మధ్యలో నిలిపివేసిన 200 ఇళ్ల వరకు వెళ్లి ప్రభుత్వ పథకాల నిలుపుదల గురించి, విద్యుత్ కనెక్షన్లు తొలగింపు గురించి ఇంటింటికి వెళ్లి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని ఆదర్శ గ్రామంగా పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోడి అప్పారావు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదాతోనే యువతకు భంగారు భవిత

రావికమతం, న్యూస్‌లీడర్

ప్రత్యేక హోదాతోనే యువతకు భంగారు భవిష్యత్ ఉంటుందని వైసిపి చోడవరం నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తెలిపారు. బుధవారం ఆయన మండలంలో గల కొత్తకోట అరుణ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గన్నారు. ముందుగా విద్యార్థులతో ప్రత్యేక హోదాపై అడిగి తెలుసుకున్నారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా వస్తే పరిశ్రమలు వచ్చి ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. చట్టంలో పేర్కొన్న దాని బట్టి ఏపికి ప్రత్యేక హోదా కల్పించాల్సిన బాధ్యత కేంద్రానిదేనన్నారు. దీని వల్ల కేంద్రం నుంచి విడుదలయ్యే ప్రతీ రూపాయి 90 పైసలు ఉచితంగా అందుతుంద న్నారు. గత ఎన్నికల ముందు నరేంద్రమోదీ, చంద్ర బాబునాయుడు మూకుమ్మడిగా ఇచ్చిన వాగ్దానాలు నెరవేరలేదన్నారు. తెలంగాణా ఉద్యమంలో విద్యార్థులు, యువత చేసిన పోరాటం వలనే రాష్ట్రం ఏర్పడిందన్నారు. అలాగే మనకు ప్రత్యేక హోదా కావాలంటే విద్యార్థులు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుమ్మిడు సత్యదేవ, పార్టీ మండల అధ్యక్షుడు కె.జగ్గారావు, శీలం శంకరరావు, పందూల దేవా, తలారి ఆదిమూర్తి, వెల్లంకి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కరణం ధర్మశ్రీ

ముగ్గురు మిలీషియా సభ్యులు లొంగుబాటు

నర్సీపట్నం, న్యూస్‌లీడర్

గాలికొండ ఏరియా కమిటీకి చెందిన ముగ్గురు మిలీషియా సభ్యులు బుధ వారం నర్సీపట్నం ఏఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ ఎదుట లొంగిపోయారు. ఆ ముగ్గురిని మీడియా ముందు ప్రవేశపెట్టారు. గెమ్మెలి లింగు, కొర్రా బంగార్రాజు, గెమ్మెలి శివయ్య 2013 నుంచి గాలి కొండ మావోయిస్టు దళానికి మిలీ షియా సభ్యులుగా పనిచేశారని ఎఎస్పీ తెలిపారు. మావోయిస్టు కార్యకలాపాలతో విసుగుచెంది వారి పనులకు విభేదించి వారు చంపేస్తారని భయంతో ఈ ముగ్గురు స్వచ్ఛంధంగా లొంగిపోయారన్నారు. ఈ విషయంలో కొయ్యూరు సీఐ పివిబి ఉదయభాస్కర్ ఎస్సై డి. శ్రీనివాస్ ఎంతో చాకచక్యంగా వ్యవహరించారని ప్రశంసించారు. మావోయిస్టులులకు సహకరిస్తున్న మిలీషియా సభ్యులు స్వచ్ఛంధంగా లొంగిపోవాలని వారిపై ఎటువంటి వేధింపులు గాని, కేసులు గానీ ఉండవని అంతేకాక ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఏఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ చెప్పారు. లొంగిపోవాలనుకునేవారు నేరుగా పోలీస్ స్టేషన్లలో గాని లేదా తమకు నమ్మకమున్న వాటితో గాని లొంగిపోవాలని పిలుపునిచ్చారు.


లొంగిపోయిన మావోయిస్టులు

40కిలోల గంజాయితో ముగ్గురు అరెస్టు

రావికమతం, న్యూస్‌లీడర్

మండలంలోని కన్నంపేట జంక్షన్ వద్ద తెల్లవారుజామున దాడి చేసి 40కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని నిందితులు ముగ్గురిని అరెస్టు చేశామని కొత్తకోట ఎస్సై డిశేఖరం తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు కన్నంపేట జంక్షన్ వద్ద నిఘా ఉంచి కన్నంపేట జంక్షన్ వైపు వెళు తున్న కారును తనిఖీ చేయగా 40కిలోల గంజాయి రెండు పాలిథిన్ బ్యాగుల్లో ఉన్నట్లు గుర్తించి పట్టుకున్నామన్నారు. గంజాయి తరలిస్తున్న మాకవరపాలెం మండలం చంద్రయ్యపాలెంకు చెందిన సబ్బవరపు శివకుమార్, రోలుగుంట మండలం బిబి.పట్నం గ్రామానికి చెందిన పిల్లా సూర్యనారాయణ, చిటికెల సూరిరెడ్డిలను అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరి నుంచి కారుతో పాటు రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొన్నామన్నారు.

వాలీబాల్ పోటీల విజేత దోనెలపాలెం

నాతవరం, న్యూస్‌లీడర్: మండలంలోని డొంకాడ గ్రామంలో తలుపులమ్మ తల్లి పండుగ సందర్భంగా నిర్వహించిన డివిజన్ స్థాయి వాలీబాల్ పోటీలో గొలుగొండ మండలం దోనెలపాలెం జట్టు, ద్వితీయ స్థానం రోలుగుంట మండలం చీమలపాడు జట్టు సాధించింది. వీరికి నగదు, షీల్డ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎస్టీ సెల్ యూత్ అధ్యక్షుడు గొర్లె దొంగబ్బాయినాయుడు, వైసిపి నాయకులు పైడన్ననాయుడు, ఎం.బెన్నవరం మాజీ సర్పంచ్ తమరాన సూకరాజు, గన్నవరం సహకార సంఘం డైరెక్టర్ గొర్లె సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ హెచ్‌ఎంగా శర్మ

రోలుగుంట, న్యూస్‌లీడర్: జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో పదోన్నతిపై ప్రధానోపాధ్యాయులైన వారికి బోధన, హైస్కూల్ నిర్వహణ, తదితర అంశాలపై శిక్షణ ఇచ్చే కార్యక్రమం విద్యాశాఖ చేపట్టింది. దీనిలో జిల్లా విద్యాశాఖాధికారి నుంచి అందిన ఉత్తర్వుల మేరకు స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జి.అప్పారావు ఈ శిక్షణకు వెళ్లారు. ఆయన శిక్షణ నుంచి వచ్చే వరకూ ఇక్కడ సోషల్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్‌విఎస్ఆర్.శర్మకు ఇన్‌ఛార్జి హెచ్‌ఎంగా బాధ్యతలు అప్పగించారు.

పోలీసులకు అధునాతన కెమెరాలు

నర్సీపట్నం ఏఎస్పీ ఆరిఫ్ హాఫీజ్



నర్సీపట్నం, న్యూస్‌లీడర్

పోలీసులు సమర్థవంతంగా బందోబస్తు నిర్వహించేందుకు వారి విధి నిర్వహణలో పారదర్శకత, ఉండేందుకు వీలుగా అధునాతన రికార్డింగ్ కెమెరాలు సరఫరా చేసినట్లు ఏఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ తెలిపారు. బుధవారం ఆయన నగరు కెమెరాలను మీడియాకు చూపించారు. ప్రతి సర్కిల్ నుండి ఒక సభ్యుని స్పెక్టర్ కు వీటి నిర్వహణపై శిక్షణ ఇద్నారని వారు ఇతరులకు ఎస్సైలకు సెక్షన్ ఇస్తారని చెప్పారు. పోలీసులు విధినిర్వహణలో ఇవి ఎంతగానో సహకరిస్తాయని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న మహేశ్వరరావు

మునగపాక, న్యూస్‌లీడర్:

ఏపీకి ఇచ్చిన విభజన హామీలను నెరవేర్చాలని కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించే రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని సీపీఎం నాయకుడు అళ్ల మహేశ్వరరావు కోరారు. మునగపాకలో అఖిలపక్ష పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభజన చట్టం ప్రకారం ఏపీకి ప్రత్యేక హెూదా కల్పించాలని, విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లపై అన్ని పార్టీలవారిని, అన్నివర్గాలవారిని కలుపుకొని రాష్ట్ర బంద్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ బంద్‌లో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ మళ్ల నాగసన్యాసిరావు, మండల వైసీపీ అధ్యక్షుడు మళ్ల సంజీవరావు, ఉత్తరాంధ్ర చర్చావేదిక సభ్యులు ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు, కాంగ్రెస్ నాయకులు పెంటకోట సోమునాయుడు, శొంఠ్యాన బ్రహ్మాజీ, పెంటకో సత్యనారాయణ, రాజాన బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

8న కోదండరామస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

మునగపాక, న్యూస్‌లీడర్:

మండలంలోని గవర్ల అనకాపల్లి గౌరీ గిరిపై వెలసియున్న శ్రీ కోదండరామస్వామి ఆలయ 15వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు చైర్మన్ బొడ్డేడ శివాజీ తెలిపారు. దీనిలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అలాగే మధ్యాహ్నం భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.



అభయాంజనేయస్వామి తీర్థ మహోత్సవం

చీడికాడ, న్యూస్‌లీడర్: మండలంలోని అప్పలరాజుపురం గ్రామంలో వెలసిని శ్రీ అభయాంజనేయస్వామి తీర్థం బుధవారం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మహోత్సవం సందార్భంగా ఆలయ కమిటీ, గ్రామ సర్పంచ్ చుక్కా అప్పలనాయుడు జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు, కోలాటాలు, ఎడ్ల పందెలు ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీఎస్ఎన్ ట్రస్టు చైర్మన్ గవిరెడ్డి సన్యాసినాయుడు ఎడ్ల బండ్ల పోటీలను ప్రారంభించారు. 15వేల రూపాయలు నగదు ప్రోత్సాహకం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అన్ని పండగలు కాకుండా గ్రామం అంతా కలిసి చేసుకొనే తీర్థ మహోత్సవాలు ఎంతో గొప్పవని అన్నారు. తమ ట్రస్టు సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని, 155 గ్రామాల్లో తమ ట్రస్టు ద్వారా సేవలందిస్తున్నామన్నారు. పేద మహిళలకు చీరలు, ఆపదలో ఉన్నవారికి తక్షణ నగదు సాయం చేయదంద్వారా ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. సంపాదించి దానిలో కొంత మేర సేవా కార్యక్రమాలకు వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు లెక్కల పైడినాయుడు, గేదెల జగన్నాథం, రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

తపాలా బిళ్ళల సేకరణతో ఒత్తిడిని జయించవచ్చు

అనకాపల్లి, న్యూస్‌లీడర్:

దేశ చరిత్రను, విజ్ఞానాన్ని, మానసిక వికాసాన్ని కలి గించే తపాలాబిళ్ళల సేకరణ అభిరుచితో అంతర్గత ఒత్తి డిని జయించవచ్చని అనకాపల్లి పోస్టల్ డివిజన్ సూప రింటెండెంట్ కె.ఎల్.నాయుడు అన్నారు. స్థానిక డీఏవీ పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం విద్యార్థులకు తపాలా బిళ్ళల సేకరణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో అనకాపల్లి పోస్టల్ డివిజన్ సూపరిం టెండెంట్ కె.ఎల్.నాయుడు మాట్లాడుతూ ఒత్తిడితో గురవుతున్న విద్యార్థులకు ఈ తపాలాబిళ్ళల సేకరణ అభిరుచి మానసిక ప్రశాంతతనిచ్చి విద్యార్జనలో ముందుంచుతుందని అన్నారు. జనవరిలో జరిగిన రాష్ట్ర స్థాయి ఫిలాటలీ క్విజ్ పోటీలో అనకాపల్లి డివిజన్‌కు సంబంధించి ఎనిమిది మంది విద్యార్థులు గెలిచి ప్రాజెక్టు వర్కుకు ఎంపికయ్యారని తెలిపారు. డీఏవీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన బి.సాత్విక, పి.గణేష్‌వర్ధన్, చౌదరి లిఖిత్‌లు అలాగే కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కి చెందిన బి. ప్రశాంతి, కె. హారిక, బి. ఉదయ్‌కార్తీక్, ప్రశాంతినికేతన్ స్కూల్‌కి చెందిన ఎం. భవ్యశ్రీ, కె. శ్రీదివ్య దేవకిలు ఎంపికయ్యారని చెప్పారు. ప్రాజెక్ట్ వర్కులో ఎంపికైన వారికి దీనదయాళ్ స్పర్శయోజన పథకం కింద ఒక్కో విద్యార్థికి ఆరువేల రూపాయలు స్కాలర్‌షిప్‌గా ఇస్తారని నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఏవీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.శ్రీహరి, అసిస్టెంట్ సూపరిం టెండెంట్ వి.సత్యనారాయణ, గట్టి బ్రహ్మాజీ, స్కూల్ సిబ్బంది వై. శ్రీనివాసరావు, కె.అరుణశ్రీ, ఎస్.జానకి తదితరులు పాల్గొన్నారు. డీఏవి స్కూల్‌కి చెందిన బి.సాత్విక, పి.గణేష్ వర్ధన్, చౌదరి లిఖితలను పోస్టల్ సిబ్బంది అభినందించారు.


అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

మద్రాసు కృష్ణకు ఘన నివాళులు

మాడుగుల, న్యూస్‌లీడర్:

ప్రముఖ పసుపు, పిప్పలమోడి వ్యాపారస్తులు, టీడీపీ సీనియర్ నాయకుడు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కరణం వెంకటకృష్ణారావు(మద్రాసు కృష్ణ)కు మాడుగుల, పాడేరు, జి.మాడుగుల, బందవీధిలకు చెందిన పసుపు, పిప్పలమోడి వ్యాపారస్తులు, టీడీపీ, వైసీపీ, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు మద్రాసు కృష్ణ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సామాన్యునిగా జీవితం ప్రారంభించి ఎన్నో కష్టాలు ఎదుర్కొని అంచెలంచెలుగా ఆర్థికంగా ఎదిగి చిన్న చిన్న వ్యాపారస్తులకు ఆర్థిక సాయం చేస్తూ అందరి గుండెల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించిన ఏకైక వ్యక్తి మద్రాసు కృష్ణ అని అన్నారు. వెంకటేశ్వర ఆలయానికి చైర్మన్‌గా పనిచేస్తూ ఆలయ అభివృద్ధికి సహకరించారని, మాడుగుల మోదకొండమ్మ ఆలయానికి లక్ష రూపాయలు విరాళంగా అందించి ఎన్నో దేవాలయాలకు విరాళాలు అందిస్తూ ఆధ్యాత్మిక సేవలలో ఎక్కువసేవ గడిపేవారన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగులకు చెందిన వందలాది మంది నివాళులు అర్పించారు.


మద్రాసు కృష్ణకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

9న అభయాంజనేయస్వామి తీర్థం

కశింకోట, న్యూస్‌లీడర్:

ఈ నెల 9వ తేదీన మండలంలోని నరసాపురం ఏఎస్‌పేటలో శ్రీ అభయాంజనేయస్వామి తీర్థ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆర్ఈసీఎస్ చైర్మన్ మలసాల రమణరావు తెలిపారు. దీనిలో భాగంగా ఎడ్ల పందాలు, భారీ అన్నసమారాధన, రేలారే రేలా, చింతామణి వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు జెడ్పీటీసీ సభ్యురాలు మలసాల ధనమ్మ, కుమార్‌రాజాలు తెలిపారు.



సమాచార హక్కు చట్టం అమలులో నిర్లక్ష్యం

కొయ్యూరు, న్యూస్‌లీడర్:

సమాచార హక్కు చట్టం అమలులో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని చట్టం ప్రసార ఐక్య వేదిక జిల్లా ప్రతినిధి జగ్గు నర్సింహమూర్తి ఆరోపించారు. సమాచారం కోసం దరఖాస్తు చేస్తే రికార్డులులేవని చాకులు చెబుతున్నారన్నారు. ఇటీవల మండల పరిషత్ ఉపాధి కార్యాలయంలో సమాచారంకోసం చేసిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఆయన వెంట డి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమీక్షకు గైర్హాజరైన అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు

కొయ్యూరు, న్యూస్‌లీడర్: వ్యక్తిగత మరుగుదొడ్ల ప్రగతి, పరిశీలనకోసం నిర్వహించిన సమావేశానికి డుమ్మాకొట్టిన అధికారులు, ఉద్యోగులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని ఎంపీడీవో ఇమ్మాన్యుల్ తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా మరుగుదొడ్ల నిర్మాణాల ప్రగతి మందగించిందని చెప్పారు. ఎన్నిమార్లు హెచ్చరించిన వారి తీరులో మార్పు రానందున కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని ఎంపీడీవో చెప్పారు.

చెరకు రైతుల ఆందోళన


ఆందోళన చేస్తున్న రైతులు

మాడుగుల, న్యూస్‌లీడర్:

మాడుగుల మండలం ఘాట్‌రోడ్డు జంక్షన్ చెరకు కాటావద్ద బుధవారం ఉదయం ఎం.కోడూరు, వాడపాడు, ఎం.కోటపాడు, చింతలూరు, జంపెన గ్రామాలకు చెందిన రైతులు ఫ్యాక్టరీ యాజమాన్యం చేస్తున్న వైఖరిపై ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో కొంతమంది రైతులు మాట్లాడుతూ ప్రతీరోజూ గోవాడ ఫ్యాక్టరీకి చెరకు సరఫరా చేయడానికి ఉదయం 4 లారీలు, సాయంత్రం 4 లారీలు ఫ్యాక్టరీద్వారా చెరకును సరఫరా చేసేవారని ప్రస్తుతం ఒకే లారీ ఏర్పాటు చేయ దంవల్ల తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. చెరకు ఎండలో ఉండిపోయి 3 టన్నుల చెరకుకు ఎండ కార ణంగా అరటన్ను బరువు తగ్గిపోతుందని, దీని కార ణంగా ఆర్థికంగా నష్టపోతున్నామన్నారు. ఇప్పటికే వ్యవ సాయం చేయడానికి లక్షలాది రూపాయలు అప్పుడు తీసుకువచ్చి వ్యవసాయం చేస్తున్నామని ఈ విధంగా చేయడం ఫ్యాక్టరీకి న్యాయమా అని ప్రశ్నించారు. ఈ పరిస్థితి గమనించి గోవాడ ఫ్యాక్టరీ యాజమాన్యం వెంటనే లారీలు ఏర్పాటుచేసి రైతుల కష్టాలను గట్టెక్కించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు నాగేశ్వరరావు, సత్తిబాబు, కొణతాల రాజు, గెంజి రాజు, తాలంగి వరహాలనాయుడు పాల్గొన్నారు.

రాష్ట్రబంద్‌ను జయప్రదం చేయండి

పరవాడ, న్యూస్‌లీడర్:

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని వ్యతి రేకిస్తూ గురువారం రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని సిఐటీయూ, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రానికి 2018 బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం జరిగిందని, రాష్ట్ర బడ్జెట్ లోటును పూడ్చే విధంగా చర్యలు తీసుకోలేదని, రాజ ధానికి నిధులు బడ్జెట్‌లో కేటాయించలేదని ఆరోపిం చారు. ఎంతో కాలంగా విశాఖ ప్రజలు ఎదురుచూస్తున్న రైల్వేజోన్ విషయాన్ని ప్రస్తావించకపోవడం అన్యా యమని, రైతులకు రుణమాఫీ ఇవ్వడానికి పది లక్షల కోట్లు నుంచి 11 లక్షల కోట్లుకు ప్రతిపాదించినట్లు బడ్జెట్‌లో కేటాయించలేదని ఇది అన్యాయమన్నారు. కేవలం బ్యాంకులకు రుణాలు మాత్రమే ఇవ్వాలని ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, అఖిలపక్ష నాయకులు పి.మాణిక్యం, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

చోరీ కేసును చేదించిన పోలీస్ అధికారులకు డీజీపీ ప్రశంసలు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:

కొత్తూరులోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు (ఏపీజీవీబి) బ్యాంకు చోరీ కేసులో నిందితులను త్వరత గతిన పట్టుకున్నందున సీఐ విద్యాసాగర్, ఎస్ఐ సూర్య ప్రకాశరావులను అభినందిస్తూ డీజీపీ మాలకొండయ్య అమరావతిలో డీజీపీ మాలకొండయ్య అవార్డు అంద జేశారు. ఈ కేసులో నిందితులను చాలా తక్కువ కాలం లో పట్టుకొని నగలు రికవరీ చేసిన వీరిని, సీఐడీ ఇన్‌స్పెక్టర్ ఎం. కోటేశ్వరరావుకు డీజీపీ చేతుల మీదుగా అవార్డు అందజేశారు. గత ఏడాది నవంబర్ ఆరున గ్రా మీణ వికాస్ బ్యాంకు తాళం పగులుగొట్టిన దుండగులు 3,175 గ్రాముల వస్తువులను కాజేశారు. నవంబర్ పది తేదీ కల్లా నిందితులు ముగ్గురిని పట్టుకొని వీరు కాజేసిన సొత్తును రికవరీ చేశారు. కేసును చేదించడంలో ప్రతిభను చూపిన అప్పటి అనకాపల్లి సీఐ విద్యాసాగర్, ఎస్ఐ సూర్యప్రకాశరావు, కోటేశ్వరరావులను డీజీపీ ప్రశంసి అవార్డులను అందజేశారు.


సీఐ విద్యాసాగర్, ఎస్ఐ సూర్యప్రకాశరావులకు అవార్డులు

అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు వ్యాక్సిన్ పంపిణీ

మాడుగుల, న్యూస్‌లీడర్:

మాడుగులలో బుధవారం ఉదయం అంగన్‌వాడీ కేంద్రం ఆరులో కేజే పురం పీహెచ్‌సీ సిబ్బంది కె.రమణమ్మ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గొల్లవిల్లి రమాకుమారి ఆధ్వర్యంలో పది రకాల వ్యాధులకు సంబంధించి చిన్నారులకు వ్యాక్సిన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు ముందు జాగ్రత్తగా చిన్నారులకు ఈ వ్యాక్సిన్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త జి.దేవి, ఆశా కార్యకర్త బి.కృష్ణవేణి, సిబ్బంది వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


చిన్నారులకు వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

చెరువు అభివృద్ధి పనులు పరిశీలన

కొయ్యూరు, న్యూస్‌లీడర్:

మండల కేంద్రంలోని నీరు చెట్టు కింది అభివృద్ధి చేసిన చెరువులను అధికారులు పరిశీలించారు. ఈ పనుల్లో లోపాలపై గిరిజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు బి.చిన్నారావు ఐటీడీఏ పీవోకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన పీవో తక్షణమే చెరువుల పరిస్థితి పరిశీలించి నివేదించాలని ఆదేశించారు. ఈ మేరకు నీటి పారుదల ఇంజినీరింగ్ జేఈ రామకృష్ణతో కలిసి ఎంపీడీవో ఇమ్మాన్యుల్ పెద్ద, చిన్న చెరువులను పరిశీలించారు. చిన్న చెరువు మదుం నిర్మాణం పూర్తిచేసినట్లు, పెద్ద చెరువు మట్టి పనులు పూర్తయ్యే సమయానికి మదుం కాలువ నిర్మాణాలు జరవకుండా నిలిపివేసినట్లు వారు గుర్తించారు. ఈ నెలాఖరులోగా నిర్మాణ పనులు పూర్తిచేయించాలని జేఈ రామకృష్ణకు ఎంపీడీవో సూచించారు. ప్రస్తుత పరిస్థితిపై పీవో నివేదిక అందజేస్తామని ఎంపీడీవో తెలిపారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి

టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రౌతు శ్రీనివాసరావు

పరవాడ, న్యూస్‌లీడర్: 56వ వార్డు పెందుర్తి నియోజ కవర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఇటీవల వైసీపీ నాయకులు ప్రకటన ఇచ్చారని దీనిని టీడీపీ నాయకులు ఖండించారు. మండలంలో లంకెలపాలెం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రౌతు శ్రీనివాసరావు మాట్లాడుతూ మేము అభివృద్ధి చేసిన పనులు ప్రతి ఏడాది కరపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. లంకెలపాలెం, మంత్రిపాలెం, మర్రిపాలెం ప్రాంతాల్లో పది కోట్లకు పైబడి అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఇప్పుడు కూడా కోటి 50 లక్షల రూపాయలతో అభివృద్ధిపనులు చేయడానికి సిద్ధంగా ఉన్నామని, పెందుర్తి శాసనస భ్యులు బండారు సత్యనారాయణమూర్తిని విమర్శించే అర్హత మీకు లేదని ఆయన అన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత లంకెలపాలెం జీవీఎంసీ పరిధిలో గల గ్రామాలను అభివృద్ధి చేస్తూ సంక్షేమ పథకాల్లో ముందున్నామన్నారు.

ఇప్పటికైనా అసత్య ఆరోపణలను మానుకొని అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కింతాడ రాము, చెల్లారావు, గనిరెడ్డి నాగేశ్వరరావు, ఊరుకూటి అప్పలనాయుడు, జోగి అప్పలరాజు, రౌతు మూర్తి, తురుపాల శ్రీను, దాసరి సత్తిబాబు, అక్కిరెడ్డి శ్రీను, రమేష్ పాల్గొన్నారు.

విద్యుత్ కనెక్షన్ కట్

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: మండలంలో తుమ్మపాల గ్రామంలో ఇప్పటి వరకు వ్యక్తిగత మరుగుదొడ్డు నిర్మాణం చేపట్టలేని వారందరిపై ఆర్డీవో ఎంపీ సూర్యకళ ఆదేశాలనుసారం బుధవారం పంచాయతీ సిబ్బంది, ఆర్ఈసీఎస్ సిబ్బంది సంయుక్తంగా గ్రామంలో పర్యటించి మరుగుదొడ్డు నిర్మించుకోలేని ఇళ్లకు వెళ్లి విద్యుత్ కనెక్షన్‌లను తొలగించారు. ప్రభుత్వం తరపున ఎన్నిసార్లు చెప్పినా లబ్ధిదారులు స్పందించకపోవడంతో ఈ చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నా వ్యక్తిగత మరుగుదొడ్డు నిర్మాణానికి ముందుకు రాకపోవడంతో ప్రభుత్వ పథకాలు, విద్యుత్ కనెక్షన్‌లను తొలగిస్తున్నట్లు పంచాయతీ సిబ్బంది తెలిపారు. ఇప్పటికైనా పనులు ప్రారంభించి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకుంటే వారికి యదావిధిగా పథకాలు వర్తిస్తాయన్నారు. గ్రామంలో ఇంకా 87 ఇళ్లకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టలేదని వారికి విద్యుత్ కనెక్షన్‌లు తొ లగిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ గుమస్తా కె. ప్రతాప్‌సాహు, వీఆర్‌ఏ రాధిక, పంచాయతీ బిల్లు కలెక్టర్ పుష్పవతి, ఆర్ఈసీఎస్ లైన్‌మెన్ గాదం వెంకట సూరిఅప్పారావు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


విద్యుత్ కనెక్షన్‌లు తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

రాష్ట్ర బంద్‌కు తమ పూర్తి మద్దతిస్తాం


కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రసాద్

మునగపాక, న్యూస్‌లీడర్:

విభజన హామీలు అమలు చేయాలని, విశాఖకు రైల్వే జోన్ ప్రకటించాలని తదితర సమస్యలపై డిమాండ్ చేస్తూ వామపక్షాలు ఈ నెల 8 గురువారం చేపట్టబోయే రాష్ట్ర బంద్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని వైసీపీ ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు బుధవారం తమ కార్యాలయంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బంద్‌లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరూ పాల్గొని విజ యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు బొడ్డేడ అప్పలనాయుడు, కాంద్రేగుల నూకరాజు, పల్లె నాయుడు పాల్గొన్నారు.